తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఖమ్మం : fb.com/vaartha
PUBLISHED FROM KHAMMAM, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
28-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 28, పేజీలు : 10+4 వెల : 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

శివమొగ్గలో ఎయిర్‌పోర్టు ప్రారంభించిన ప్రధాని మోడీ 2లో



## నాగాలాండ్ ఎన్‌డిపిపి
ఎగ్జిట్‌పోల్స్ అంచనా



## త్రిపురలో బిజెపి
మేఘాలయలో హాంగ్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల అసెంబ్లీలకు సోమవారం జరిగిన ఎన్నికల పోలింగ్ ముగిసింది. నాగాలాండ్‌లో మొత్తం 60 అసెంబ్లీ స్థానాలుండగా, 59 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ రాష్ట్రంలో ఎన్నికల కోసం 2291 పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేశారు. 183మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. మేఘాలయలోనూ మొత్తం 60 అసెంబ్లీ స్థానాలుండగా, 59 స్థానాలకు పోలింగ్ నిర్వహించారు. ఈ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో 369మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇక్కడ ఎన్నికల కోసం 3419 పోలింగ్ బూతులు ఏర్పాటు చేశారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సమాచారంమేరకు నాగాలాండ్‌లో 84.66 శాతం, మేఘాలయలో 76.66 శాతం పోలింగ్ నమోదైంది. మరోవైపు తమిళనాడు, అరుణాచల్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాల్లో ≫2

# సిబిఐ కస్టడీకి సిసోడియా

పలు నాటకీయ పరిణామాల మధ్య 5 రోజుల కస్టడీకి ఇచ్చిన రౌస్ అవెన్యూ కోర్టు

భారీ భద్రత మధ్య సిబిఐ కార్యాలయానికి తరలింపు

పెద్ద సంఖ్యలో ఆప్ కార్యకర్తల అరెస్టు



**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో ఆదివారం నాడు అరెస్టయిన ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడి యాకు ఐదు రోజుల పాటు సిబిఐ కస్టడీకి ఇస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సోమవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. అంతకు ముందు సోమవారం ఉదయ ం నుంచి సాయంత్రం వరకు సిబిఐ ప్రధాన కార్యాలయంతో పాటు రౌస్ అవెన్యూ కోర్టు వద్ద అనేక నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ అంతటా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేయడంతో ఆందోళనకు దిగిన ఆప్ కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టు చేయడంతో పలు ప్రాంతాలలో ఉద్రిక్తత నెలకొంది. ఢిల్లీ ≫2

## అదానీ, మోడీ బంధం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే



సిసోడియా అరెస్టుపై సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి27:** ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను సిబిఐ అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల ≫2

# సిజె ధర్మాసనానికి ఎమ్మెల్యేల ఎర కేసు



## ఎటూ తేలకుండా సాగిన విచారణ

## కేసును సిబిఐకి ఇవ్వరాదని కోరిన దవే

జడ్జిలకు పెన్‌డ్రైవ్‌లు పంపడంపై సుప్రీంకు క్షమాపణ చెప్పిన సర్కారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసుపై సుప్రీం కోర్టులో సాగుతున్న విచారణ ద్విసభ్య ధర్మాసనం నుంచి చీఫ్ జస్టిస్ ధర్మాసనం వద్దకు చేరింది. ఈ కేసుపై సుప్రీం కోర్టులో సోమవారం మధ్యాహ్నం నుంచి రెండు గంటలకు పైగా వాడి, వేడిగా వాదనలు సాగిన తరువాత ఈ కేసు విచారణను చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ సూచనల మేరకు మరేదైనా బెంచ్‌కు కేటాయించే విధంగా చూడాలని జస్టిస్ గవాయ్, జస్టిస్ మనోజ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం సుప్రీం కోర్టు రిజిస్ట్రీకి సూచించింది. ఇదే సమయంలో గడువుముగియడంతో కేసు విచారణను వాయిదా వేసింది. కాగా వాదనల సందర్భంగా జస్టిస్ గవాయ్ రాష్ట్ర సిఎంకెసిఆర్ జడ్జిలకు పెన్ డ్రైవ్‌లు పంపిన వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తంచేయగా అందుకు సర్కారు తరపున వాదించిన ధవే క్షమాపణలు తెలిపారు. రాష్ట్రంలో రాజకీయంగా సంచలనం రేపిన ఎంఎల్ఎలకు ఎర కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసుకు సంబంధించిన విచారణ సోమవారం సుప్రీం కోర్టులో జరిగినా ఎటూ తేలకుండా ముగిసింది. ఈ కేసులో రాష్ట్ర సర్కారు తరపున వాదనలు వినిపించిన సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది దుశ్యంత్ ధవే ఈ కేసును సిబిఐకి ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వరాదని కోరారు. ≫2

## ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు

# మార్చి 23న

తెలంగాణలో 3, ఎపిలో 7 స్థానాలకు ఎన్నికలు

## హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా మిర్జా రహమత్ బేగ్ ఏకగ్రీవ ఎన్నిక

టీచర్స్ కోటా ఎమ్మెల్సీ కోసం 21 మంది పోటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి27:** ఆంధ్రప్రదేశ్,తెలంగాణల రాష్ట్రాల్లో ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోలాహలం నెలకొని ఉంది. స్థానిక సంస్థలు,పట్టభద్రులు,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ మార్చి 13న జరుగనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నగారా కూడా మోగింది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఏడుగురు ఎమ్మెల్సీలు,తెలంగాణలో ముగ్గురు ఎమ్మెల్సీల పదవీకాలం మార్చి 29తో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. తెలంగాణలో ఎలిమినేటి కృష్ణారెడ్డి, నవీన్‌రావు,గంగాధర్‌గౌడ్‌ల పదవీ విరమణ చేయనున్నారు. అలాగే ఏపీలో నారా లోకేశ్,భగీరథరెడ్డి, పోతుల సునీత, బచ్చుల అర్జునుడు, డొక్కా మాణిక్య వరప్రసాద్‌ఔ,పెనుమత్స సూర్యనారాయణ పదవీకాలం ముగియనుంది. ఖాళీ అవుతున్న ఈ 10 స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి.
**ముఖ్యమైన తేదీలు:** మార్చి 6న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 13 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మార్చి 14న నామినేషన్లు పరిశీలిస్తారు. మార్చి 23న పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజున ఓట్ల లెక్కింపు ఉంటుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నియోజకవర్గం నుంచి మజ్లీస్ అభ్యర్థిగా మీర్జా రహ్మత్ బేగ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నామినేషన్ల ఉపసంహారణ గడువు సోమవారం మధ్యాహ్నం ముగియడంతో ఎమ్మెల్సీగా బేగ్ ఎన్నికైనట్లుగా ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇదే స్థానానికి మహమ్మద్ రహీంఖాన్ స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అయితే ఆయన నామినేషన్ పరిశీలించిన అధికారులు చెల్లదంటూ తిరస్కరించారు. దీంతో ఎన్నికల బరిలో ఎంఐఎం అభ్యర్థి రహ్మత్ బేగ్ మాత్రమే మిగిలారు. ఈ నేపథ్యంలోనే రహ్మత్ బేగ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రియాంక అల ప్రకటించారు. గెలుపు ధృవీకరణ పత్రాన్ని ≫2

# మార్చి 2 నుంచి లాసెట్ దరఖాస్తులు

రేపు ఇసెట్ నోటిఫికేషన్.. మే 25న లాసెట్, పీజీ లాసెట్ పరీక్షలు

షెడ్యూల్ విడుదల చేసిన ఉన్నత విద్యామండలి ఛైర్మన్ 7లో



జూబ్లీహిల్స్‌లో విషాదం:

## గన్‌తో కాల్చుకుని డాక్టర్ ఆత్మహత్య

**హైదరాబాద్,ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్‌లో విషాదం చోటు చేసుకుంది. కుటుంబ కలహాలతో ఆక్తర్ మజార్ తుపాకీతో కాల్చుకున్నారు. జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 12లోని నివాసంలో మజార్ ఆత్మహత్యయత్నం చేశారు. కుటుంబసభ్యులు హుటాహుటిన ఆయన్ను జూబ్లీహిల్స్ ఆపోలో ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మజార్ మృతి చెందారు. కాగా మజార్ ఎంపి అసదుద్దీన్ సమీప బంధువు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి ≫2

## మెడికో ప్రీతికి కన్నీటి వీడ్కోలు

శోకసంద్రంగా మారిన గిర్ని తండా

గుండెలవిసేలా రోదించిన ప్రీతి తల్లిదండ్రులు

మా కూతురిది ముమ్మాటికీ హత్యే: తండ్రి నరేందర్

ప్రీతి ఘటన దురదృష్టకరం: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** హైదరాబాద్‌లో నిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి చెందిన పీజీ వైద్య విద్యార్థిని ప్రీతి అంత్యక్రియలు జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని స్వగ్రామమైన గిర్నితండాలో ఆదివారం ముగిశాయి. హైదరాబాద్ నుండి గిర్నితండాకు మృతదేహాన్ని తీసుకరాగా ఇంటివద్ద ప్రీతిని చూసి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. అనంతరం మృతదేహానికి వారి వ్యవసాయ పొలంలో అంత్యక్రియలు నిర్వహించారు. ప్రీతి అంత్యక్రియలకు వివిధ ≫2



ప్రీతి భౌతికకాయం వద్ద పలువురు నివాళులర్పిస్తున్న దృశ్యం



## సైఫ్... సంజయ్ ఎవరైనా సరే శిక్ష పడేలా చేస్తాం..

ప్రీతి కుటుంబానికి అండగా ఉంటాం: మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** కాలేజీలో జరిగిన గొడవల్లో ర్యాగింగ్‌కు గురై ఆత్మహత్యకు పాల్పడిన డాక్టర్ ప్రీతి ఘటన దురదృష్టకరమని మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వ పరంగా, పార్టీ పరంగా అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. ప్రీతీకి అన్యాయం చేసిన వాడు ఎవ్వడైనా సరే వదిలే ప్రసక్తే లేదని వాడు సైఫ్ అయినా సంజయ్ అయినా చట్ట పరంగా శిక్ష పడేలా చేస్తామని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని కూడా కొందరు రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇది సరైంది కాదన్నారు.

సమర్పిస్తున్నాము
ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది
ఒకసారి పెట్టుబడిపెట్టండి,
లైఫ్ కవర్‌తో పాటు గ్యారంటీడ్ మెచ్యూరిటీ బెనిఫిట్ పొందండి



ఎల్ఐసి వారి ధన వర్ష
Plan No.: 866 UIN: 512N349V01
నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్
సింగిల్ ప్రీమియం ప్లాన్
మీ కుటుంబ భద్రత మరియు సౌభాగ్యం దిశగా ఒక అడుగు వేయండి.
పాలసీ వ్యవధి ఎంచుకునే ఆప్షన్ (10 సంవత్సరాలు/ 15 సంవత్సరాలు)
ప్రతి వెయ్యికి ₹75/- వరకు గ్యారంటీడ్ అడిషన్‌లు*
బీమా సొమ్ము ఎంచుకునే ఆప్షన్‌లు (ట్యాబులర్ ప్రీమియానికి 1.25 రెట్లు లేదా 10 రెట్లు)
*ఎంచుకున్న ఆప్షన్, పాలసీ వ్యవధి మరియు ప్రాథమిక బీమా సొమ్ము ప్రకారం గ్యారంటీడ్ అడిషన్‌లు మారిపోతాయి.
డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ "MyLIC" సందర్శించండి: licindia.in
కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి/ సందర్శించండి www.licindia.in లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి.
మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512
LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/P1/2022-23/14/Tel
నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడి పెట్టడం లాంటి పనులు చేయదు. ఇలాంటి ఫోన్‌కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.

# శివమొగ్గలో ఎయిర్‌పోర్టు ప్రారంభించిన ప్రధాని మోడీ



శివమొగ్గలో పద్మం ఆకారంలో నిర్మించిన ఎయిర్‌పోర్టు

**శివమొగ్గ(కర్ణాటక),ఫిబ్రవరి 27:** కర్ణాటకలో కొత్త ఎయిర్‌పోర్టు అందుబాటులోకి వచ్చింది. శివమొగ్గలో అత్యాధునిక వసతులతో నిర్మించిన కొత్త విమానాశ్రయాన్ని ప్రధానిమోదీ సోమవారం ప్రారంభించారు. కర్ణాటకలోని మల్నాడ్ జిల్లాలుగా పిలిచే శివమొగ్గ, చిక్కమగళూరు, హాసన్‌జిల్లాలకు ఈఎయిర్‌పోర్టు ఎంతో మేలుచేస్తుందని ప్రధానిమోదీ ఈసందర్భంగాపేర్కొన్నారు. ఈ ఎయిర్‌పోర్టుద్వారా కర్ణాటక రాష్ట్రానికి విమాన కనెక్టివిటీని మరింతగాపెంచినట్లయిందన్నారు. శివమొగ్గ విమానాశ్రయాన్ని 450 కోట్లతో నిర్మించారు. ఆకాశంనుంచి చూస్తే తామరపువ్వు (కమలం) ఆకారంలో ఈ ఎయిర్‌పోర్టు కనిపిస్తుంది ప్యాసింజర్‌టెర్మినల్‌భవనం గంటకు 300 మందిప్రయాణికుల సామర్థ్యంతో ఉంది. గ్రీన్‌ఫీల్డ్ డొమెస్టిక్‌ఎయిర్‌పోర్టుకావడం విశేషం. కేంద్ర ప్రభుత్వం ఉడాన్‌పథకం కింద శివమొగ్గజిల్లాల్లోని సొగానేవద్ద ఈ విమానాశ్రయం నిర్మించారు. తక్కువధరలకే విమానప్రయాణం అందరికీ చేరువచేయాలనే లక్ష్యంతో శివమొగ్గ ఎయిర్‌పోర్టునిర్మించినట్లు మోదీ అన్నారు. శివమొగ్గప్రాంతంలో వాణిజ్యం, రవాణా కనెక్టివిటీ పర్యాటకాన్ని మెరుగుపరిచేందుకు ఇది ఎంతో దోహదంచేస్తుంది. కర్ణాటక ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మొదటి విమానాశ్రయం కావడం గమనార్హం. అయితే కేంద్ర పౌరవిమానయానశాఖపరిధిలోనే వీటి నిర్వహణ జరుగుతుంది. మార్చినుంచి వాణిజ్య కార్యకలాపాలకోసం ఓ ప్రైవేటు ఆపరేటర్ ఆసక్తితో ఉన్నారు. ఎయిర్‌పోర్టుప్రారంభానికిముందే డీజీసీఏ శివమొగ్గ విమానాశ్రయంనుంచి వాణిజ్య విమానాలు, ప్రైవేటు విమానాలు నడిపేందుకు అనుమతికూడ పొందారు.



శివమొగ్గలో సోమవారం ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

## ఎమ్మెల్యేల ఎర కేసు

సిబిఐ కేంద్రం పరిధిలో వుందని, ఈ కేసులో నిందితులుగా వున్న వారు బిజెపి నాయకులని, అటువంటి త రుణంలో సిబిఐ చేత విచారణ జరిగితే అసలు విషయాలు ఎలా బయటకు వస్తాయని దవే వాదించారు. కేంద్రంలోని బిజెపి సర్కారు కావాలనే ప్రతిపక్ష పాలిత రాష్ట్రా లను ఒక పథకం ప్రకారం కూల్చివేయడం, లేదా ఇబ్బందులకు గురిచేయడం వంటివి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కేసులో సిట్ విచారణలో అనేక విషయాలు వె లుగులోకి వచ్చాయని, ఈ కేసులో సిబిఐకి అప్పగించడం సరైందని కాదని ఆయన వాదించారు. సిట్ విచారణలో ఈ కేసుకు సంబంధించిన అనేక మంది నిందితు ల వివరాలతో పాటు అనేక విషయాలు వెలుగు చూశాయని ఆయన తెలిపారు. దవే వాదనలు విన్న జస్టిస్ గవాయి, జస్టిస్ మనోజ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం తెలంగాణ సర్కారు నేరుగా జడ్జిలకు పెన్ డ్రైవ్‌లు పంపడం ఏమి టని ప్రశ్నించింది. ఒక సామాన్యుడు ఇలా చేస్తే ఏదో అనుకోవచ్చని, అధికారం లో వున్న వారు అం దునా ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా ఇలాచేస్తే ఎలా అని ప్రశ్నించింది. రాజ్యాంగ పదవుల్లో వున్న వారు ఇలా చేయడం ఏమిటని ధర్మాసనం ప్రశ్నించింది. దీనిపైసర్కారు తరపున వాదించిన ధవే ఈ విషయం లో సుప్రీం కోర్టుకు క్షమాపణలు తెలిపారు. ఇలాంటివి మరోసారి జరగకుండా చూస్తామని తెలిపారు. తెలంగాణ సర్కా రును కేంద్రంలోని బిజెపి కూల్చేందుకు కుట్ర పన్నిందని, ఈ నేపథ్యంలోనే కెసిఆర్ అన్ని విషయాలను నేరుగా సుప్రీం కోర్టుకు తెలిపేందుకు ఇలా చేశారని ఆయన వి వరించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో సిబిఐ, ఈడీ దాడులు జరిగిన దాఖలాలు లేవని, కేవలం ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలలోనే ఈ రెండు విభాగాల దాడులు వుంటున్నాయని ధవే తెలిపారు. ఇప్పటి వరకు ఎనిమిది రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రంలోని బిజెపి సర్కారు కూల్చిందని ఆయన సుప్రీం కోర్టుకు తెలిపారు. కేంద్ర దర్యా ప్తు సంస్థలు ఎంతసేపు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల వెంట పడడం మినహాయించి వేరే పనిలే నట్లుగా వ్యవహరిస్తున్నాయని ధవే తెలిపారు. కేంద్రంలో వున్న బిజెపి సర్కారుకు అనుకూలంగా సిబిఐ వుంటే రాష్ట్రంలో వున్న సర్కారు పరిధిలో సిట్ వుంటే కదా..? అని జస్టిస్ గవాయ్, జస్టిస్ మనోజ్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం ధవేను ప్రశ్నించింది. ఇరువర్గాల వాదనల అనంతరం ఈ కేసును చీఫ్ జస్టిస్ చంద్ర చూడ్ నేతృత్వంలోని ధర్మాసనానికి రిఫర్ చేస్తు జస్టిస్ గవాయ్, జస్టిస్ మనోజ్ మి శ్రా నేతృత్వంలోని ధర్మాసనం సుప్రీం కోర్టు రిజిస్ట్రీకి సూచించింది. ఇదే సమయంలో కోర్టు గడువు ముగియడంతో ఈ కేసు విచారణను వాయిదా వేస్తూ ధర్మాసనం ఆ దేశించింది. వచ్చే శనివారం నుంచి సుప్రీం కోర్టుకు హోలీ సెలవులు వున్నందున శుక్రవారం నాడు ఈ కేసు విచారణను చేబట్టాలని ధవే కోరగా అందుకు ధర్మాసనం ని రాకరించింది. దీంతో ఈ కేసు విచారణ తదుపరి తేదీపై సందిగ్ధత నెలకొంది. ఇదే సమయంలో ఎంఎల్‌ఎలకు ఎర కేసుపై సుప్రీం కోర్టులో జరుగుతున్న విచారణ సో మవారం నాడు కూడా ఎటూ తేలకుండా ముగిసింది.

## త్రిపురలో బిజెపి.. మేఘాలయలో హంగ్!

ఒక్కో స్థానానికి ఉప ఎన్నిక కోసం సోమవారం పోలింగ్ నిర్వహించారు. నాగాలాండ్, మేఘాలయతోపాటు త్రిపుర ఎన్నికల ఫలితాలు మార్చి 2న వెల్లడి కానున్నాయి. త్రిపురలో ఈ నెల 16న ఎన్నికలు నిర్వహించిన విషయం తెలిసిందే.

మూడు రాష్ట్రాల ఎన్నికలు ముగియడంతో పలు మీడియా సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను వెల్లడించాయి. ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియా సర్వే ప్రకారం త్రిపురలో బిజెపి,ఐపిఎఫ్‌టి కూటమి తిరిగి అధికారంలోకి రానున్నది. 60 స్థానాలున్న త్రిపురలో బిజెపి,ఐపిఎఫ్‌టి కూటమికి 36 నుంచి 45 వరకు సీట్లు రానున్నట్లు ఈ సర్వే ద్వారా వెల్లడైంది. వామపక్షాలు, కాంగ్రెస్ కూటమికి 6 నుంచి 11 స్థానాలు, తిప్రామోథాకు 9 నుంచి 16 స్థానాల వరకూ అంచనా వేసింది. అయితే, టైమ్స్‌నౌ ఇటిజి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు త్రిపుర విషయంలో కాస్త భిన్నంగా ఉన్నాయి. ఈ సర్వే ప్రకారం బిజెపి కూటమికి 24 సీట్లు, కాంగ్రెస్, వామపక్షాల కూటమికి 21 సీట్లు రానున్నట్లు అంచనా.

మేఘాలయలో మొత్తం 60 స్థానాలుండగా..ఎన్‌పిపికి 18 నుంచి 24, కాంగ్రెస్‌కు 6 నుంచి 12, టిఎంసికి 5 నుంచి 9, బిజెపికి 4 నుంచి 8, యుడిపికి 8 నుంచి 12, ఇతరులకు 4 నుంచి 8 స్థానాలు రానున్నట్లు అంచనా. నాగాలాండ్‌లో మొత్తం 60 స్థానాలుండగా..ఎన్‌డిపిపి కూటమికి 38 నుంచి 48, ఎన్‌పిఎఫ్‌కు 3 నుంచి 8, కాంగ్రెస్‌కు 1 లేదా 2, ఇతరులకు 5 నుంచి 15 స్థానాలు రానున్నట్లు ఇండియా టుడే యాక్సిస్ మై ఇండియా అంచనా వేసింది.

## వారం - వర్జ్యం

**28-2-2023 మంగళవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తి శతభిషం
నవమి ఉ.06-22; రోహిణి ఉ.10-07
వర్జ్యం సా.04-06 ల 05-48
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

### వార్తాఫలం

**మేషం:** రుణాలు తీరుస్తారు. ప్రముఖులను సందర్శిస్తారు.

**వృషభం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మిథునం:** సాహిత్య సభలు, సమావేశాల్లో పాల్గొంటారు. ధన లాభం.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది.

**కన్య:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**తుల:** విద్యార్థులకు శుభ యోగం. సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగులకు శుభ యోగం. శుభ వార్తలు వింటారు.

**ధనుస్సు:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ప్రయాణ సూచనలున్నాయి. శుభ సమాచారం తెలుసుకుంటారు.

**కుంభం:** దేశాంతర ప్రయాణ సూచన. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**మీనం:** వ్యాపారులకు, వృత్తి రంగాల్లో వున్నవారికి సామాన్యంగా ఉంటుంది.

**- పాలకుర్తి సంతోష్ శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

## ప్రజల దృష్టి మళ్లించేందుకే

చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. ఇది అదానీకి ప్రధాని నరేంద్రమోడీకి నడుమనున్న అనుబంధం నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే మనీష్ సిసోడియాను అరెస్ట్ చేశారు తప్ప మరొకటి కాదని సిఎం కెసిఆర్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

**సిసోడియా అరెస్ట్ అన్యాయం: కేరళ సిఎం**

ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా అరెస్ట్‌పై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. బిజెపి అవలంభిస్తున్న తీరుపై ఆయన ధ్వజమెత్తారు. ప్రతిపక్ష పార్టీలను భయపెట్టేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకుంటుందని ఆయన ఆరోపించారు. దీనిని ప్రజాస్వామ్యంపై దాడిగా ఆయన అభివర్ణించారు. ఇది అధికార దుర్వినయోగమని పేర్కొన్నారు. ఇలాంటి అణచివేత మన దేశం పునాదిని దెబ్బ తీస్తుందని,దీనిని ప్రతి ఘటించాలని ఆయన పిలుపునిచ్చారు.

**మనీష్ సిసోడియా అరెస్ట్ అప్రజాస్వామికం: కెటిఆర్**

మనీష్ సిసోడియా అరెస్ట్‌ను బిఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఖండించారు. మనీష్ సిసోడియా అరెస్ట్ అప్రజాస్వామికం... బిజెపి పార్టీ ప్రతిపక్షాల పైన వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గపూరితమన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలోని ఏజెన్సీలను ప్రతిపక్షాలపై ఉసిగొలిపి దొంగచాటు రాజకీయాలను బిజెపి చేస్తుందన్నారు. ప్రజాబలం లేక అధికారంలోకి రాలేని ప్రాంతాల్లో రాష్ట్రాల్లో అక్కడి పార్టీలను కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలను ఉపయోగించుకొని బలహీనపరిచే కుట్రలో భాగమే సిసోడియా అరెస్ట్ అని పేర్కొన్నారు. బిజెపి ప్రతిపక్షాలపై చేస్తున్న రాజకీయ కుట్రలు దేశంలో ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా మారాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి కక్ష సాధింపు రాజకీయాలకు మనీష్ సిసోడియాను అరెస్ట్ పరాకాష్ట అని, ఢిల్లీ మేయర్ ఎన్నికల్లో సుప్రీంకోర్టు ద్వారా చివాట్లు తిన్న తర్వాత ఎదురైన పరాజాయాన్ని తట్టుకోలేక సిసోడియాను ఇప్పుడు అరెస్ట్ చేశారని తెలిపారు. బిజెపి నీతిలేని దుర్మార్గపు రాజకీయాలను దేశం గమనిస్తుందని, బిజెపి కుట్ర పూరిత రాజకీయాలను ప్రజలు కచ్చితంగా తిప్పి కొడతారని పేర్కొన్నారు.

## సిబిఐ కస్టడీకి సిసోడియా

మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియాను కస్టడీకి తీసుకోవడంలో సిబిఐ సఫలమయ్యింది. ఆదివారం రాత్రి ఎనిమిదిన్నర గంటల సుదీర్ఘ విచారణ అనంతరం సిసోడియాను సిబిఐ అరెస్టు చేయడం తెలిసిందే. దీని తరువాత సోమవారం మధ్యాహ్నం సిసోడియాను సిబిఐ అధికారులు భారీ భద్రత మధ్య సిబిఐ ప్రధాన కార్యాలయం నుంచి రౌస్ అవెన్యూ కోర్టుకు తరలించారు. సిసోడియాను కోర్టుకు తరలించే సమయంలో ఆప్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కోర్టు వద్దకు తరలిరాగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఆప్ కార్యకర్తలను చెదరగొట్టేందుకు పోలీసులు పలుమార్లు లాఠీలకు పనిచెప్పారు. కాగా సిసో డియాను మరింత విచారించేందుకు ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని సిబిఐ తరపు న్యాయవాది రౌస్ అవెన్యూ కోర్టును కోరగా ఇందుకు సిసోడియా తరపు న్యాయవాది అభ్యంతరం తెలిపారు. ఈ కేసులో ఇప్పటికే సిసోడియాను సిబిఐ పలుమార్లు విచారించినందున కొత్తగా మరోదఫా విచారణ చేయాల్సిన అవసరం లేదని సిసోడియా త రపు న్యాయవాది వాదించారు. అసలు ఈ కేసే ఒక హంబక్‌గా ఆయన అభివర్ణించారు. సిసోడియా ఇంట్లో, కార్యాలయంలో సోదాలు చేసిన సిబిఐకి ఏమీ దొరకలేదని అయినా ఇంకా ఆయన వెంటపడి వేధించడం సరికాదని న్యాయవాది వాదించారు. సిసోడియా అరెస్టు అక్రమమని ఆయనకు వెంటనే బెయిలు మంజూరు చేయాలని న్యాయవాది కోర్టును కోరారు.

అయితే ఈ వాదనలతో సిబిఐ తరపు న్యాయవాది విబేధించారు. లిక్కర్ స్కాంలో సిసోడియా మొదటి ముద్దాయిగా వున్నారని, ఈ కే సులో అన్ని విషయాలు ఆయనకు తెలిసే జరిగాయని సిబిఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ కేసులో సి సోడియాను అనేకమార్లు విచారించినా ఆయన సరైన సమాధానాలు చెప్పకుండా దాటవేత ధోరణిని అవలంభించారని న్యాయవాది తెలిపారు. రెండు నెలల వ్యవధిలో సిసోడియా 18 సెల్‌ఫోన్లు మార్చడంతో పాటు మూడు సిం కార్డులు వాడారని ఇదంతా సాక్షాధారాలతో తేలిందని సిబిఐ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈ విషయాలపై వివరాలు సేకరించేందుకు సిబిఐ పలుమార్లు సిసోడియాను విచారించినా ప్రయోజనం లేకపోయిందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలోనే సిసోడియాను అరె స్టు చేయాల్సి వచ్చిందని, దీనిపై మరిన్ని వివరాలు వెలికి తీసేందుకు ఆయన్ను ఐదు రోజుల పాటు సిబిఐ కస్టడీకి ఇవ్వాలని న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. ఇరు వర్గాల వాదనలు విన్న తరువాత దీనిపై తీర్పును రౌస్ అవెన్యూ కోర్టు కొద్దిసేపు రిజర్వ్ చేసింది, ఆ తరువాత సిసోడియాను ఐదు రోజుల సిబిఐ కస్టడీకి ఇస్తూ ఆదేశా లు జారీ చేసింది. ఈ విషయంలో సిసోడియా తర పున వాదించిన న్యాయవాది అభ్యంతరాలను కోర్టు తోసిపుచ్చింది. కాగా రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల మేరకు సిసోడియా మార్చి నాలుగవ తేదీ వరకు సిబిఐ కస్టడీలో వుండాల్సి వుంటుంది. మరోవైపు రౌస్ అవెన్యూ కోర్టు ఆదేశాల మేరకు సిసోడియాను భారీ భద్రత మధ్య సిబిఐ అధికారులు కోర్టు నుంచి సిబిఐ ప్రధాన కార్యాలయాని కి తండలించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చి 23న

మిర్జా రహమత్ బేగ్‌కు ఆర్వో అందించారు. కాగా, హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ సయ్యద్ అమీనుల్ హసన్ జాఫ్రీ పదవీకాలం మే 1న ముగియనుంది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాదన టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి సోమవారంనాడు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. ఏ అభ్యర్థి కూడా నామినేషన్‌ను విత్ డ్రా చేసుకోకపోవడంతో మొత్తం 21 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లుగా అధికారులు ప్రకటించారు. మార్చి 13న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 16వ తేదీన కౌంటింగ్ ఉంటుందని అధికారులు వెల్లడించారు.

## డాక్టర్ ఆత్మహత్య

చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. మజార్ ఇంట్లో క్లూస్‌టీం తనిఖీలు చేపట్టింది. ఆత్మహత్యపై పోలీసులు ఆధారాలు సేకరించి కుటుంబ కలహాల కారణంగానే మజారుద్దీన్ ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ప్రాథమికంగా నిర్ధారించారు.



మెడికో ప్రీతి పాడె మోసిన మందకృష్ణ



అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రులు ఎర్రబెల్లి, సత్యవతిరాథోడ్ తదితరులు

## ప్రీతికి కన్నీటి వీడ్కోలు

పార్టీలకు చెందిన నేతలు ఉస్మానియా యూనివర్శిటీ విద్యార్థి నేతలు, సమీప గ్రామాల ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి కన్నీటి వీడ్కోలు పలికారు. ములుగు ఎమ్మెల్యే సీతక్క వారి స్వగ్రామానికి వెళ్లి తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. స్వగ్రామానికి ప్రీతీ మృతదేహాన్ని పోలీసు ఎస్కార్ట్‌తో తరలించగా గ్రామంలో ఎలాంటి ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనకుండా పోలీసులు భారీ ఎత్తున మోహరించారు.

గిరిజన బిడ్డగా జన్మించి తనదైన చురుకుదనంతో చదువులో ఉన్నతంగా రాణిస్తూ వైద్యవృత్తిని ఎంచుకుని పీజీ విద్యను అభ్యసిస్తున్న ధరావత్ ప్రీతీని ర్యాగింగ్ పేరిట పెనుభూతంగా మారి బలితీసుకుంది. తమ బిడ్డ ఎంతో ఆశతో ఎంచుకున్న చదువును తల్లిదండ్రులు ఎన్నెన్నో త్యాగాలకు ఓర్చి బిడ్డ చదువు పూర్తయ్యేవిధంగా ఎదురుచూస్తున్న సమయంలో ప్రీతి ఆశలు, తల్లిదండ్రుల ఆశయాలు మధ్యలోనే సైఫ్ అనే సీనియర్ డాక్టర్ వేధింపులతో మధ్యలోనే నీరుగారిపోయాయి. ధరావత్ నరేందర్ రైల్వే ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన 20ఏళ్ల క్రితం కుటుంబం అంతా జనగామ జిల్లాలోని స్వగ్రామమైన కొడకండ్ల నుంచి హైదరాబాద్‌లోని ఉప్పల్‌కు వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. ప్రీతీకి ఇద్దరు అక్కలు, ఒక తమ్ముడు ఉన్నాడు. ఇందులో ప్రీతి మూడవ సంతానం, చదువులో మొదటినుంచి చురుకైన విద్యార్థినిగా ఉన్న ప్రీతి (26) అర్థాంతరంగా ఎంజీఎంలో సీనియర్ వేధింపులు తట్టుకోలేక ఐదురోజుల క్రితం ఆత్మహత్యాయత్నానికి పాల్పడి సోమవారం మృతువ్యాత ఒడిలోకి చేరడంతో స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఎంతో సరదాగా ఉండే తమ కుమార్తె విగత జీవిగా పడి ఉండడంపట్ల తల్లిదండ్రుల ఆవేదన వర్ణనాతీతంగా నెలకొంది. ప్రతీ మృతదేహాన్ని బలవంతంగా గిర్నితండాకు తరలించారని, బోడుప్పల్‌లోని తమ ఇంటికి తీసుకవెళ్లుతామన్నా పట్టించుకోలేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు. తమ కుమార్తెది ఆత్మహత్యకాదు హత్య అని నరేందర్ బోరున విలపించారు. ప్రీతీ ఏమి తీసుకుందో ఇప్పటివరకు నిర్ధారణ కాలేదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠినమైన చర్యలు చేపట్టాలని, వేధింపులకు పాల్పడిన సైఫ్‌ను ఉరితీయాలని ప్రీతీ తండ్రి నరేందర్ డిమాండ్‌చేశారు. తమ కుమార్తె ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేఎంసీ ప్రిన్సిపల్, హెచ్‌ఓడీలను సస్పెండ్ చేసి చర్యలు తీసుకోవాలన్నారు.

**ప్రీతి మృతిపై మావోల లేఖ**

మెడికో ప్రీతి మృతిపై మావోయిస్టులు స్పందించారు. ఆమె మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా డివిజన్ కార్యదర్శి వెంకట్ పేరిట లేఖను విడుదల చేశారు. ర్యాగింగ్ వల్లే ప్రీతి ఆత్మహత్య చేసుకున్నా.. అధికారులు దాన్ని కప్పిపుచ్చడంతోపాటు సైఫ్‌ను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాలేజీల్లో ర్యాగింగ్ నిత్యకృత్యమైందని వారు లేఖలో పేర్కొన్నారు.

**ప్రీతి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చిన మంత్రులు, నేతలు**

మండలంలోని గిర్నితండా గ్రామంలో డాక్టర్ ప్రీతి కుటుంబాన్ని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయకులు సందర్శించి పరామర్శించారు. ఈసందర్భంగా వారిని ఓదార్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, దళితరత్న అందె యాకన్న, బీజేపీకిచెందిన మాజీ ఎంపి రవీందర్‌నాయక్, కాంగ్రెస్ నేత జంగారాఘవరెడ్డి, స్థానిక బీఆర్ఎస్‌పార్టీ నేతలు మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ తదితరులు ప్రీతి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

**SINGAM KUIL YELLOW MONDAY**
DrawDate on:27/02/23

DAY - SINGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 979929
2nd Prize Rs.7000/- 27624
3rd Prize Rs.3500/-
00622 05116 06570 44461 46640
47392 62793 84269 96324 98505
4th Prize Rs.200/-
0876 1331 1656 3960 4630 5056 5899
6008 6296 8331
5th Prize Rs.100/-
0715 1873 2872 3186 3372 3645 5427
6003 7521 8773
6th Prize Rs.50/-
0053 1842 2873 4093 5772 7113 9007
0060 2044 2969 4191 5846 7526 9095
0745 2117 2980 4239 5973 7603 9386
0832 2118 3381 4299 6055 7655 9496
0900 2177 3392 4350 6063 7679 9587
0957 2223 3449 4579 6135 7775 9619
1013 2242 3519 4580 6206 7781 9686
1340 2245 3531 4617 6467 7869 9691
1383 2341 3639 4992 6502 7919 9759
1462 2449 3759 5075 6549 8026 9849
1524 2591 3782 5437 6694 8064
1559 2614 3815 5454 6806 8251
1564 2628 3854 5643 6825 8473
1723 2629 3876 5735 6971 8603
1800 2720 4024 5767 7001 8629

DAY - KUIL SERIES Dr No:176
1st Prize Rs.100000/- 236274
2nd Prize Rs.7000/- 70902
3rd Prize Rs.3500/-
04211 10062 19727 50428 63705
72753 84361 85420 86987 98046
4th Prize Rs.200/-
0102 0896 1447 2543 4673 5048 7505
9173 9597 9873
5th Prize Rs.100/-
0045 1705 3701 3899 4559 8071 8676
9001 9013 9777
6th Prize Rs.50/-
0345 1829 3086 4281 5273 7047 8798
0400 1886 3109 4298 5417 7227 8924
0620 1948 3133 4314 5546 7238 9132
0736 2030 3347 4434 5563 7358 9135
0751 2267 3384 4504 5721 7583 9204
0752 2426 3483 4582 5808 7661 9270
1085 2568 3557 4584 5879 7796 9348
1111 2616 3822 4611 6104 7853 9498
1120 2645 3842 4746 6303 8168 9772
1154 2676 3873 4916 6312 8215 9866
1178 2744 3954 4979 6440 8261
1220 2762 3982 5021 6660 8384
1236 2970 4046 5187 6810 8546
1412 3033 4232 5204 6847 8559
1743 3037 4253 5264 6893 8610

**ROSA DEAR ROYAL MONDAY**
DrawDate on:27/02/23

DAY - ROSA SERIES Dr No:176
1st Prize Rs.100000/- 426839
2nd Prize Rs.7000/- 04043
3rd Prize Rs.3500/-
12032 28057 32788 39836 64534
69309 80719 81247 95037 97958
4th Prize Rs.200/-
0484 0495 1495 2176 3254 3513 3729
4257 7482 7785
5th Prize Rs.100/-
0786 1434 2893 4219 6246 6778 7066
7619 7904 9575
6th Prize Rs.50/-
0093 1830 4159 5689 7000 8017 9181
0109 2001 4242 5722 7007 8088 9329
0242 2335 4451 5749 7131 8207 9363
0421 2340 4511 5938 7325 8234 9368
0482 2524 4551 5999 7408 8287 9517
0510 2842 4580 6021 7567 8316 9541
0535 3180 4680 6027 7609 8351 9576
0654 3331 4794 6217 7614 8387 9724
0670 3338 4836 6358 7635 8405 9768
0812 3399 4888 6380 7651 8802 9983
1009 3651 5172 6455 7656 8839
1049 3669 5260 6595 7697 8879
1257 3884 5582 6623 7701 8915
1666 3914 5634 6693 7787 9022
1681 4079 5685 6981 7836 9092

DAY - DEAR SERIES Dr No:176
1st Prize Rs.100000/- 364185
2nd Prize Rs.7000/- 11698
3rd Prize Rs.3500/-
10147 18506 29032 29164 35898
52933 65753 80652 82349 83951
4th Prize Rs.200/-
1120 2931 3506 4725 5356 6067 6550
8591 9259 9997
5th Prize Rs.100/-
2590 2731 3052 3970 4318 6456 6462
7556 7563 8533
6th Prize Rs.50/-
0134 1330 2368 4157 5522 7701 9007
0223 1353 2494 4245 5538 8014 9122
0321 1492 2654 4374 5666 8104 9504
0401 1669 3053 4432 6097 8278 9637
0490 1797 3073 4531 6669 8316 9775
0546 1811 3163 4585 6680 8364 9782
0551 1859 3279 4755 6846 8398 9812
0806 1900 3420 4881 7070 8425 9825
0809 1990 3595 4983 7120 8431 9983
0921 2004 3796 5219 7186 8523 9985
0944 2006 3798 5275 7244 8542
1011 2045 3835 5318 7330 8629
1129 2111 4028 5323 7334 8793
1233 2128 4056 5442 7656 8802
1314 2295 4086 5498 7685 8956

**THANGAM VAIRAM LUCK MONDAY**
DrawDate on:27/02/23

DAY - THANGAM SERIES Dr No:176
1st Prize Rs.100000/- 551467
2nd Prize Rs.7000/- 98231
3rd Prize Rs.3500/-
11931 15273 24543 30336 31925
52137 66983 68443 79132 93640
4th Prize Rs.200/-
0025 3242 3980 5700 6496 6844 7091
8312 8518 8907
5th Prize Rs.100/-
3205 3772 3775 4676 5021 8108 8294
8367 9161 9227
6th Prize Rs.50/-
0079 1272 2721 4363 6023 6946 8552
0117 1316 2730 4443 6135 6962 8779
0356 1328 2987 4597 6146 6995 8976
0423 1428 3127 4662 6188 7017 8992
0433 1446 3200 4669 6241 7133 9035
0647 1618 3291 4806 6252 7161 9084
0668 1634 3478 5183 6347 7187 9202
0735 1916 3510 5235 6363 7235 9480
0787 1998 3515 5251 6372 7255 9579
0866 2079 3572 5425 6641 7264 9938
0934 2112 3682 5462 6654 7433
0954 2185 3799 5541 6675 7451
1188 2194 3944 5629 6911 7562
1205 2518 4190 5707 6924 8299
1246 2528 4250 5715 6927 8372

DAY - VAIRAM SERIES Dr No:35
1st Prize Rs.50000/- 624941
2nd Prize Rs.7000/- 21613
3rd Prize Rs.3500/-
00310 01166 16363 18604 61387
66888 77673 77744 83815 86222
4th Prize Rs.200/-
0807 2015 5043 6365 6546 7575 7770
8393 8482 9654
5th Prize Rs.100/-
2284 2615 3091 3372 4222 4652 6244
7054 7221 8266
6th Prize Rs.50/-
0087 1379 3371 4401 5625 7418 8738
0327 1731 3382 4468 5661 7627 8756
0427 1761 3518 4835 5730 7654 9254
0491 2019 3656 4920 5898 7764 9458
0512 2185 3727 4938 6122 7765 9554
0563 2288 3841 4976 6163 7903 9592
0567 2560 3869 5182 6306 7907 9604
0583 2569 3944 5215 6483 8155 9615
0650 2664 4113 5286 6889 8194 9865
0727 2691 4119 5350 6916 8349 9884
0740 2781 4149 5416 7030 8353
0793 2929 4179 5513 7176 8370
0947 2978 4193 5521 7217 8501
1238 3148 4196 5534 7360 8603
1242 3228 4389 5544 7402 8633

**NALLANERAM MANI LUCK MONDAY**
DrawDate on:27/02/23

DAY - NALLANERAM SERIES Dr No:176
1st Prize Rs.50000/- 345111
2nd Prize Rs.7000/- 58463
3rd Prize Rs.3500/-
30778 33632 45404 45523 72657
78849 82305 94029 94698 98877
4th Prize Rs.200/-
1026 1732 2355 4249 4541 4812 6215
6682 7084 7576
5th Prize Rs.100/-
0235 3100 3431 4949 5700 6336 6438
7632 9772 9918
6th Prize Rs.50/-
0018 1657 3206 4610 5875 7227 9138
0189 1766 3282 4706 6140 7324 9163
0531 1825 3353 4728 6177 7341 9259
0550 1940 3379 4744 6218 7445 9416
0861 2093 3443 4865 6220 7537 9422
1043 2153 3584 4996 6271 7751 9426
1077 2403 3848 5011 6475 7911 9516
1130 2511 3967 5065 6523 8070 9798
1211 2526 4083 5142 6584 8086 9860
1225 2566 4117 5169 6643 8414 9967
1228 2802 4170 5283 6721 8427
1299 2947 4371 5308 6818 8839
1339 3007 4445 5395 6896 8895
1502 3103 4522 5429 6922 9033
1528 3204 4545 5628 6991 9041

DAY - MANI SERIES Dr No:35
1st Prize Rs.50000/- 335518
2nd Prize Rs.7000/- 69305
3rd Prize Rs.3500/-
00478 01714 35010 40521 40906
43282 49062 60485 80636 88383
4th Prize Rs.200/-
0904 1831 4514 4609 6044 6338 6494
7124 7236 9161
5th Prize Rs.100/-
0757 1926 2727 2869 3751 4050 5748
6287 7293 8671
6th Prize Rs.50/-
0034 1578 3045 4006 5629 7850 9238
0112 1634 3082 4108 5926 8004 9261
0300 1736 3229 4235 5935 8050 9346
0416 1881 3338 4288 5992 8080 9432
0460 1909 3438 4357 6042 8090 9532
0540 2283 3599 4405 6051 8176 9550
0547 2300 3622 4548 6066 8182 9599
0723 2372 3660 4620 6135 8433 9797
0816 2488 3713 4866 6404 8483 9893
0900 2608 3733 4874 6831 8522 9953
0928 2713 3770 5050 6939 8580
1101 2718 3846 5061 7316 8754
1208 2919 3866 5064 7353 8889
1371 2929 3953 5318 7575 8965
1383 3034 3977 5328 7727 9076

**KUMARAN VISHNU SUN MONDAY**
DrawDate on:27/02/23

DAY - KUMARAN SERIES Dr No:176
1st Prize Rs.50000/- 843848
2nd Prize Rs.7000/- 22850
3rd Prize Rs.3500/-
12308 34975 38855 61771 79634
84766 87920 88912 94245 98458
4th Prize Rs.200/-
0576 1951 1975 2977 4321 5060 5421
5601 6071 8692
5th Prize Rs.100/-
1137 1949 2919 3878 3983 4703 5246
7571 8784 9331
6th Prize Rs.50/-
0211 2037 3845 5212 5950 7767 9291
0267 2122 3853 5261 6303 7787 9583
0579 2238 3905 5318 6468 8030 9608
0658 2410 3928 5412 6511 8135 9739
0760 2600 4063 5457 6868 8287 9752
0835 2657 4150 5586 6876 8326 9754
0881 2763 4204 5593 6883 8379 9783
0986 2774 4313 5615 6900 8396 9785
1127 2813 4475 5671 6985 8443 9791
1777 2980 4561 5821 7038 8469 9992
1780 3068 4825 5840 7164 8699
1782 3191 4848 5874 7387 9011
1790 3239 4876 5880 7419 9109
1909 3791 4907 5906 7432 9123
2008 3838 4971 5932 7765 9143

DAY - VISHNU SERIES Dr No:176
1st Prize Rs.50000/- 738295
2nd Prize Rs.7000/- 57287
3rd Prize Rs.3500/-
08847 17327 28827 40197 72918
78418 81853 88906 92131 99581
4th Prize Rs.200/-
0152 0602 1478 1584 2405 4378 4662
6147 7881 8518
5th Prize Rs.100/-
1457 2804 3389 3954 4400 4661 8389
8471 8939 8984
6th Prize Rs.50/-
0088 1432 3014 4621 6320 7232 8510
0122 1537 3104 4622 6463 7260 8537
0198 1720 3146 4813 6495 7299 8793
0280 1816 3150 4921 6526 7329 9082
0563 1867 3351 4974 6738 7377 9399
0637 1869 3373 4993 6742 7426 9636
0647 1997 3457 5008 6770 7701 9655
0890 2115 3567 5430 6787 7756 9829
0982 2188 3819 5551 6995 7888 9946
1113 2362 3903 5743 7013 8095 9963
1138 2480 3909 5783 7048 8228
1159 2587 4165 5971 7055 8262
1290 2617 4221 5995 7074 8404
1394 2703 4251 6114 7083 8412
1407 2990 4280 6168 7119 8501

**SWARNALAXMI LION PEARL MONDAY**
DrawDate on:27/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:176
1st Prize Rs.50000/- 831510
2nd Prize Rs.7000/- 64955
3rd Prize Rs.3500/-
18144 29419 31310 42329 53611
64123 75798 86343 97232 97760
4th Prize Rs.200/-
0038 1712 2658 2844 3223 4026 4466
5994 6554 9820
5th Prize Rs.100/-
1751 4442 4995 5920 7295 7547 7955
9033 9285 9661
6th Prize Rs.50/-
0126 1032 2884 4383 5437 7168 9474
0142 1129 3025 4427 5460 7189 9578
0170 1168 3052 4449 5516 7306 9609
0222 1347 3074 4518 5787 7386 9657
0243 1394 3195 4612 5834 7752 9701
0248 1639 3619 4700 5835 7964 9866
0374 1705 3736 4754 5926 8110 9903
0436 2256 3750 4868 6154 8400 9963
0471 2283 3926 4874 6243 8917 9992
0577 2303 3936 4884 6472 9089 9995
0726 2341 4162 4982 6651 9146
0799 2644 4166 5103 6799 9162
0905 2666 4302 5136 6954 9207
1017 2678 4374 5409 6966 9351
1029 2742 4379 5423 7011 9413

DAY - LION SERIES Dr No:35
1st Prize Rs.50000/- 952185
2nd Prize Rs.7000/- 74206
3rd Prize Rs.3500/-
17133 28675 39281 39808 41483
52724 63640 74511 85625 96502
4th Prize Rs.200/-
0071 0259 1479 1944 2856 3534 4610
4708 6844 7825
5th Prize Rs.100/-
0084 0746 1399 1403 1787 3912 3989
7027 8607 9199
6th Prize Rs.50/-
0061 2355 3706 5193 6878 8425 9169
0081 2437 3811 5608 6897 8439 9206
0340 2594 3997 5651 7084 8542 9214
0390 2597 4162 5652 7160 8610 9313
0411 2613 4258 6057 7239 8613 9328
0607 2684 4288 6077 7267 8682 9438
0628 2910 4373 6202 7340 8694 9535
1417 2915 4423 6209 7538 9006 9596
1425 2990 4439 6229 7568 9041 9621
1518 2999 4479 6330 7604 9045 9852
1538 3220 4599 6392 7636 9084
1586 3233 4723 6628 7736 9087
1588 3345 4797 6718 7802 9089
1676 3432 4940 6742 8084 9106
1706 3644 5118 6790 8404 9166

# కుక్కల స్వైరవిహారం ఆపలేరా?

## ఫిర్యాదు చేసి రోజులు గడుస్తున్నా వాటిని పట్టుకెళ్లడంలో నిర్లక్ష్యం

## క్షేత్రస్థాయిలో అధికారుల పర్యటన నిల్

## జాగ్రత్తలు పాటిద్దాం.. కుక్క కాటు నివారిద్దాం అంటూ ప్రకటనలు

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర వ్యాప్తంగా కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. చాలా కాలనీలలో రహదారులపై ప్రయాణం చేయాలంటే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. తమ కాలనీలలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి, వాటిపై చర్యలు తీసుకోవాలంటూ బల్దియా కాల్‌సెంటర్‌కు ఫోన్‌లు వస్తూనే ఉన్నాయి. తమ కాలనీలో చాలా ఇబ్బందులు పడుతున్నామని కుక్కలను పట్టుకుని వెళ్లాలని ఫిర్యాదు చేస్తున్నప్పటికీ అధికారులు చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. ఫిర్యాదు చేసి వారం రోజులు గడిచినా కుక్కలను పట్టుకెళ్లడం లేదని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇటీవల అంబర్‌పేట ఘటనతోనైనా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, కుక్కల నివారణ చర్యలు తీసుకుంటున్న వాటిని పరిశీలించిన దాఖలాలు కనిపించడం లేదు. జిహెచ్‌ఎంసి ఏర్పాటు చేసిన యానిమల్ కేర్ సెంటర్‌లకు తరలించాల్సి ఉండగా, అలా తరలిస్తున్న దాఖలాలు లేవు. ఒక కాలనీలోని కుక్కలను మరొక కాలనీలో విడిచివెళ్లిపోతున్నారు. దీంతో కొన్ని కాలనీలలో కొత్తకుక్కలు కనిపిస్తున్నాయి. దీంతో అక్కడి స్థానికులు బెంబేలెత్తుతున్నారు. అంబర్‌పేట ఘటన తరువాత జిహెచ్‌ఎంసి కాల్ సెంటర్‌కి వందలాది కాల్స్ ఫోన్ వస్తున్నాయి. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించిన దాఖలాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. మరోవైపు జిహెచ్‌ఎంసి కుక్కల నియంత్రణ విషయంలో ప్రకటనలు జారీ చేయడం తప్ప, క్షేత్రస్థాయిలో పనులు జరగడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని, వాటికి మార్గదర్శకాలను జిహెచ్‌ఎంసి, పురపాలక శాఖ విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా జిహెచ్‌ఎంసి మరో ప్రకటన విడుదల చేసింది. గోలుకు కట్టి ఉన్న, ఫెన్సిల్ లోపల ఉన్న కుక్కకు దగ్గరగా నడవకండి, జాగ్రత్తలు పాటిద్దాం...కుక్క కాటు నివారిద్దాంటూ ప్రచారాన్ని మొదలు పెట్టాయి. ఏదైనా కుక్క అరుస్తూ మీ దగ్గరకు వస్తే ముందుగా చెట్టులా కదలకుండా నిలబడండి, మీ చేతులను, మీ శరీరానికి ఆనించి ఉంచండి, కుక్కను మిమ్మలను వాసన చూడనీయండి, వాసన చూసిన కుక్క సాధారణంగా తెరవకుండా వెళ్లిపోతుందన్నారు. ఒకవేళ ఏదైనా కుక్క మీపై కలవడానికి దాడి చేస్తే ముడుచుకుని రాయిలా పడుకోవాలని, బంతిలా దగ్గరగా ముడుచుకుని ఉండాలని మీ చేతులలో తల వెనుకపెట్టి చేతులలో మొహంపై కలవకుండా జాగ్రత్త పడాలంటూ జిహెచ్‌ఎంసి పలు సూచనలు చేసింది.

ఆహారం తింటున్న, నిద్రిస్తున్న పిల్లలు ఉన్న తల్లి కుక్కలను ఎప్పుడూ ఆందోళనకు గురిచేస్తూ వాటి మీదకు వెళ్లవద్దని, అవి కరుస్తాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ కుక్కలపై రాళ్లు విసరడం చేయవద్దన్నారు. కుక్కపిల్లలకు దగ్గరకు వెళితే తల్లికుక్క కరవవచ్చు అన్నారు. కుక్క కళ్లలోకి సూటిగా చూస్తే దాని రెచ్చగొట్టినట్లే, భయపడే కుక్క మీదగ్గరకు వస్తే వెనకకు తిరిగి పరిగెత్తవద్దని సూచనలు చేశారు. ఒక వేల కుక్క కరిచిన వెంటనే ధారగా పడే నీటి కింద సబ్బుతో పదినిమిషాల పాటు గట్టిగా ఒత్తిపెట్టి కడగాలన్నారు. సమీపంలోని ఆసుపత్రి వెళ్లి వైద్యుడిని సంప్రదించాలని, రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు తప్పని సరిగా వేయించుకోవాలంటూ జిహెచ్‌ఎంసి అధికారులు తెలిపారు.



## 20,685 మందికి ఇళ్లస్థలాల పట్టాల జారీ వేగవంతం

### దారిద్ర్యరేఖ్య దిగువన ఉన్నవారికి పట్టాలు మంజూరు

### మంత్రి కెటిఆర్ నేతృత్వంలో కేబినెట్ సబ్‌కమిటీ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు లేదా ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, దీని వల్ల కోటీ కుటుంబాలకు లబ్ది చేకూరుతుందన్నారు. 2014 సంవత్సరంలో 1.25 లక్షల మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేశామన్నారు. జీవో 58 కింద 20,685 ఇళ్లకు సంబంధించి వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయిందని, ఇంటి స్థలాల పట్టాల జారీని వేగవంతం చేయాలని సబ్ కమిటీ అధికారులను ఆదేశించామని తెలిపారు. ఇండ్ల స్థలాలు, సంబంధిత అంశాల పరిష్కారంపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. సోమవారం బిఆర్‌కేఆర్ భవన్‌లో మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నేతృత్వంలో కొనసాగింది. రాష్ట్రంలోని అర్హులైన లబ్దిదారులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయింపు, జీవో 58,59, సాదాబైనామా, నోటరీ పత్రాలు, ఎండోమెంట్, వక్ఫ్ భూములు తదితరాల అమలుకు సంబంధించిన అంశాలపై సమావేశంలో చర్చించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి కెటిఆర్ అధికారులను ఆదేశించారు. నోటరీ చేయబడిన పత్రాల గురించి ప్రస్తావిస్తూ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉన్న కేసుల ప్రక్రియను, సమయానుకూల కార్యాచరణ ప్రణాళికను ఖరారు చేయాలని కేబినెట్ సబ్ కమిటీ అధికారులను ఆదేశించింది. పేదలకు అనుకూలమైన విధానాన్ని తీసుకోవాలని, అర్హత ఉన్న అన్ని కేసులను త్వరగా పూర్తి చేయాలని కమిటీ అధికారులను మంత్రి సూచించారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు, పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్మిక శాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి, రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, మున్సిపల్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్‌కుమార్, ఇతర అధికారులు హాజరయ్యారు.

## 13వ విడత పిఎం కిసాన్‌నిధులు విడుదల

### 8 కోట్ల మంది రైతులకు రూ.16,800 కోట్లు నేరుగా జమ

**బెళగావి, ఫిబ్రవరి 27:** ప్రధానమంత్రి కిసాన్‌సమ్మాన్‌నిధి 13వ విడత నిధులను ప్రధానిమోడీ సోమవారం విడు దల చేసారు. అర్హు లైన ఎనిమిది కోట్ల మంది రైతుల ఖాతాల్లో మొత్తం 16,800 కోట్ల నిధు లను నేరుగా జమ చేసారు. కర్ణాటక పర్యటనలో భాగంగా బెళగావి సభ వేదికగా మీటనొక్కి పిఎంకిసాన్‌నిధులు విడుదల చేసారు. ఇప్పటివరకూ కేంద్ర ప్రభుత్వం రైతులకు 2.30 లక్షలకోట్ల వరకు సాయం అందిం చిందని ఈక్రమంలో అర్హులైన రైతులు తమ నిధులను అందుకో వచ్చని మోడీ చెప్పారు.




పిఎం కిసాన్‌సాయం గత ఏడాది 2022 అక్టోబరులో విడు దల చేసింది. తర్వాత నాలుగునెలలకు ఇపుడు 13వ విడత నిధులను అందిం చింది. 11వ విడత నిధులు 2022 మేనెలలో రైతుల ఖాతా ల్లో జమ అయ్యాయి. పిఎం కిసాన్‌సాయం కింద అర్హులైన రైతులకు ప్రతి ఏటా ఆరువేల సాయం అందిస్తోంది. నాలుగు నెలలకు ఒకసారిమూడు విడతల్లో రెండువేల చొప్పున నేరుగా రైతుల బ్యాంకుఖాతాల్లో జమ చేస్తున్నారు. ఏప్రిల్, జులై, ఆగస్టు, నవంబరు, డిసెంబరు, మార్చినెలల మధ్య ఈనిధులను కేంద్రం జమచేస్తోంది. 2019లో ప్రవేశపెట్టిన ఈపథకం ప్రధాని మోడీ నేతృత్వంలోనే వచ్చింది. 2018 డిసెంబరులోనే ప్రకటించారు. 13వ విడత నిధుల సందర్భంగాకేంద్ర వ్యవసాయ శాఖమంత్రి నరేంద్రసింగ్ తోమర్, వ్యవసాయ కార్యదర్శి మనోజ్ అహూజా కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బెళగావిలో ఆధునీకరించిన రైల్వేస్టేషన్‌భవనాన్ని మోడీ జాతికి అంకితంచేసారు. 190 కోట్లరూపాయల వ్యయంతో ఈస్టేషన్‌ను అభివ1ద్ధిచేసారు. అలాగే లోండా, బెళగావి, ఘటప్రభా సెక్షన్లమధ్య డబులైన్లను మోడీ ప్రారంభించారు.

## పేదలు, రైతుల సంక్షేమమే పౌర సరఫరాల కార్పొరేషన్ పరమావధి

### మధ్యతరగతితోపాటు వినియోగదారుల హక్కులను కాపాడుతున్నాం

### డిఎంలు, ఉద్యోగులతో మంత్రి గంగుల కమలాకర్ భేటీ

### డైరీ ఆవిష్కరణ, హెల్త్ కార్డుల పంపిణీ

### కొత్త పంట వచ్చేలోపు రైసు మిల్లులు, గోదాములు ఖాళీ కావాలి



**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ధాన్యం సేకరణలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిందని, గతంలో 25 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి ప్రస్తుతం 1.41కోట్ల మెట్రిక్ టన్నులకు సేకరణ పెంచామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఆకాంక్షల మేరకు రైతలకు, పేదలకు పౌరసరఫరాల సంస్థ సేవలు చేస్తుందన్నారు. సోమవారం కార్పొరేషన్ భవన్‌లో ఉద్యోగుల డైరీని, హెల్త్‌కార్డులను అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎంఆర్ డెలివరీ త్వరగా పూర్తి చేయడంతో పాటు రాబోయే కొత్త పంట వచ్చే సమయానికి రైస్ మిల్లులు, గోదాములను ఖాళీ చేయాలని ఆదేశించారు. డిపార్ట్‌మెంట్‌లోని ప్రతి ఉద్యోగి నిరంతరం అప్రమత్తగా ఉండి రైతులను సేవలందించాలన్నారు. కరోనా వంటి క్లిష్ట సమయంలో భయటకు రావడానికి భయపడుతుంటే పౌరసరఫరా సంస్త ఉద్యోగుల రికార్డు స్థాయి యాసంగి ధాన్యం 92లక్షల మెట్రిక్ టన్నులను రైతలు ముంగిటకే వెళ్లి సేకరించామన్నారు.
ఏ ఒక్క ఇంట్లో గ్యాస్ కొరత రాకుండా చూసుకున్నామన్నారు. ప్రభుత్వం ఏ పనిచేసినా రైతు సంక్షేమంతో కూడుకుని ఉంటుందన్నారు. అదే దృష్టిలో పౌరసరఫరాల సంస్థ ఉద్యోగులు రైతుల కోసం, పేదల కోసం పనిచేయాలన్నారు.

ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, కార్పోరేషన్ ఎంప్లాయిస్ కోరుతున్న రీతిలో వారికి ఆరోగ్య భద్రత కల్పించేందుకు రూ.3లక్షల ఇన్సురెన్సుని గత సంవత్సరం డిసెంబరు నుంచి ప్రారంభించామన్నారు. వారికి డిజిటల్ కార్డులను మంత్రి అందించారు. కార్పొరేషన్‌లో 244 మంది ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వ భీమా సంస్థ న్యూ ఇండియా అస్యురెన్సు ద్వారా క్యాష్ లెస్ వైద్య సేవలని ప్రారంభించామన్నారు.

గత యాసంగిలో కేంద్రం తీరుతో ధాన్యం సేకరణలో ఎంతో ఇబ్బంది పడ్డామని, నేడు బాయిల్డ్ నిల్వలు తరిగిపోతున్న నేపథ్యంలో కేంద్రం పునరాలోచన చేయాలని, రైతులను దృష్టిలో ఉంచుకుని ధాన్యం సేకరణకు అనుమతి ఇవ్వాలని, దీనికి కేంద్రంతో మాట్లాడనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో యాసంగి ధాన్యం సేకరణకు త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తామన్నారు.
ప్రభుత్వ లక్ష్యం మేరకు రైతులకు అందుబాటులో ఉంటూ ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా వ్యవహరించాలని ఉద్యోగులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పోరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్‌తో పాటు ఉద్యోగులు, సంఘం నేతలు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడో యాత్ర విజయవంతంగా కొనసాగుతుంది

### ఎఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుందని ఏఐసిసి కార్యక్రమాల అమలు కమిటీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మార్చి 3న ఆదిలాబాద్, బాసంలో పాదయాత్ర మొదలు పెట్టి హైదరాబాద్‌కు వరకు పాదయాత్ర చేస్తామన్నారు. బాసరలో పూజలు చేసి బైంసా నుంచి పాదయాత్ర మొదలు పెడతామన్నారు. రాష్ట్ర ముఖ్య నాయకులంతా ఈ పాదయాత్రలో పాల్గొంటారన్నారు. కాంగ్రెస్ తెలంగాణ పోరు యాత్ర పేరుతో ఈ పాదయాత్ర చేయబోతున్నామన్నారు. మొదట 10 రోజులు ఈ పాదయాత్ర ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఒకటి, రెండు రోజుల పాదయాత్ర ఉంటుందన్నారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 17

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు బాగా తగ్గాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 17 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,680 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3104 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,91,551 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,479 మంది కోలుకోగా (99.50శాతం) సోమవారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 90 కు చేరింది. సోమవారం జిహెచ్‌ఎంసి పరిధిలో 10 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## అమెరికా నిఘా విమానాన్ని వెంబడించిన చైనా ఫైటర్‌జెట్!



**న్యూయార్క్, ఫిబ్రవరి 27:** దక్షిణ చైనా సముద్ర జలాలపై చైనా మరింతగా దుందుడుకు చర్యలు కొనసాగిస్తోంది. కొద్దిరోజుల కిందటే చైనా యుద్ధవిమానం ఒకటి తమ నిఘా విమానాన్ని వెంబడించిందని అమెరికా వెల్లడించింది. వివాదాస్పద పారసెల్ దీవులకు 30 మైళ్లదూరంలో దక్షిణచైనా సముద్రం మీదుగా 21,500 అడుగుల ఎత్తులో ఎగురుతున్న అమెరికా నేవీ జెట్‌ను గగనతలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణి వ్యవస్థలున్న చైనా యుద్ధవిమానం వెంబడించిందని పేర్కొంది. ఈ సమయంలో తమ విమానానికి చైనా జెట్‌కు మధ్య కేవలం కొన్ని వందల అడుగులు దూరం మాత్రమే ఉన్నట్లు తెలిపింది. నిఘా విమానం నడుపుతున్న పైలట్లు చైనా యుద్ధవిమానంవైపు చూడగా వెనుకభాగం రెక్కలపై ఎరుపుంగు స్టార్ ఉందని, క్షిపణులు, ఆయుధాలు అమర్చి ఉన్నట్లు గుర్తించారని వివరించింది. పారసెల్‌దీవుల సమీపానికి వచ్చేసరికి విమాన కమ్యూనికేషన్ వ్యవస్థద్వారా ఒక గొంతు వినిపించిందని, చైనా విమానాశ్రయంనుంచే అది వెలువడినట్లు అమెరికా నేవీ తెలిపింది. గగనతలానికి 12 నాటికల్ మైళ్లదూరంలో తమ విమానం ఉందని, ఆసమయంలో ఇక ముందుకు రావద్దు ఈ ఆదేశాలు ఉల్లంఘిస్తే జరిగేదానికి మీదే బాద్యత అని హెచ్చరికలు వచ్చాయని తెలిపింది. ఈ నిఘా విమానంలో ఉన్న సిఎన్‌ఎన్ మీడియా సిబ్బందికికూడా ఆ రేడియో హెచ్చరిక స్పష్టంగా వినిపించింది. కొన్ని నిమిషాల్లోనే ఈనిఘా విమానం ఎడమరెక్కకు 500 అడుగుల దూరంలో ఓచైనా ఫైటర్‌జెట్ ప్రత్యక్షం అయిందని అమెరికా మీడియా వెల్లడించాయి. రెండుసీట్లుకలిగిన రెండు ఇంజన్ల పిఎల్‌ఎ యుద్ధవిమానం తమను వెంబడించినట్లు అమెరికా పైలట్ లెఫ్టినెంట్ నిక్కీశ్లాటర్‌చెప్పారు. పిఎల్‌ఎ ఫైటర్‌జెట్; అమెరికా నేవీ పి8ఎ జట్‌ను దూరంగా నడిపానని, 15నిమిషాలు వెంబడిం చి ఆ తర్వాత వెనుదిరిగిందని చెప్పారు. దక్షిణ చైనా సముద్రంలో అమెరికా చైనాలమధ్య ఏర్పడిన ఉద్రిక్తతలకు స్పష్టమైన సాక్ష్యంగా ఈ విమానాల పోటీ నిలిచింది. ఆసియా పసిఫిక్‌లోని దక్షిణచైనా సముద్రంపై గతకొన్నేళ్లుగా వివాదాలు నడుతస్తున్నాయి. విమానాన్ని వెంబడించిన పారసెల్ దీవులు తమవేనంటూ చైనా, ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేసియా, బ్రూనే, తైవాన్‌లు పేర్కొంటున్నాయి. ఈప్రాంతంలో అపార మత్స్య చమురుగ్యాస్ నిక్షేపాలు ఉండటమే ఇందుకుకారణం. 2016లో నౌకాయానంలోమూడోవంతు అంటే 3.4 లక్షల కోట్ల డాలర్ల దక్షిణచైనా సముద్రజలాలమీదుగానే జరిగింది.

## ప్రభుత్వానికి మద్యం ఆదాయంపైనే దృష్టి

### రాష్ట్ర ఎక్సైజ్ కార్యాలయం ముందు పిసిసి నిరసన

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మద్యం, డ్రగ్స్ విచ్చల విడిగా వినియోగంతో నేతలు పెరిగిపోతున్నాయని కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. మహిళలపై, బాలికపలపైన దాడులు, హత్యలు జరుగుతున్నాయని డ్రగ్స్, మద్యం పెరిగిపోవడంతో సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ఎక్సైజ్ కార్యాలయం ముందు నిరసన తెలిపారు. అనంతరం వారు అసిస్టెంట్ కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్‌రెడ్డి, ఖైరతాబాద్ డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్, ఫిషర్‌మెన్ కాంగ్రెస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, చరణ్‌కౌశిక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో మద్యం ఆదాయం విపరీతం గా పెరిగిపోయిందన్నారు. శాంత్రి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
వనపర్తి జిల్లాలో SDF క్రింద R&B డిపార్ట్‌మెంట్‌లో ENC(R) నిట్ నెం. 2302/ENC(R)/WNP/EE(R)/DEE 3/AEE/2022-23, తేది: 24.02.2023 ద్వారా 1 రోడ్డు పనికిగాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం క్రింద ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. టెండరుదారులు టెండరు షెడ్యూళ్లను www. eprocurement.gov.in నుండి 06.03.2023న మ.3.30 గం.ల వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
సం/- ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) తరపున రాష్ట్ర రహదారులు & CRN
DIPR.No.3641-DP/CL/Advt/1/2022-23, తేది: 27.02.2023

## బిటెక్ విద్యార్థిని రక్షిత అంత్యక్రియలు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఓ యువకుడి వేదింపులు తట్టుకోలేక ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత ఆత్మహత్య చేసుకుంది. ప్రేమికుడితో దిగిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ కావటంతో రక్షతి అనే విద్యార్థిని మనస్థాపంతో వరంగల్‌లోని తన బంధువుల ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బీద కుటుంబంకు చెందిన శంకరాచారి దంపతులు రక్షితను అల్లారుముద్దుగా పెంచగా ఇటువంటి సంఘటన జరగటం పట్ల కాలనీ వాసులు దిగ్భాంతి వ్యక్తం చేస్తున్నారు.
కాగా సోమవారం ఎంజిఎంలో పోస్టుమార్గం నిర్వహించిన అనంతరం రక్షిత భౌతికకాయాన్ని కారల్‌మార్క్స్‌కాలనీకి తీసుకురాగా వందలాది మంది కాలనీవాసులు బోరున విలపించారు. వేదింపులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కాలనీవాసులు కోరుతున్నారు. రక్షిత అంత్యక్రియలు సోమవారం సాయంత్రం భూపాలపల్లి పట్టణంలో జరిగాయి. ఈ మేరకు రక్షితను సోషల్ మీడియా వేదికగా వేదింపులకు గురి చేసిన ఇద్దరు యువకులపై మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## సిసోడియాకు ఒక న్యాయం.. అదానీకి ఒక న్యాయమా?

### ఆయనను ఎప్పుడు అరెస్టు చేస్తారు?

### ఆప్‌ను బిజెపి బతకనిచ్చేలా లేదు: సిపిఐ

హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త: ఆమ్ ఆద్మీ పార్టీ నేత, ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పట్ల ఒక న్యాయం.. అదానీకి పట్ల ఒక న్యాయం ఎందుకు అమలు చేస్తున్నారని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రశ్నించారు. సోసిడియా అరెస్టును తాము ఖండించడంలేదని.. నిజాలు ఏమిటనేది కాలక్రమంలో అన్ని బైటకు వస్తాయన్నారు. అదే సమయంలో ఆర్థిక కుంభకోణాలలో అతిపెద్ద కుంభకోణానికి పాల్పడి దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలైన ఎల్‌ఐసీని అలాగే ఇతర సంస్థల ఆదాయాన్ని తన డొల్ల కంపెనీలకు మళ్లించుకొని, వాటి నష్టానికి కారకుడై దాదాపు రూ. 13 లక్షల కోట్ల కుంభ కోణానికి పాల్పడిన అదానీని అరెస్టు చేయరా? అని ప్రశ్నించారు. తప్పు చేస్తే ఎవరినైనా అరెస్టు చేయడానికి సీపీఐ వ్యతిరేకం కాదన్నారు. రెండు ఛార్జ్ షీట్స్‌లో పేరు లేకపోయినప్పటికీ కేవలం సీబీఐ అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పలేదనే సాకుతో సిసోడియాను అరెస్టు చేయడం వెనుక కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు ధోరణి స్పష్టమవుతుందని సాంబశివరావు అన్నారు. దేశంలోని ప్రతిపక్ష పార్టీల నాయకులను మాత్రమే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అత అధీనంలో ఉన్న సంస్థలతో అరెస్టులు చేయిస్తోందని కూనంనేని సాంబశివరావు మండిపడ్డారు. బీజేపీ అక్కున చేర్చుకున్న కార్పొరేట్ బాబులను, ఆ పార్టీలో చేరిన ఇతర పార్టీ నేతలను ఎన్ని తప్పులు చేసినా బారా ఖూన్ మాఫ్ మాదిరిగా వదిలేస్తున్నారని మండిపడ్డారు.

## కొలిక్కివస్తున్న కొండగట్టు ఆలయం చోరీ కేసు..

# కర్ణాటకలో పోలీసులకు చిక్కిన ముఠా!

### వెండి ఆభరణాలతో కీలక ఆధారాలు లభ్యం?



**మల్యాల, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయంలో జరిగిన చోరీ ఘటనపై ఆగంతకులను పట్టుకునేందుకు జగి త్యాల జిల్లా పోలీసులు చేపట్టిన గాలింపు కొలిక్కి రానుంది. ఆలయంలో గురువారం అర్ధరాత్రి దుండగులు ముగ్గురు గర్భగుడిలో చొరబడి శ్రీ స్వామివారికి చెందిన 15 కిలోల వెండి ఆభరణాలను దోచుకెళ్ళిన సంఘటనలతో పోలీస్ యంత్రాంగం హుటాహుటిన విచారణను వేగవంతం చేసింది. ఈ మేరకు జిల్లా ఎస్పీ భాస్కర్, డిఎస్‌పి ప్రకాష్ నేతృత్వంలో ముఠాను పట్టుకునేందుకు సిసి ఫుటేజీ, ఫింగర్ ప్రింట్స్, సెల్ డ్రం డాటా ఆధారంగా పోలీసుల ఆధ్వర్యంలో 12 బృందాలు దుండగుల కోసం వేట ప్రారంభించింది.
ఈ మేరకు కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, గుల్బర్గా ప్రాంతాలలో దోపిడికి పాల్పడిన ముఠాలోని ఒకరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. జిల్లా పోలీసులు జరిగిన సంఘటనపై వేగవంతంగా బృందాలుగా విడిపోయి కేసు పురోగతికై తీవ్రంగా కృషి చేస్తున్నారు. అయితే దోపిడికి పాల్పడిన ముగ్గురుతో పాటు మరికొందరి ప్రమేయం కూడా ఉంటుందన్న కోణంలో విచారణ లోతుగా జరుగుతున్నట్లు తెలిసింది. అర్ధరాత్రి ఆలయంలో చోరికి పాల్పడ్డ సంఘటనలో ముగ్గురు మాత్రమే సిసి ఫుటేజీల్లో నిక్షిప్తం కాగా మిగతా సమాచారం కూడా వెల్లడించలేదు. అయితే ఈ కేసుకు సంబంధించి పూర్తిస్థాయిలో సమాచారంతో పాటు దోపిడి దొంగలను పట్టుకునేందుకు గాను పోలీసులు బహుముఖ వ్యూహాన్ని పన్ని ఎప్పటికప్పుడు విచారణ చేపడుతున్నారు. కాగా దోపిడి ముఠాలోని వ్యక్తి పోలీసులకు దొరికిపోవడం వల్లకేసు కొలిక్కి రానున్నట్లు సమాచారం. సదరు ముఠా సభ్యులు వారిపై ఉన్న కేసులు, ఇతర రాష్ట్రాలతోఉన్న సంబంధాలతో పాటుగా వీరందరూ కొండగట్టులో జరిపిన రెక్కి అంశాలతో పాటుగా మరెన్నో ఆసక్తికరమైన విషయాలు ఈ కేసులో బయటపడుతున్నట్లు సమాచారం. రాష్ట్రంలోనే ప్రధాన దేవాలయాల్లో ఒకటైన కొండగట్టు అంజన్న ఆలయంలో జరిగిన ఈ ఘటన పోలీస్ యంత్రాంగానికి సవాల్‌గా మారింది. సిఎం వచ్చిన వారంలోపే ఈ చోరీ జరగడం కూడా ప్రధానంగా చర్చ జరుగుతోంది. కాగా కొండగట్టు ఆలయ భద్రతపై దేవాలయ అదికారులు పూర్తి నిర్లక్ష్యంగా ఉండడం వల్లనే దుండగులు తమ పనిని సునాయాసనంగా జరిపించాలన్నా వాదన కూడా వస్తుంది. అంతేకాకుండా సిఎం పర్యటన తర్వాత పోలీస్ యంత్రాంగం కూడా పెద్దగా దృష్టి సారించకపోవడం కూడా పలు విమర్శలకు దారితీస్తున్నాయి.
అయితే ఈ సంఘటనలో ఒకరిని పోలీసులు అదుపులోకి తీసుకుని, సుమారు 60 శాతం పైగానే దొంగలించిన వెండి అభరణాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఇంకా ఈ కేసుల్లో లోతుగా విచారణ జరుగుతున్నందున ఒకటి రెండు రోజుల్లోనే ఈ కేసు కొలిక్కి వచ్చి పూర్తి ఆధారాలతో పోలీసులు వెల్లడిస్తారని తెలిసింది. కాగా ఇదే కేసులో ఆలయ అధికారులను కూడా పోలీసులు సోమవారం విచారించినట్లు తెలిసింది.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము :: చౌటుప్పల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నోటీసు నెం: E1/MCCPL/15/22-23 తేది: 27.02.2023
క్రమ సంఖ్య: 1) షార్ట్ టెండర్ నోటీసు నెం: E1/QN/1121/MCCPL/2022-23, పని పేరు: చౌటుప్పల్ పురపాలక సంఘ పరిధి 18వ వార్డు నందు మిషన్ భగీరథ పైలాన్ పార్కు నందు కిడ్డీ ప్లైన్ ఏర్పాటు చేయుటకు కొటేషన్ సమర్పించుట గురించి, పని విలువ: 10.00 లక్షలు, కొటేషన్ ప్రారంభ తేది: 28.02.2023, కొటేషన్ సమర్పించుటకు చివరి తేది: 02.03.2023 సా.5.30 గం.ల వరకు. సంబంధిత అధికారి చిరునామా: కమిషనర్, పురపాలక సంఘం, చౌటుప్పల్, 9676316063. ఇతర వివరములు: choutuppal.muncipal@gmail.com.
సం/- కమిషనర్, పురపాలక సంఘం, చౌటుప్పల్
DIPR.No.12877-PP/CL/Advt/1/2022-23, తేది: 27.02.2023

The Singareni Collieries Company Limited
(A Government Company)
Regd. Office: KOTHAGUDEM-507101, Telangana.
E-PROCUREMENT TENDER NOTICE
Tenders have been published for the following Services/Material Procurement through e-procurement platform. For details, please visit https://tender.telangana.gov.in-or-https://www.scclmines.com
NIT/Enquiry No.- Description/Subject/Estimated Contract Value - Last date and time
MNG/CVL/TN-55/SC-14/2022-23, Dt:13.02.2023 - Repair works to compound wall, construction of drain, leveling of ground, state extension & other miscellaneous works at Z.P.High School and cement concrete flooring in lab building, extension of drain along the compound wall, filling with earth at low lying areas & other miscellaneous works in the premises of Government Junior & Degree College at Manuguru Area, Bhadradri Kothagudem Dist., T.S ("invited under earmarked works - SCCL registered contractors belong to SC Community are eligible to participate")- Rs.40,34,987/- dt: 03.03.2023-4:30 P.M. General Manager, MNG Area
RG.III/CVL/ET-84/22-23 - Additional supporting structures to A&B Conveyors at CHP OCP-I, RG, III Area, Godavarikhani, Dist., Peddapalli, Telangana State- Rs. 47,39,174/- dt: 02.03.2023-4:30 P.M. SE (Civil)/RG.III Area
CW/RD/e-93/2022-23, dt: 15.02.2023 - Construction of car parking shed at JVR OC, Sathupalli, Khammam Dist, T.S ("invited under earmarked work - SC Community are eligible to participate")- Rs. 29,81,092/-, dt: 02.03.2023 - 4:30 PM. General Manager, KGM Area
CW/RD/e-94/2022-23, dt: 15.02.2023 - Construction of rooms including conference hall over PO Office Building at JVR OC, Sathupalli, Khammam Dist, T.S ("invited under earmarked work - ST Community are eligible to participate")- Rs. 29,18,014/-, dt: 02.03.2023-4:30 PM General Manager, KGM Area
CRP/CVL/STPP/TN-81/2022-23, dt: 22.02.2023 - Construction of shuttle court at STPP, Jaipur (V&M), Mancherial Dist. TS - Rs. 1,13,12,937/-, dt: 10.03.2023 - 4:30 PM General Manager (Civil)
CW/STPP/E-13/T-25 (3rd call)/2022-23, dt: 21.02.2023 - Miscellaneous civil works to water system and cooling towers at STPP, Jaipur (V&M), Mancherial Dist, TS. for a period of one year. ("invited under earmarked works - SCCL registered contractors belong to SC Community only are eligible to participate")- Rs. 36,02,452/- dt: 03.03.2023- 4:30 PM. AGM (Civil), STPP
BHP/CVL/ET-49/2022-23, dt: 22.02.2023 - Repair works to houses in Shanthinager colony of Bhupalpalli Area (Phase-I) - Rs. 31,36,441/- dt: 10.03.2023 - 4:00 PM- DGM. (Civil). BHP
BHP/CVL/ET-50/2022-23, dt: 22.02.2023 - Repair works to houses in Shanthinager colony of Bhupalpalli Area (Phase-II) - Rs. 31,38,796/- dt: 10.03.2023 - 4:00 PM- DGM. (Civil). BHP
PR/2022-23/MP/CVL/85
Sd/- Chief Llaison Officer & P.R.O.The Singareni Collieries Co.Ltd. Singareni Bhavan, Red Hills, Hyderabad-500 004, T.S., India.
DIPR.No. 12859-PP/CL/Advt/1/2022-23. Dt: 27.02.2023

వార్త

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

- సెనెకా

# బతుకు నిలిపే చదువు కావాలి!

విద్యార్థి దశలోనే అర్థాంతరంగాతనువు చాలిస్తున్న విద్యాకుసుమాలను చూసి దేశంనివ్వెరపోతున్నది. ఉజ్వల భవితకు బాటలు వేసుకుంటూ భవిష్యత్తులో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఈ దివ్వెలు అర్థాంతరంగా ఆరిపోతున్నాయి. కన్నవారి కలలనుచిదిమేస్తున్నాయి. వేధింపులు, చదువులతో నెలకొంటున్న మానసిక ఒత్తిడి, ఆత్మనూన్యత తదితరవి విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలవుతున్నాయి. సంఘటనలు జరిగినప్పుడు ప్రాణాలు పోయినప్పుడు, తప్పదనుకున్న సందర్భాల్లో ఏదో ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం, దర్యాప్తులకు ఆదేశించడం, బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించిఇలాంటి సంఘటనలు మళ్లీపునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని పాలకులు ప్రకటించడం సర్వసాధారణమైపోయింది. రానురాను విద్యార్థుల ఆత్మహత్యలు దేశంలో పెరిగిపోతుండడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతున్నది. 1995-2019మధ్య లక్షాడెబ్బైరెండువేల మందికిపైగా వివిధకారణాలతో బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగంవెల్లడించింది. దేశంలో ప్రతిగంటకు సగటున ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నట్లు ఆ విభాగం వెల్లడించింది. ఐదురోజులు మృత్యువుతో పోరాడి ఆదివారం రాత్రి తొమ్మిదిగంటల ప్రాంతంలో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో మెడికో విద్యార్థి ప్రీతి కన్నుమూసింది. తనను వేధింపులకు గురిచేస్తున్నారని ఆమెఫిర్యాదు చేసిన తర్వాత సంబంధిత ఉన్నతాధికారులు ఆమెతో మాట్లాడి మేముఉన్నాం, నిన్నెవరూ వేధింపులకు గురిచేయకుండా చూస్తాం అని నాలుగు ధైర్యం కలిగించే మాటలుచెప్పి ఉంటేప్రాణం తీసుకునేంతవరకు పోయి ఉండకపోవచ్చుననే వాదనను కొట్టివేయలేం. ఈ సంఘటన మరువకముందే నిజామాబాద్‌లో మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఉరి వేసుకోగా, విజయవాడలో చదువుతున్న ఖమ్మంకు చెందినమరో మెడికోవిద్యార్థి పురుగుల మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఎందుకోఏమోకానీ మెడికోలు తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లుచెప్తున్నారు. అసలు మెడికల్ సీటు సంపాదించడమే ఎంతోవ్యయప్రయాసలు చేయాల్సి వస్తుంది. సీటువచ్చిన తర్వాత కూడా అటు మెడిసిన్‌లో కానీ, ఆ తర్వాత పిజిలో కానీ వారు పడుతున్న కష్టాలు అన్నీఇన్నీకావు. ఎందరో మధ్యలోనే వైద్యవిద్య కోర్సును వదిలి వెళ్లిపోతున్నారు. గతఐదేళ్లలో దాదాపు 1166 మంది మధ్యలోనే వైద్యవిద్యను వదిలేసివెళ్లినట్లు జాతీయ వైద్యకమిషన్ ఇటీవలనే వెల్లడించింది. అంతేకాదు దేశంలోని 512 మెడికల్ కాలేజీల్లో గతఐదేళ్లల్లో 199మంది వైద్యవిద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఆ కమిషన్ స్పష్టంచేసింది. ఆత్మహత్యల్లో అరవైశాతంపైగా ఒత్తిడికి సంబంధించినవి ఉంటున్నాయని అధికారవర్గాలే అంగీకరిస్తున్నాయి. ఇక దేశవ్యాప్తంగా పరీక్షల ఒత్తిడికాంణాలు, ప్రేమ వ్యవహారాలు, కుటుంబ సమస్యలు, అనారోగ్యం లాంటివాటితో రోజురోజుకు విద్యార్థుల బలవన్మరణాలు పెరిగిపోతున్నాయి. ఉభయ తెలుగురాష్ట్రాల్లో 2019లో ఆంధ్రప్రదేశ్‌లో 319మంది విద్యార్థులు తెలంగాణలో 426మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు తాజాగా జాతీయ మానవహక్కుల సంఘం (ఎన్‌సిహెచ్‌ఆర్‌సి) నివేదిక స్పష్టంచేస్తుంది. ఆత్మహత్యల నివారణకు తీసుకుంటున్నచర్యలు ఏమిటోతెలపాలంటూఇటీవల ఉభయ తెలుగురాష్ట్రాల ప్రధానకార్యదర్శులను ఎన్‌సిహెచ్‌ఆర్‌సి ఆదేశించింది. విద్యార్థుల ఆత్మహత్యలు దేశప్రధాని నరేంద్రమోడీని సైతం కదిలించాయి. పరీక్షలఒత్తిడిని ఎలా తట్టుకోవాలో తెలియచేస్తూ 'ఎగ్జామ్ వారియర్స్' అనే పుస్తకాన్ని ప్రధాని స్వయంగా రాశారు. విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలాజయించాలనే విషయాన్ని ఆపుస్తకంలో విశ్లేషించారు. మార్కులకన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై విద్యార్థులు దృష్టిసారించాలని సూచించారు. మన విద్యా విధానంలో చేసుకున్న, చేసుకుంటున్న మార్పులు విద్యార్థులపై ఒత్తిడిని పెంచుతున్నాయనేది కాదనలేని వాస్తవం. విషయ పరిజ్ఞానంకంటే మార్కుల లక్ష్యమేసాధనగా విద్యాబోధన సాగుతుండడం ఈ పరిణామాలకు దారిస్తున్నది. ప్రాచీన భారతీయ విద్యావిధానంలో కళలకు చక్కటిస్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షావిధానాన్ని అవలంబించేవారు. నలంద, తక్షశిల, విశ్వవిద్యాలయాల పరీక్షల్లో పాల్గొనేందుకు విదేశాలనుంచి కూడా విద్యార్థులు వచ్చేవారు. మౌఖికవిధానంలో పరీక్షలుండేవి. ఆనాడు తరగతుల్లో తక్కువగా బోధించేవారు. ప్రయోగాత్మకవిద్యకు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారు. దురదృష్టవశాత్తు ఇప్పటి విద్యలో అధికమార్కులతో ఉత్తీర్ణులు కావడమే ప్రధానమైపోయింది. ఫలితంగా విద్యార్థులు తరగతి, హాస్టల్ గదుల్లో బందీలుగా మారిపోతున్నారు. మరోకపక్క విద్యార్థులను ప్రేరేపించి ఆకట్టుకునే రీతిలో బోధన చేయగలిగిన అధ్యాపకులు క్రమేపీ తగ్గిపోతున్నారు. పాఠ్యాంశాలు ఆచరణాత్మకంగా లేకుంటే ఫలితాలు ఎలాఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలను ఎలా అధిగమించాలో విద్యార్థిదశలోనే వారికి అందించగలిగితే భవిష్యత్తుమీదవారికి భరోసాకలుగుతుంది. అలాంటి చదువులున్నప్పుడే విద్యార్థులకు ఒత్తిడినుంచి ఉపశమనం కలుగుతుంది. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానం రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాల్సిన తరుణమిది. వేధింపులు, ర్యాగింగ్‌లాంటి దుశ్చర్యల నుంచికూడా మన చట్టాలు కాపాడలేకపోతున్నాయి. చట్టం చేయడం కంటే అమలే ఎంతో కీలకం. వేధింపులతోనో, మరోరకంగానో మరణాలకు కారకులైన నేరస్తులను ఒక నెలరోజుల్లో శిక్షించేవిధంగా న్యాయవ్యవస్థను సంస్కరించాలి. దుర్ఘటన మరుపురాకముందే శిక్షపడే వ్యవస్థ ఉంటే కొంతలోకొంత చట్టంపట్ల భయం ఏర్పడుతుంది. లేదంటే ఈ దుర్ఘటనలను చట్టాలు ఏమాత్రం ఆపలేవు.

ప్రతి ఒక్కడూ ఇది చెడు అని చెప్పగలడు. అయితే అందులో నుంచి బయటపడే మార్గం చెప్పగలిగినవాడే నిజమైన ఆప్తుడు.



స్వామి వివేకానంద

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థం అవుతుంది.



ఆర్నాల్డ్ హె.గ్లాసో

## ప్రజావాక్కు



### సానుకూల వాతావరణం ఉందా?

**పత్రికలు** రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా వ్యతిరేక వార్తలు రాస్తున్నాయని, ఎన్నికల కోడ్ వలనే ప్రోత్సాహకాలు చెల్లించలేకపోయాయని మంత్రి గుడివాడ అమర్‌నాథ్ చెప్పడంలో నిజం లేదు. రాయితీ బకాయిలు చెల్లించవద్దని ఎన్నికల కోడ్ చెప్పలేదు. అసలు ప్రభుత్వం వద్ద చెల్లించడానికి నిధులు లేవు. ఇంకా చెప్పాలంటే రాష్ట్రంలో విద్యుత్ పెట్రోల్, డీజిల్ ధరలు అత్యధికం. రోడ్ల పరిస్థితి దయనీయం. విమాన సేవలు రోజు రోజుకు తగ్గిపోతున్నాయి. గత నాలుగుసంవత్సరాలుగా రాష్ట్రానికి రావాల్సినపరిశ్రమలు పక్కరాష్ట్రాలకు తరలిపోతున్న వాస్తవం మంత్రి కాదనగలరా? ఇంకా చెప్పాలంటేరాష్ట్రానికి రాజధానిఅంటూ లేకుండాపోయింది. ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికినెలనెలా అప్పులుతెస్తున్నారు. ఇంకాపత్రికలు ప్రత్యేకంగా రాయవలసిందిఏముంది. పెట్టుబడులుఎలా వస్తాయి?

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### కాలం చెల్లిన బస్సులతో ప్రాణాలకు ముప్పు!

**రాష్ట్రప్రజారవాణా** బస్సులు సరైన మరమ్మత్తులకు నోచుకోక తరచూ ప్రమాదాలకు గురవుతున్నాయి. ముఖ్యంగా సంవత్సరాల తరబడి తిరుగుతున్న ఈబస్సులను నిబంధనల ప్రకారం అసలు వినియోగించకూడదు. అయినా మనపాలకులు పట్టించుకోరు. మరోవైపు పూర్తిగా అధ్వాన్నమైన రహదారులు. వీటి దయనీయ పరిస్థితి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఈ నేపథ్యంలో ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని మరీ ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. ఇటువంటి సమస్యలుగడపగడపకు వచ్చితెలుసుకోవాల్సినపనిలేదు. ప్రజా ప్రతినిధులు వెంటనే కాలం చెల్లిన బస్సులను ప్రజారవాణాకు ఉపయోగించకుండా ప్రభుత్వాన్ని గట్టిగా కోరాలి.

- భారతీదేవి, ఏలూరు

### అప్పల రాజు వ్యాఖ్యలు కోడ్ ఉల్లంఘనే!

**రాష్ట్ర** శాసనమండలి ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రమంత్రి అప్పల రాజు శాసన మండలి రద్దు తీర్మానానికి కట్టుబడి ఉన్నామని కేంద్రం ఆమోదించడమే ఆలస్యం అని ప్రకటించారు. వాస్తవానికి మండలి రద్దు తీర్మానాన్ని నవంబర్ 2021లోనే ఉపసంహరించుకొని అప్పుడూ కేంద్రంపై నెపం నెట్టారు. మంత్రి మండలి, శాసనసభ, గవర్నర్ ఆమోదం పొందిన రద్దు ఉపసంహరణ తీర్మానాన్ని మరుగుపరచి ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తున్న మంత్రి అప్పల రాజు కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారు. ఆయనపై రాష్ట్ర గవర్నర్, ఎన్నికల సంఘం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

-జి.రామ, కృష్ణాజిల్లా

### సెల్‌ఫోన్ మాట్లాడుతూ ప్రయాణం

**రాష్ట్రవ్యాప్తంగా** ఇటీవల కాలంలో జరుగుతూ ఉన్నఅనేక రోడ్డు ప్రమాదాలకుకారణం అధికంగాసెల్‌ఫోన్ వాడుతూ వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణాలుగా సర్వేలు చెబుతున్నాయి. సంబంధిత అధికారులు పెనాల్టీలు విధించకపోవడం, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద కూడా ఫోన్ మాట్లాడినా జరిమానా విధించకపోవడం. అలాగే రోడ్ల మీద నడిచే పాదచారులు కూడా సెల్ మాట్లాడుతూ కూడా ప్రమాదాలకు గురి అవుతూ ఉన్నారు. కారు ప్రయాణం చేసే వారు గంటల తరబడి ఫోన్ మాటాడుతూ మృత్యువాతపడిన సంఘటనలు కోకొల్లలు. ఆర్టీసీ బస్ డ్రైవర్లుకూడా అధికంగా ఫోన్ మాట్లాడుతూ బస్‌లను తోలుతూ ఉన్నారు. అధికారులు స్పందించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపేవారి మీద చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, జడలపేట, భూపాలపల్లిజిల్లా

### సంఘాలా లేక కిరాయి బ్రోకర్లా?

**ఇటీవలికాలంలో** సమాజంలో వివిధ సంఘాల నేతల వైపరీత్య ధోరణి చాలా జుగుప్సాకరంగా మారింది. అది కులసంఘమైనా, ఉద్యోగ సంఘమైనా, జర్నలిస్టుల సంఘమైనా మరేదైనా! ఈ పెద్దలంతా ఓ రహస్య ఎజెండాతో నిత్యం మీడియా ముందుకు వస్తూ సమాజాన్ని భ్రష్టుపట్టిస్తున్నారు. మా కులం వారికి ఎమ్మెల్సీ సీటు ఇస్తానని మోసం చేశారంటూ ధ్వజమెత్తుతారు. నిజానికి ఇప్పటికే ఆయా కులాలకు చెందిన ప్రతినిధులు వారి వారి కులాల్లోని పేదలకు సహాయపడింది శూన్యం. ఈ ఘరానా పెద్దలుతమ మనుగడ కోసమే ఈకులం కార్డును వాడుతున్నారని వేరే చెప్పనవసరం లేదు. ఉద్యోగ సంఘాలదీ అదే తీరు. తమ హక్కుల సాధనకు ప్రభుత్వం సలహాదారుని కలవడమేమిటి? అంటే ఉద్యోగులకే తెలియని లాలూచి నడుస్తుందని స్పష్టం అవుతుంది.

-గరిమెళ్ల కృష్ణ, ముస్తాబాద్

### ప్రమాదకర వృత్తుల్లో బాలకార్మికులు

**మనదేశంలో** బాలలను ప్రమాదకర వృత్తుల్లో పనిచేయించడాన్ని నిషేధిస్తూ 1986లో భారత ప్రభుత్వం ఒక చట్టం తీసుకొచ్చింది. దాని ప్రకారం 18 ప్రమాదకర వృత్తులను, 65 ప్రమాదకర ప్రక్రియలను గుర్తించారు. అందులో మందుగుండు సామగ్రి తయారీ, గాజులు, అద్దాల తయారీ వంటి పరిశ్రమలు ఉన్నాయి. కానీ ఇప్పటికీ శివకాశీ టపాసుల తయారీలో బాలలు పెద్ద సంఖ్యలోనే పాల్గొంటున్నారనే పరిశీలన ఉంది. చట్టాలు చేసినా, చిత్తశుద్ధి లేకపోతే పరిస్థితి ఇలాగే కొనసాగుతుంది.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రజాస్వామ్యాన్ని పరిహాసిస్తున్న రాజకీయాలు!

**రాజకీయాలు పాలనప్రజల కేంద్రంగా జరగాలికానీ దేశంలోరాష్ట్రాలలో రాజకీయపార్టీలు అధికారం ఎలాగైనా సంపాదించాలనే రాజకీయ వ్యూహాలతో ముందుకెళుతున్నాయి అనేదివాస్తవం. రాజకీయాలు, నాయకులు మారాలి. నీతివంతమైన పాలనరావాలి అని ప్రజలు మాట్లాడుకోవడం ద్వారానో ఎదురుచూడటం ద్వారానో మార్పురాదు. కాబట్టి ప్రజలు కోరుకునే మార్పుకోసం ప్రజలు చైతన్యంతో వివేకంతో వ్యవహరించినప్పుడే నాయకులు పార్టీలు అధికారంకోసం కాకుండా ప్రజలకోసం పనిచేసే రోజులు వస్తాయి. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజలు ఓడి పార్టీలు గెలిచిన రాజకీయాలను చూస్తున్నాం. కానీ ప్రజల కోసం పనిచేసే పార్టీలు నాయకులు వచ్చినప్పుడే పేదవాడికి సహాయం, న్యాయం దొరికి సామాజిక న్యాయంతో కూడిన నవభారత నిర్మాణం జరిగేరోజు కోసం ఎదురుచూద్దాం.**



డాక్టర్ తిరునహరి శేషు

మన రాజకీయాలు మేడిపండు మన దారిద్ర్యం రాచపుండు అని ప్రముఖ కవి ఆరుద్ర చెప్పినట్లే భారతదేశ రాజకీయాలు కనిపిస్తున్నాయి. రాజకీయాలలో రోజురోజుకీ విలువలు పతనమవుతున్నట్లుగానే స్పష్టంగా కనిపిస్తుంది. రాజకీయ పార్టీలు ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం, దేశం కోసం కాకుండా అధికారం కోసం, పదవుల కోసం పనిచేస్తున్నట్లుగానే కనిపిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని దాని విలువలను ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలే కాపాడాలి. కానీ కంచే చేను మేసిన చందంగా ప్రజలను ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన పార్టీలు, ప్రభుత్వాలు తమ అధికార దాహం కోసం తమ వ్యక్తిగత స్వార్థం కోసం పనిచేస్తూ ఆయా వ్యవస్థలను నిర్వీర్యం చేయడమే కాదు ప్రజాస్వామ్య వ్యవస్థకి తద్వారా ప్రజలకి నష్టం కలిగిస్తున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో సిద్ధాంతాల ప్రాతిపదికగా ఎన్నికలవేళ మాత్రమే రాజకీయాలు చేసిన పార్టీలు ప్రస్తుతం దేశంలోని రాజకీయ పార్టీలు అధికారం కోసం దానిని లాగైనా నిలుపుకోవడం కోసం ఏమైనా చేయడానికి సిద్ధపడటంతో రాజకీయాలు అధికారం, పదవులు చుట్టూ ప్రదిక్షణ చేస్తున్నట్లుగానే కనిపిస్తుంది. రాజకీయాలలో డబ్బు, కులం, మతం ప్రవేశంతో రాజకీయాల ప్రధాన లక్ష్యాలు దెబ్బతిన్నట్లుగానే కనిపిస్తుంది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌కి జరిగిన ఎన్నికల అనంతర మేయర్ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికలలో జరిగిన పరిణామాలు జుగుప్సాకరంగా కనిపించాయి. మూడు కార్పొరేషన్లుగా ఉన్న ఢిల్లీ ఒకే కార్పొరేషన్‌గా (ఎంసిడి) మారిన తరువాత జరిగిన ఎన్నికలలో 15 సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ ఏలుబడిలో ఉన్న కార్పొరేషన్‌లో ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ కార్పొరేషన్ ఎన్నికలలో కూడా జయకేతనం ఎగరవేసింది. మొత్తం 247 కార్పొరేషన్ డివిజన్‌లు ఉన్న ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో 134 డివిజన్‌లలో ఆమ్ ఆద్మీ పార్టీ 104 డివిజన్‌లలో భారతీయ జనతాపార్టీ 9 డివిజన్‌లలో కాంగ్రెస్ పార్టీలు గెలుపొందాయి. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవడానికి కావలసిన మెజార్టీని ఆమ్ ఆద్మీ పార్టీ సాధించినా నామినేటెడ్ సభ్యులు ఎక్స్ అఫిషియో సభ్యుల బలంతో ఎలాగైనా మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని భారతీయ జనతాపార్టీ ప్రయత్నించడంతో అసలు వివాదం మొదలైంది. అనేక పర్యాయాలు మేయర్ ఎన్నిక వాయిదా పడిన దరిమిలా ఆప్ సుప్రీంకోర్టుకి వెళ్లటం, నామినేటెడ్ సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనరాదనే తీర్పుతో ఎట్టకేలకి ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన షెల్లీ ఒబెరాయ్ మేయర్‌గా ఎన్నికైనారు. కానీ స్టాండింగ్ కమిటీల ఎన్నికల సమయంలో కూడా ఆమ్‌ఆద్మీ పార్టీ బిజెపి పార్టీలకు చెందిన కార్పొరేటర్ల మధ్య జరిగిన ఘర్షణ ప్రజాస్వామ్య విలువలను దిగజార్చే విధంగానే ఉన్నాయి. 15 సంవత్సరాలుగా ఢిల్లీ కార్పొరేషన్‌లో అధికారంలో ఉన్న భారతీయ జనతా



పార్టీ, మూడు పర్యాయాలు ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీలు ఢిల్లీ ప్రజలు ఎదుర్కొంటున్న కాలుష్య మురికి వాడలలో ఉన్న సమస్యలకి పరిష్కారంచూపలేని పార్టీలు భవిష్యత్తులో ఇదే విధమైన ఘర్షణాత్మకమైన వైఖరితో ప్రజలకు ఏవిధంగా మేలు చేస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెండు పార్టీలు ఢిల్లీ మేయర్ పీఠాన్ని చేజిక్కించుకోడానికి వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదే. ఢిల్లీ కార్పొరేషన్ మేయర్ పీఠం కోసం మెజార్టీ లేకపోయినా భారతీయ జనతాపార్టీ వ్యవహరించిన తీరు గతంలో చండీఘర్ కార్పొరేషన్‌కి జరిగిన ఎన్నికలలో కూడా ఆమ్ ఆద్మీ పార్టీకి మెజార్టీ వచ్చినా మేయర్ పీఠాన్ని బిజెపి చేజిక్కించుకున్న తీరు కర్ణాటక, మధ్యప్రదేశ్‌లో, గోవా మహారాష్ట్రలలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చిన తీరు చూస్తుంటే దేశం కోసం ధర్మం కోసం అని చెబుతున్న భారతీయజనతాపార్టీ కూడా నిబంధనలను అడ్డం పెట్టుకుని రాజకీయ అధికారం కోసం అడ్డదారులు తొక్కుతుందనే అభిప్రాయం కలగకమానదు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఆర్టికల్ 356ని ఉపయోగించి రాష్ట్రాలలో రాష్ట్రపతి పాలన పెట్టిన విధంగానే ఇప్పుడు భారతీయ జనతాపార్టీ కూడా గవర్నర్లను అడ్డం పెట్టుకుని ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఇబ్బంది పెడుతున్న తీరు ఆహ్వానించదగిన పరిణామం కాదు. లోక్‌పాల్ బిల్లు కోసం రాజకీయాలలో అవినీతి నిర్మూలన కోసం పాలనలో పారదర్శకత కోసం అన్నాహజారేతో కలిసి పోరాడిన కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ పెట్టి ఢిల్లీ, పంజాబ్‌లలో అధికారంలోకి వచ్చిన తరువాత ఆప్ ప్రభుత్వాలపై మంత్రులపై, ఎమ్మెల్యేలపై వస్తున్న అవినీతి ఆరోపణలు స్వయంగా ఆప్‌లో కీలక నేతలైన కేజ్రీవాల్ మనిష్ సిసోడియాలపై ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో ప్రమేయం ఉందనే ఆరోపణలు రావడంతోపాటు మనీష్ సిసోడియా అరెస్టుతో ఆప్ కూడా ఆతాను ముక్కే అని ప్రజలు విశ్వసించే అవకాశం లేకపోలేదు. గతంలో కాంగ్రెస్ అవలంబించిన తిరోగమన రాజకీయాలని అటుఇటుగా ఇప్పుడు భారతీయజనతాపార్టీ అనుసరిస్తుందనే చెప్పాలి. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలు అధికార పార్టీలు ప్రతిపక్ష పార్టీలు అనే తరతమ బేధం లేకుండా అధికారంకోసం సిద్ధాంతాలను ప్రజలను పక్కనపెట్టి చేస్తున్న రాజకీయాలు జుగుప్సాకరంగా మారుతున్నాయనే భావన ఏర్పడింది. సెల్ కంపెనీల ఏర్పాటు అకౌంటింగ్‌లో మోసాలద్వారా భారతదేశానికి చెందిన కార్పొరేట్‌వ్యాపార దిగ్గజం అదాని ప్రపంచ కుబేరుల జాబితాలో మూడవ స్థానానికి చేరడానికి ప్రభుత్వ పెద్దలు సహకరించారని హిండన్‌బర్గ్ లాంటి సంస్థలు చేసిన ఆరోపణలకి బాధ్యతగా దేశ ప్రధాని కనీసం సమాధానం చెప్పడానికి కూడా ఇష్టపడడం లేదంటే రాజకీయాలు ప్రభుత్వాలు, పాలకులు ప్రజలకు జవాబుదారీగా ఉండనవసరం లేదు అనే భావనతో ఉన్నారనే అభిప్రాయం కలగక మానదు. రాజకీయాలు పాలన ప్రజల కేంద్రంగా జరగాలి కానీ దేశంలో రాష్ట్రాలలో రాజకీయ పార్టీలు అధికారం ఎలాగైనా సంపాదించాలనే రాజకీయ వ్యూహాలతో ముందుకెళుతున్నాయి అనేది వాస్తవం. రాజకీయాలు, నాయకులు మారాలి. నీతివంతమైన పాలన రావాలి అని ప్రజలు మాట్లాడుకోవడం ద్వారానో ఎదురు చూడటం ద్వారానో మార్పు రాదు. కాబట్టి ప్రజలు కోరుకునే మార్పు కోసం ప్రజలు చైతన్యంతో వివేకంతో వ్యవహరించినప్పుడే నాయకులు పార్టీలు అధికారం కోసం కాకుండా ప్రజల కోసం పనిచేసే రోజులు వస్తాయి. 75 సంవత్సరాల స్వతంత్ర భారతావనిలో ప్రజలు ఓడి పార్టీలు గెలిచిన రాజకీయాలను చూస్తున్నాం. కానీ ప్రజల కోసం పనిచేసే పార్టీలు నాయకులు వచ్చినప్పుడే పేదవాడికి సహాయం, న్యాయం దొరికి సామాజిక న్యాయంతో కూడిన నవభారత నిర్మాణం జరిగేరోజు కోసం ఎదురుచూద్దాం. ●

# యుద్ధం ఆపే శక్తి భారత్‌కే ఉంది!


కనుమ ఎల్లారెడ్డి

రష్యా, ఉక్రెయిన్ యుద్ధానికి యేడాది పూర్తి అయిన తరుణంలో ముగింపునకు మార్గం ఏదీ కనపడలేదు. అసలు ఎవరిది పై చేయి అనేది కూడా స్పష్టం కావడం లేదు. ఉక్రెయిన్ ఎంత దెబ్బ తినిందో, రష్యా కూడా సుమారుగానే దెబ్బ తినింది. పట్టుదల, పట్టింపులు రెండు దేశాలు విడనాడటం లేదు. సై అంటే సై అనే ధోరణిలో ఉన్నాయి. ఈ దిశలో యుద్ధం ఆపాలనే శాంతి సంస్థ ఐక్యరాజ్యసమితి ఏ నిర్ణయం తీసుకోవడం లేదు. అగ్రరాజ్యం అమెరికా, ఉక్రెయిన్ పక్షం ఉన్నట్లు మొన్న బైడెన్ పర్యటనతో పూర్తిగా అర్థమయింది. దీనితో ఉక్రెయిన్‌కు కొత్త ఊపువచ్చినట్లు అయింది. భారత్ ఎప్పుడూ శాంతి కోరుకుంటుంది. అయితే ఏ దేశ అంతరంగిక వ్యవహారాలలో తలదూర్చదు అనే విషయం అందరికి తెలిసిందే. ఇక్కడ భారత్ సంధించిన ప్రశ్న ఏంటంటే రెండు దేశాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం ఎవరి దగ్గర ఉంది అనే ప్రశ్నకు ఏ దేశం కూడా స్పష్టమైన సమాధానంఇవ్వడం లేదు. ఉక్రెయిన్ శాంతి ముసాయిదాకు భారత్ దూరంగా ఉంది. ఎందుకనిప్రశ్నిస్తే రష్యాతో ఏళ్ల తరబడి ఉన్న స్నేహమే తప్పా ఇంకేమి లేదు. భారత్ అటు రష్యాకు కానీ, ఇటు ఉక్రెయిన్‌కు కానీ నచ్చజెప్పే స్థితిలో లేదు. అయితే భారత్‌ది శాంతిపక్షమే తప్పా ఏ దేశాలకు కొమ్ముకాయదు. రష్యాతో మాకు స్నేహమే తప్పా వైరుధ్యం లేదు అనే మిషతో భారత్ ఉంది. జనరల్ అసెంబ్లీలో ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన శాంతి ప్రణాళికకు భారత్ సహకరించలేదు. శాంతి ప్రణాళికపై జరిగిన ఓటింగ్‌లో భారత్‌తో సహా ముప్పై రెండు దేశాలు దూరంగా ఉన్నాయి. ఉక్రెయిన్‌కు అనుకూలంగా మెజారిటీ ఓట్లు వచ్చినా భారత్ సహకరిస్తేనే యుద్ధం ఆగుతుంది. యుద్ధం ఆపే శక్తి భారత్‌కు మాత్రమే ఉంది. రష్యాకు, భారత్ కాస్త తీవ్రంగా, సుతిమెత్తగా చెబితే యుద్ధం ఆగుతుంది. శాంతి చర్చలు ఫలిస్తాయి. అయితే రష్యాకు చెప్పే స్థితిలో భారత్ లేదు. రెండు దేశాలమధ్య స్నేహసూత్రం బలంగాఉంది. అటుమాస్కో, కీవ్ రెండింటికి సమదూరం భారత్ పాటిస్తూ స్వతంత్ర వైఖరి అనుసరిస్తోంది. అందుకే అమెరికా కూడా భారత్‌ను ఏమి ప్రశ్నించలేని స్థితి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కి భారత్‌లో పర్యటిస్తే యుద్ధం ముగింపుకు ఓ ప్రణాళిక ఏర్పడవచ్చు. అదే దిశలో రష్యా అధినేత పుతిన్ కూడా భారత్‌కు వస్తే యుద్ధ నివారణకు మార్గం ఏర్పడుతుంది. ఇక్కడ భారత్ తెలివిగా వ్యవహరించితే రెండుదేశాలను ఒప్పించవచ్చు. అలా ఒప్పించేశక్తి భారత్‌కే ఉంది. భారత్‌ది ఎప్పటికీ శాంతి పక్షమే అని రెండు దేశాలు తెలుసుకుని, భారత్ నెరిపే శాంతిదౌత్యం రెండు దేశాలు అంగీకరించాలి. ఒకవేళ ఆయా దేశాధినేతలు భారత్‌కు రాకపోవడానికి సుముఖత చూపకపోతే మధ్యేమార్గంగా మరో దేశాన్ని ఎన్నుకోవాలి. యుద్ధం ఆగిపోవాలని టర్కీ, ఫ్రాన్స్ ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి నెరవేరలేదు. టర్కీ ముందుకు వచ్చినా ఆ దేశంలో వచ్చిన తీవ్ర భూకంపాల సమస్యలతో సతమతమవుతోంది. ఇక ఫ్రాన్స్ దేశం ముందుకు వచ్చి భారత్‌ను ఆహ్వానిస్తే యుద్ధం ఆగిపోవడానికి వీలు ఉంటుంది. అయితే భారత్ చేసే శాంతి విధానాలు రష్యా, ఉక్రెయిన్ దేశాలు ఎంతవరకు ఆమోదిస్తారనే విషయం తెలపడం లేదు. ఈ విషయంలో రష్యాకు, భారత్ నచ్చచెప్పినా, ఉక్రెయిన్ శాంతి మార్గం అనుసరించాలి. రష్యా కూడా భారత్ శాంతి ఫార్ములాను ఆమోదించాలి. మొత్తానికి రెండు దేశాలమధ్య వైరుధ్యాలు, దాడులు పోయి శాంతి నెలకొనాలి అంటే అది భారత్‌కే సాధ్యం. కనుక భారత్ శాంతి విధానాలు రష్యా, ఉక్రెయిన్ దేశాలు ఆమోదించాలి. అప్పుడే యుద్ధం సమాప్తం కాగలదు. ●

# పరిశోధన, అభివృద్ధికి ఏదీ ప్రాధాన్యం?

ఐ.ప్రసాదరావు

సి.వి.రామన్ 'రామన్ ఎఫెక్ట్' కనుగొన్న తేదీ ఫిబ్రవరి 28నే. 1987నుంచి మనదేశంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటున్నాం. అనాదిగా భారత విద్యావ్యవస్థలో జ్ఞాన సముపార్జనతోపాటు అనేక ఆవిష్కరణలకు నాంది పలికారు. ఆర్యభట్టు, వరహామిహిరుడు, భాస్కరాచార్యులు, సుశ్రుతుడు గణిత, ఖగోళ, వైద్యశాస్త్రాల్లో అనేక కొత్త విషయాలు ఆవిష్కరణచేసి, దేశ విదేశాల్లో మనదేశ గొప్పతనాన్ని ఇతర దేశాలకు ప్రచురింపచేశారు. తదుపరి సమాజంలో ఉన్న అసమానతలపై, మూఢనమ్మకాలపై రాజారామ్ మోహన్ రాయ్, జ్యోతిరావుఫూలే, కందుకూరి వీరేశలింగంపంతులు, గురజాడ అప్పారావు, అంబేద్కర్ వంటి వారు తమతమ రచనలు, క్రియలుద్వారా ప్రపంచానికి నూతన సందేశం ఇచ్చారు. గత శతాబ్దంలో సి.వి.రామన్, జగదీష్ చంద్రబోస్, శ్రీనివాస రామానుజన్, యల్లాప్రగడ సుబ్బారావు, మదర్ థెరీసా, అమర్త్యసేన్, అబ్దుల్ కలామ్, కైలాస సత్యార్థి వంటి వారు వివిధ రంగాల్లో తమ ప్రతిభను ప్రదర్శించి దేశానికి ఖ్యాతి తెచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మనదేశంలో ఉన్న నిరక్షరాస్యత, అంధ విశ్వాసాలను నిర్మూలించడానికి విద్యతోపాటు 'సైంటిఫిక్ టెంపర్' కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సాక్షాత్తు రాజ్యాంగంలో నిర్దేశించారు. ఆ లక్ష్యాన్ని సాధించడానికి వివిధ విశ్వవిద్యాయాలు స్థాపించారు. ముఖ్యంగా శాస్త్రసాంకేతిక పరిజ్ఞానం ద్వారా నూతన ఆవిష్కరణలు చేయాలి అనే భావనతో అంతర్జాతీయ స్థాయిలో మనదేశంలో పౌరులు విజ్ఞాన సముపార్జన చేయాలనే ఉద్దేశంతో ఐఐటీలు, ఐఐఎం, వైద్యకళాశాలలు ఎయిమ్స్, అంతరిక్ష పరిశోధనా సంస్థలు, లేబరేటరీలు, గ్రంథాలయాలు, అణుశక్తి కేంద్రాలు ఏర్పాటుచేశారు. వాటిఅభివృద్ధికి, పరిశోధనలకు తగిన నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు. అందుచేతనే స్వాతంత్ర్యం వచ్చిన మూడు దశాబ్దాల కాలంలోనే అనేక ఇనుము ఉక్కు కర్మాగారాలు, భారీ నీటిపారుదల ప్రాజెక్టులు, విద్యుత్ కేంద్రాలు, వైద్యపరీక్షలు, ఆస్పత్రులు, అంతరిక్ష పరిశోధనా సంస్థలు ఏర్పాటు చేసుకోగలిగాం. ముఖ్యంగా ఇందిరాగాంధీ హయాంలోనే అణుపరీక్షలు నిర్వహించాం. స్వదేశీ పరిజ్ఞానంతో నేడు అంతరిక్షంలోకి వివిధ శాటిలైట్స్‌ను పంపగలుతున్నాం. వందేభారత్‌రైళ్లు కూడా స్వదేశీ పరిజ్ఞానంతో నడుస్తున్నాయి. ఇతర దేశాల ఉపగ్రహాలను కూడా విజయవంతంగా రోదసీలోకి పంపగలుగుతున్నాం. దీనికంతటికి కారణం ప్రభుత్వాలు, పాలకులు విద్య, వైద్యానికి ఎక్కువ నిధులకు ప్రాధాన్యత ఇచ్చుటయే. అదేవిధంగా పరిశోధనలకు, అభివృద్ధికి (ఆర్ అండ్‌డి) ఎక్కువగా నిధులు మంజూరు చేయడం జరిగింది. నేషనల్ సైన్స్ కాంగ్రెస్ సదస్సుల ద్వారా అనేక విషయాలు చర్చలు జరిపి, విజ్ఞానాన్ని సమాజానికి అందించేవారు. ముఖ్యంగా పి.ఎమ్ భార్గవ్ చేసిన కృషి మరువలేనిది. సాధారణంగా మానవ మనుగడ, అభివృద్ధి ఈ సమాజంలోని అసమానతలను ఎదుర్కొనుటద్వారా, ఏమిటి? ఎందుకు? ఎలా? అని ప్రశ్నించుకొనుట ద్వారా ప్రకృతి వైపరీత్యాలను తట్టుకుని నిలబడుట ద్వారా సాధ్యమవుతుంది అనిగ్రహించాలి. అదే సమయంలో దేశాధినేతలు రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, టెక్నాలజీ, విద్యావైద్యరంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. విశ్వవిద్యాలయాల్లో నూతన కోర్సులు, సబ్జెక్టులు ప్రవేశపెట్టారు. విజ్ఞానవంతులను, అనుభవం నైపుణ్యాలు ఉన్నవారిని యూనివర్సిటీ ఛాన్సలర్‌గా నియమించేవారు. స్వయం ప్రతిపత్తిగా విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు, యుజిసి. యన్.సి.ఈ.ఆర్.టి, సంస్థలు పనిచేసే విధానం ఉండేది. అందుచేతనే ఆ



సమయంలో అనేకమంది మేధావులు డాక్టర్లు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు దేశంలో ఉద్భవించారు. ప్రజలకు దేశానికి సేవ చేసి, పేరుప్రఖ్యాతులు పతకాలు సాధించారు. అయితే ఇటీవల కాలంలో ముఖ్యంగా 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం విద్యావ్యవస్థలో శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రమోట్ చేయడానికి బదులు, కాషాయికరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. పాఠ్యాంశాల్లో మతపరమైన అంశాలు, దేశభక్తి పేరుతో వాస్తు, సంస్కృతం వంటి అంశాలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారు. యూనివర్సిటీల్లో చదువుకున్న విద్యార్థుల్లో కూడా మత, భాషా, ఆహార పదార్థాలకు, సంబంధించిన వివిధ ఘర్షణలు చోటుచేసుకునేవిధంగా ప్రభుత్వాలు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నట్లు కనపడుతుంది. అధికార పార్టీ నాయకులకు పార్టీ సిద్ధాంత అనుచరులకు యూనివర్సిటీల్లో పెద్ద పీటవేస్తూ మతపరమైన అంశాలకు ప్రాధాన్యం ఇచ్చే విద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది. భారత రాజ్యాంగం ఆశయాలైన ప్రజాస్వామ్య లౌకిక సామ్యవాద సమాఖ్య వ్యవస్థకు తక్కువ ప్రాధాన్యత కలిగించే రీతిలో పాఠ్యాంశాలు తయారు చేస్తున్నారు. ఈ ఆధునిక కాలంలో ప్రపంచ దేశాలన్నీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు సాగుతుంటే దీనికి భిన్నంగా మనదేశంలో యన్.ఇ.పి-2020 ద్వారా భారత సమాజాన్ని తిరోగమనంవైపు పయనించేటట్లు చేయడం బాధాకరం. అన్నిటికంటే ముఖ్యంగా విద్యను కమర్షలైజేషన్, కమ్యూలైజేషన్, కార్పొరేటీకరణ చేస్తూ, ఇంకా అసమానతలను పెంచేవిద్యను అందించేందుకు కృషి చేయడం జరుగుతుంది. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత తక్కువగా ఇస్తున్నారు. బడ్జెట్లో నిధులు కేటాయింపులు అరకొరగా ఉండుట గమనార్హం. మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం లేదు. నూతన పరిశోధనలకు కనీసం రిసెర్చ్ పేపర్స్ సమర్పించే వారి సంఖ్య కూడా అతి తక్కువగా ఉండుట గమనార్హం. పేటెంట్ రైట్స్ కోసం తాపత్రయం పడేవారి సంఖ్య తక్కువగా ఉంటుంది. అందుచేతనే 'నోబెల్ బహుమతి' గ్రహీతలు మనదేశం నుంచి ఇటీవల కాలంలో ఉండుటలేదు. ఇకనైనా పాలకులు గ్రహించాలి. కొద్దిపాటి సహాయం ప్రభుత్వాలు అందిస్తే ఎంత అద్భుతమైన ఆవిష్కరణలు జరుగుతాయో. తాజాగా కరోనా వైరస్ టీకాలు భారత బయోటెక్ కంపెనీ 'కోవాక్సిన్' తయారు చేయడం ద్వారా తేటతెల్లమయింది. అంతేగాని కరోనా వైరస్ వచ్చిన సమయంలో గంగలో మునగండి, గోమూత్రం తాగండి వంటివి ప్రచారం చేయడం ద్వారా ఎంత నష్టం వాటిల్లిందో మనం అందరం ప్రత్యక్షంగా చూశాం. ఇటువంటి మూఢనమ్మకాలను ప్రచారం చేయడం పాలకులకు, ప్రజాప్రతినిధులకు తగని పని. పాలకులు ప్రభుత్వాలు పౌరులను వివేచనా పౌరులుగా తీర్చిదిద్దాలి. మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలపై సైన్స్ ఆధారంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో ఎదుర్కొనే విధంగా ప్రోత్సహించాలి. యూనివర్సిటీల్లో ఆధునిక కాలంలో దేశ ప్రజలకు అదే సమయంలో అంతర్జాతీయస్థాయిలో భారతీయులు విజ్ఞానంతో జీవించేవిధంగా నూతన కోర్సులు సబ్జెక్టులు ప్రవేశపెట్టాలి. రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్‌కు ప్రాధాన్యత ఎక్కువగా ఇవ్వాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు డబ్బులు సంపాదించే చదువులకే ప్రాధాన్యత ఇచ్చే స్థితినుంచి బయటపడాలి. సమాజానికి, దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా, రిసెర్చ్ చదువులను ప్రోత్సహించాలి. మత మూఢవిశ్వాసాలను, ఆచారాలను విడిచిపెట్టడం నేర్పాలి. అందరూ సమానమే అనే భావన అందరిలో రావాలి. కుల, మత, జాతి లింగబేధం లేకుండా అందరూ కలిసిఉండే తత్వాన్ని ప్రోత్సహించాలి. దీనికి కారణమయ్యే విద్యను అందరికీ అందుబాటులోకి తేవాలి. చదువుకున్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా, నైపుణ్యాలుండే విద్య అందించాలి. సృజనాత్మక ఆలోచనలు చేయడం ద్వారా భవిష్యత్తు తరాలకు అవసరమయ్యే ఆవిష్కరణలు చేయడానికి వీలుగా నేటి విద్యార్థులకు రిసెర్చ్ అండ్ డెవలప్మెంట్, టెక్నాలజీ విద్యకు, సామాజిక శాస్త్రాలకు, వైద్యవిద్యకు అధికప్రాధాన్యత ఇవ్వాలి. విద్య, వైద్య రంగాలకు ఏప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తారో, ఆ దేశాలు అన్ని ప్రపంచంలో అన్నింటా ముందంజలో ఉంటాయి అని నేటి పాలకులు గ్రహించుటయే ఈ జాతీయ సైన్స్‌దినోత్సవం పరమార్థం. ప్రపంచ మానవ శ్రేయస్సుకోసమే సైన్స్' అనే థీమ్‌తో ఈ సంవత్సరం మనదేశంలో జరుపుకుంటున్న జాతీయ సైన్స్ దినోత్సవం ఆశయం నెరవేరుతుంది. ●

## జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా ఖుష్బూ



**చెన్నై,ఫిబ్రవరి 27:** బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలైన ఖుష్బూ సుందర్‌ను జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించారు. ఖుష్బూకు బిజెపి తమి ళనాడు అధ్యక్షుడు కె.అన్నామలై అభినందనలు తెలిపారు. మహిళా హక్కుల కోసం అలుపెరగక పోరాడుతున్నందుకే ఆమెకు గౌరవం దక్కిందన్నారు. తన నియామకం పట్ల ప్రధాని మోడీకి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో పెద్దబాధ్యత అప్పజెప్పారన్నారు. దక్షిణాదిలో నటిగా పేరు తెచ్చు కున్న ఖుష్బూ తమిళంలో వందకుపైగా సినిమాల్లో నటించారు. రాజకీయాల పట్ల ఆసక్తితో 2010లో ఆమె డిఎంకెలో చేరారు. నాలుగేళ్ల తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2020 వరకూ ఆ పార్టీకి జాతీయ అధికార ప్రతినిధిగా ఉన్నారు. ఆ తర్వాత బిజెపిలో చేరారు.2021 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి తరఫున థౌజెండ్ లైట్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి డిఎంకె అభ్యర్థి చేతిలో ఓడిపోయారు.

## పెళ్లయిన 3 రోజులకే గుండెపోటుతో వరుడు మృతి



**చెన్నై, ఫిబ్రవరి 27:** గుండెపోటుతో నవ వరుడు మృతి చెందిన ఘటన తమిళనాడులోని ఈరోడ్‌లో జరిగింది. నసియానూర్ కన్నవేలం పాళయానికి చెందిన ప్రకాశ్ (36)ఈనెల 23న వివాహం చేసుకున్నారు. శనివారం అత్తగారింటికివెళ్లారు. అక్కడ మాంసాహారం తీసుకు న్నారు. ఆ తర్వాత తన భార్యతో కలిసి తన ఇంటికి వెళ్లారు. రాత్రి మరోసారి మాంసాహారం తీసుకున్నారు. ఆ తర్వాత నిద్రపోయారు.ఆదివారం తెల్లవారు జామున 2గంటల సమయంలో తన వొళ్లంతా దురదగా ఉన్నదన్నారు. ఆ తర్వాత కాసేపటికే గుండెపోటు వచ్చింది. కుటుంబసభ్యులు హుటాహుటిన పెరుందురై ప్రభుత్వ వైద్యకళాశాల ఆస్పత్రికి తీసుకెళ్లారు.పరీక్షించిన వైద్యులు అప్పటికే ప్రకాశ్‌మృతి చెందినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కాంజికోవిల్ పోలీ సులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 184, మృతి జీరో
### దేశంలో మొత్తం బాధితులు 4,46,86,202

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 184 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,86,202కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,53,203 మంది కోలుకోగా 2229మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,770కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,37,583కి చేరగా,79,88,985 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనాపాజిటివ్ కేసుల సంఖ్య 68,30,673కి చేరింది. అందులో 67,57,795మంది కోలుకున్నారు.71,586మంది మరణించారు. కర్నాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,73,726చేరింది.అందులో 40,33,133మంది కోలుకున్నారు.40,311మంది మరణించారు. తమిళనాడు లో కరోనాబాధితుల సంఖ్య35,94,856కి చేరింది. అందులో 35,56,723 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ఇడి దాడులు కాంగ్రెస్ నేతలపై కాదు చత్తీస్‌గఢ్ ప్రజలపై
### మా ప్రభుత్వం కల్పిస్తున్న ప్రయోజనాలు తెలియకుండా చేయడానికే: కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ



**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 27:** చత్తీస్‌గఢ్‌లో ప్లీనరీ సమావేశాలకు కొన్ని రోజుల ముందు తమ పార్టీ నేతల ఇళ్లు, కార్యాలయాలపై ఇడి సోదాలు నిర్వహించడంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకాగాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అది కేవలం పార్టీ నేతలపై మాత్రమే కాదు, చత్తీస్‌గఢ్ ప్రజలపై దాడి అని ఆమె అభివర్ణించారు. ఈ యేడాది చివరన జరగనున్న చత్తీస్‌గఢ్ అసెంబ్లీ ఎన్నికల్ని ప్రభావితం చేసే లక్ష్యంతో దర్యాప్తు సంస్థల్ని కేంద్రంలోని బిజెపి ఉపయోగించుకుంటోందని ప్రియాంక విమర్శించారు. కాంగ్రెస్ 85వ ప్లీనరీ సమావేశాల ముగింపు అనంతరం నయారాయ్‌పూర్‌లో నిర్వహించిన బహిరం గసభలో ఆమె ప్రసంగించారు. చత్తీస్‌గఢ్‌లో అక్రమంగా బొగ్గు తవ్వకాలు జరిపారని, మనీ లాండరింగ్‌కు పాల్పడ్డారన్న ఆరోపణలతో పలువురు కాంగ్రెస్ నేతల ఇళ్లు, కార్యాలయాలపై ఇడి సోదాలు చేసిన విషయం తెలిసిందే. చత్తీస్‌గఢ్ ప్రజల హక్కులను కాపాడ్తూ మంచి పరిపాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దెబ్బ తీయాలన్న లక్ష్యంతోనే ఇడితో సోదాలు చేయించారని ప్రియాంక ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పలు పథకాల వల్ల చత్తీస్‌గఢ్ ప్రజలు పొందుతున్న లబ్ధి గురించి దేశంలోని మిగతా ప్రాంతాలకు తెలియకుండా చేయాలనే ఉద్దేశంతోనే ఇడితో దాడులు చేయించారని ప్రియాంక ఆరోపించారు. ప్రధాని మోడీకి గౌతమ్ అదానీకి ఉన్న సాన్నిహి త్యంపైనా ఆమె విమర్శలు గుప్పించారు. హిండెన్‌బర్గ్ నివేదిక అనంతరం అదానీ కంపెనీల షేర్లు ఎలా పడిపోయిందీ ఆమె గుర్తు చేశారు. ఈ దేశంలోని రైతులు రోజుకు రూ.27 మాత్రమే సంపాదిస్తుండగా, ప్రధాని స్నేహి తుడు(అదానీ) రోజుకు రూ.1600 కోట్లు సంపాదిస్తున్నారని ప్రియాంక అన్నారు. యువకులు ఉద్యోగాలు లేక బాధలు పడుతుండగా..అదానీకి మాత్రం ఈ దేశంలోని విమానాశ్రయాలు, నౌకాశ్రయాలు, రేల్వేలను అప్పగించారని ఆమె ఆరోపించారు. సబ్ కా సాత్, సబ్‌కా వికాస్ అన్న నినాదమిచ్చిన మోడీ ప్రభు త్వంలో మిత్ర కాసాత్, మిత్ర కా వికాస్'ను అమలు చేసిందని ఆమె విమర్శించారు.

## విద్యకు దూరం చేసేందుకే బాలికలపై విషప్రయోగం!



**టెహ్రాన్, ఫిబ్రవరి 27:** హిజాబ్ వ్యతిరేక ఆందోళనలు ఇరాన్‌ను కుదిపేశాయి. ఈ సమయంలో ఓ దారుణ విషయం వెలుగులోకి వచ్చింది. బాలికలను విద్యకు దూరం చేసేందుకు వారి ప్రాణాలను బలితీసుకునే కుట్రలు జరి గాయని తెలిసింది. వారిపై విషప్ర యోగం చేసినట్లు ఇరాన్ మంత్రి ఒకరు వెల్లడించారు. ఆయన్ను ఉటం కిస్తూ ఓ కథనం వెలువడింది. గత యేడాది నవంబర్ నుంచి ఖోమ్, దక్షిణ టెహ్రాన్‌లో వందల మంది విద్యార్థినులకు శ్వాసకోశం విషపూరి తమైనట్లు వైద్యులు గుర్తించారు. దీనిపై తాజాగా ఇరాన్ మంత్రి యునెస్ పనీహి స్పందించారు. ఈ విష ప్రయోగం కావాలనే జరిగినట్లు మంత్రి వ్యాఖ్యానించారు. ఇదంతా బాలికల పాఠశాలలను మూసివేసి, వారిని విద్యకు దూరం చేసేందుకే అని వెల్లడించారు. దీని వెనక ఎవరున్నారు? అనే విషయాలను మాత్రం ఆయన పేర్కొనలేదు. అలాగే ఇంతవరకు ఎలాంటి అరెస్టు చోటు చేసుకోలేదు. ఈ విషప్రయోగ ఘటనపై ఫిబ్రవరి 14న బాధితుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగగా, దీనికి గల కారణాలను గుర్తిస్తున్నామని ప్రభుత్వం స్పందించింది. గతేడాది సెప్టెంబరులో మాసా అమీని అనే యువతి మృతితో ఇరాన్‌లో ఆందోళనలు మొదలైన విషయం విదితమే. ఆమె హిజాబ్‌ను సరిగా ధరించలేదన్న అభియోగంపై అక్కడి నైతిక విభాగం పోలీసులు అరెస్టు చేయగా, వారి కస్టడీలో తీవ్రంగా గాయపడి మరణించినట్లు ఆరోపణలుఉన్నాయి. దీంతో దేశవ్యాప్తంగా నిరసనలు పెల్లుబికాయి. ఈ క్రమంలోనే విషప్రయోగం ఘటన వెలుగులోకి వచ్చింది.

# సుపరిపాలనతోనే క్షేత్రస్థాయికి బడ్జెట్ ఫలాలు

### వెబినార్‌లో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** సుపరిపాలనతోనే లక్ష్యసాధనలో చివరి మైలురాయివరకూ చేరుకోగలుగుతామని, అవినీతి ఆశ్రిత పక్షపాతానికి తావు అనేది ఉండదని ఎలాంటి వివ క్షకు తావులేని పరిపాలన సాగాలంటే సుపరిపాలనతో ముందుకు సాగాలని ప్రధానిమోడీ పేర్కొన్నారు. వెను కబడిన వర్గాలకు అందిస్తున్న సంక్షేమపథకాలను వివ రించిన మోడీ పాస్మాండా ముస్లింలలో కూడా వెనక బాటుతనం కొనసాగుతోందని ఆందోళన వ్యక్తం చేసారు. చివరి మైలుకు చేరుకోవడం అన్న అంశంపై బడ్జెట్ అనం తర వెబ్‌నార్‌లో మోడీ ప్రసంగించారు. మోడీ మాట్లా డుతూ గిరిజనుల్లో అత్యంత వెనుకబడిన వారికోసం తమప్రభుత్వం ప్రత్యేక మిషన్ ప్రారంభిస్తోందని ప్రధాని చెప్పారు. దేశంలోని 200 జిల్లాల్లోని 22వేల గ్రామా లకుపైగా ఉన్న గిరిజనులకు సత్వరమే సంక్షేమపథకా లను అందించాలన్నది తమ ప్రధాన కర్తవ్యమని, మైనార్టీల్లో ముఖ్యంగా ముస్లింలలో పాస్మాండ ముస్లింలు అత్యంత వెనుకబాటు తనంతో సతమతం అవుతు న్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఇప్పటికీ ఈ పాస్మాండ ముస్లిం వర్గం ఎంతో వెనుకబడి ఉందన్నారు. అభివృద్ధికి సొమ్ములతోపాటు రాజకీయ సంకల్పం కూడా అనివార్యం అవుతుందని, గిరిజన వర్గాల అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉం దన్నారు. సుపరిపాలనపై ఎంత ఎక్కువప్రాధాన్యత నిస్తామో చివరిమైలును చేరుకోవాలనే మన లక్ష్యం కూడా అప్పుడే సులభంగా సాధ్యమవుతుందని అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో గిరిజన గ్రామీణప్రాంతాలకు బడ్జెట్‌ఫలాలను తీసుకెళ్లే లక్ష్యంతోనే కొత్త బడ్జెట్‌ను రూపొందించినటున లమోడీ చెప్పారు. బడ్జెట్ అనంతర మేధోమథనం కూడా ఎంతోప్రాధాన్యతతో కూడుకున్నదని, పన్ను చెల్లిం పుదారులు ప్రతి పైసా కూడా సక్రమంగా వినియోగిం చేందుకు సానుకూలం అవుతుందని అన్నారు. గిరిజన సమాజంలో అత్యంత అణగారిన వారికి ప్రత్యేక మిషన్ గా సౌకర్యాలు అందించేందుకు మొత్తం ఒక జాతీయ విధానం అవసరమని మోడీ పేర్కొన్నారు. ఇందులో



భాగంగానే ప్రభావశీల జిల్లాల అభివృద్ధి కార్యక్రమం అమలుకు వచ్చిందన్నారు. కేంద్ర బడ్జెట్ 2023లో ప్రకటించిన కార్యక్రమాలు సమర్థవంతంగా అమలుకోసం ఆలోచనలు, సూచనలు కోరేందుకు ప్రభుత్వం నిర్వహించిన 12బడ్జెట్ అనంతర వెబినార్ సిరీస్‌లో సోమవారం మోడీ నాలుగోసారి ప్రసంగించారు. మిషన్ ఇంద్రధనుష్, కోవిడ్ మహమ్మారిలో రోగ నిరోధకత, వ్యాక్సిన్ కవరేజిలో కొత్త విధానాలను మోడీ ఈసందర్భంగా ప్రస్తావించారు. దేశంలోని ప్రతి పౌరుడికి ప్రాథమిక వసతులు అందించేలక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. వివక్ష, బంధుప్రీతి, అవినీతికి ఆస్కారం లేనేలేదన్నారు. అమృత్‌సరోవర్స్ పనులు 60వేలకుపైగా ప్రారంభించామని, వీటిలో ఇప్పటికే 30వేలకుపైగా నిర్మించామన్నారు. గ్రామీణప్రాంతాల్లో తాగునీటిని అందుబాటులోకి తెచ్చేందుకు జల్‌జీవన్‌మిషన్‌కు వేలకోట్లరూపాయలుకేటాయించామన్నారు. 2019వరకూ మూడుకోట్లఇళ్లకు మాత్రమే పైపులద్వారా మంచినీటిని అందిస్తే ఇపుడు 11కోట్లు దాటిందన్నారు. ఈ పథకా లవల్ల సుదూర ప్రాంతాల్లో నివసిస్తున్న భారతీయుల జీవనప్రమాణాలను మరింత మెరుగుపరుస్తున్నా యన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో పేదల ఇళ్లకోసం 80వేల కోట్లు కేటాయించామనారు. సికిల్‌సెల్ వ్యాధిని పూర్తిగా దూరంచేసేందుకు ఈ బడ్జెట్‌లో లక్ష్యాలను నిర్దేశించామన్నారు.

## తపస్య యాత్రపై పార్టీకేడర్‌లో జోష్
### హైకమాండ్ ఆదేశిస్తే పాల్గొనేందుకు సిద్ధం అన్న కేడర్



**నవరాయ్‌పూర్,ఫిబ్రవరి 27:** భారత్‌జోడోయాత్రను విజ యంతంగా పూర్తిచేసిన రాహుల్‌గాంధీ ఈసారి తూర్పు నుంచి పశ్చిమం వైపునకు యాత్ర నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లోని పసీఘాట్ నుంచి గుజరాత్‌లోని పోర్‌బందర్‌వరకూ నిర్వహిం చనున్న ఈ యాత్రక తపస్య అని కూడా పేరుపెట్టారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలుప్రణాళికలను నిర్వహణ ఏర్పాట్లను హైకమాండ్ పర్యవేక్షిస్తుంటే కాం గ్రెస్ కేడర్ కూడా అత్యుత్సాహంతో ఉంది. తమతమ బ్యాగేజిని ప్యాక్ చేసుకుని ఎప్పుడంటే అప్పుడు బయ లు దేరేందుకు సిద్ధం అవుతున్నారు. ఇటీవల ముగిసిన ప్లీనరీ సమావేశాల్లోతపస్యను ముందుకు తీసుకెళ్లేందుకు వీలుగా ప్రణాళికలు రూపొందించాలని కూడా రాహుల్ గాంధీ ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను కోరారు. ఇటీవలే భారత్‌జోడోయాత్రను పూర్తిచేసిన భారత్ యాత్రీస్ మొత్తం అందరూ తపస్య కు కూడా సిద్ధంగా ఉన్నారని, పార్టీ ఆదేశాలు వెలువడిన వెంటనే ప్రారం భిస్తామని ఎఐసిసి ప్రతినిది వైభవ్ వాలియా తెలిపారు. రాహుల్‌తోపాటు ఆయన ఇటీవల ముగిసిన భారత్‌జోడో యాత్ర ఆసాంతం పాల్గొన్నారు. రెండోదశ యాత్రక ుసైతం జోడోయాత్రీకులు ఉత్సాహంతో ఉన్నారని ఆయన తెలిపారు. మణిపూర్‌కు చెందిన లిన్‌కిమ్ హావ్‌కిప్ షింగ్నెస్యూయై అనే మహిళ ఈశాన్యప్రాంతం నుంచి భారత్‌జోడో యాత్రలో పాల్గొంది. ఈశాన్య ప్రాంతంలో రాహుల్‌గాంధీ పట్ల ఎంతో అభిమానం ఉం దని, వారంతా కూడా ఇపుడు తపస్యలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. వారంతా తాముకూడా యా త్రలో పాల్గొంటామని, ఎలా చేయాలని అడుగుతున్నా రని మరో యాత్రకు ఈశాన్యప్రాంతంలో విశేష స్పందన లభిస్తోందని ఆమె తెలిపారు. కాంగ్రెస్ సహచరులు ఆమెను కిమ్ అని పిలుచుకుంటారు. ఈశాన్యంనుంచి ప్రారంభించే యాత్రలో తానుసైతం పాల్గొంటానని, గుజరాత్‌వరకూ కొనసాగిస్తానని అన్నారు. భారత్‌జోడో యాత్రకు స్వల్పంగా భిన్నంగా ఉంటుందని తెలిపారు. రెండోసారి నిర్వహించనున్న ఈ యాత్రలో గుజరాత్, బీహార్, పశ్చిమబెంగాల్, ఈశాన్యరాష్ట్రాలు ఉంటాయని హైకమాండ్‌ప్రకటించింది. ఈ యాత్రపూర్తిచేస్తే దేశం మొత్తం కవర్‌చేసినట్లవుతుందని సీనియర్లు చెపుతు న్నారు.యుపి, బీహార్, పశ్చిమబెంగాల్‌లలో ఈ యాత్ర వల్ల మంచి ప్రభావం ఉంటుందని యుపిసిసి చీఫ్ బ్రిజ్ లాల్ ఖాబ్రి తెలిపారు. తొలిసారి రాహుల్‌నిర్వహించిన జోడోయాత్రలో ఉత్తరప్రదేశ్‌లోని కొంతభాగం మాత్రమే కవర్ అయిందని, కొద్దిరోజులు మాత్రమే యుపిలో ఉన్నారని ఆయన అసంతృప్తి వ్యక్తంచేసారు. భారత్ జోడో యాత్ర నిర్వహిస్తున విధంగానే బీహార్, అస్సాం, ఒడిశాల్లో పూర్తిస్థాయి పాదయాత్రలు కూడా నిర్వహిం చారు. కేంద్ర మాజీ మంత్రి షకీల్ అహ్మద్‌మాట్లాడుతూ ఇప్పటివరకూ కవర్‌కాని రాష్ట్రాల్లోకూడా రాహుల్ యా త్రలు నిర్వహించాలని సూచించారు. ఈ యాత్ర ద్వారా పార్టీలో ఉన్న ఐక్యత స్పష్టం అయిందని అన్నారు. కేరళ కాంగ్రెస్‌నేత మాజీ ముఖ్యమంత్రి ఊమెన్‌చాంది మా ట్లాడుతూ నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర ఎంతో మంచి ఫలితాలిచ్చిందన్నారు.గ్రామం,పట్టణం, నగరాల్లో కూడా కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారని, ఇపుడు రెండోసారి నిర్వహించనున్న తపస్య యాత్రకు సైతం ఇదే స్పందన లభిస్తోందన్నారు. భారత్‌జోడో యాత్రలోనాలుగువేల కిలోమీటర్ల యాత్రనుపూర్తి చేసారు. 12 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలితప్రాంతాల్లో పూర్తయిన ఈయాత్రలో రాహుల్ 12చోట్ల బహిరంగ సభల్లో ప్రసంగించారు. అలాగే వందకు పైగా రోడ్లపై సభలు, 13 మీడియా సమావేశాలు నిర్వహించారు. అలాగే యాత్రలో 275 ముఖాముఖి చర్చలుజరిపారు. జర్నీలో వందకుపైగా ప్రజలతో మమేకం అయి వారి సమస్యల్ని తెలుసుకున్నట్లు పార్టీప్రకటించింది.

## జెడియు వీడిన తర్వాత చిన్నపార్టీలవైపు బిజెపి ఫోకస్



**పాట్నా, ఫిబ్రవరి 27:** బీహార్ రాజకీ యాల్లో బిజెపి చురుకుదనం పెంచింది. అప్పటివరకూ మిత్రుడిగా ఉన్న బీహార్ సిఎం తన పార్టీతోసహా బిజెపితో తెగతెంపులు చేసుకుని ఆర్‌జెడి ఇతర మిత్రపక్షాలతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో ఇపుడు రాష్ట్రంలో బిజెపి చిన్నపార్టీలపై ఫోకస్ పెంచింది. పశ్చిమచంపారన్‌జి ల్లాలోని లౌరియాలో ఇటీవలే కేంద్రహోంమంత్రి అమిత్‌షా చేసిన ప్రసంగం పరికిస్తే నితీష్‌కు బిజెపి తలుపులను శాశ్వతంగా మూసివేసామని చెపుతూనే ఎలాంటి సందేహాలకు తావులేదని, అపోహలకు తావులేదని చెప్పారు. అంతేకాకుండా భావసారూప్యతకలిగిన పార్టీలతో ఎప్పటికీ స్నేహంగానే ఉంటామంటూ సంకేతాలిచ్చారు. రామ్‌విలాస్ పార్టీ ఎల్‌జెపి చీఫ్ ఎంపి చిరాగ్‌పాశ్వాన్ ఇటీవలి ఉప ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల తరపున ప్రచారంచేసారు. ఎల్జేపిలో చీఇలకలు వచ్చినతర్వాత పాశ్వాన్ తన కులస్తుల ఓటుబ్యాంకును బిజెపికోసం ప్రచారంచేసారు. ఆయన దుశాధ్‌కులానికి చెందినవారు కావడంతో నాలుగునుంచి 4.5శాతం జనాభా ఉంది. జెడియు మాజీ నేత కేంద్ర మంత్రి ఉపేంద్ర కుష్వాహ్ రాష్ట్రీయ లోక్‌జనతాదళ్ ఆర్జేఎల్‌డి పార్టీతో రానున్న సార్వత్రిక ఎన్నికలకు పొత్తులు ఏర్పాటుచేస్తోంది. కుష్వాహ్ నితీష్‌తో తెగతెపులుచేసుకున్నారు. తన రాజకీయ వారసునిగా ఆర్జేడి నేత తేజస్వియాదవ్‌నే ప్రకటించడంతో కుష్వాహ్ అహం దెబ్బతిన్నది. బీహార్ బిజెపి అధ్యక్షుడు సంజయ్‌జైస్వాల్ కూడా కుష్వాహ్‌ను ఇటీవలే కలిసి చర్చలుజరిపారు. జెడియుతో ఇటీవలే తెగతెంపులుచేసుకుని కుష్వాహ్ సొంతకుంపటి పెట్టుకున్నారు. కుష్వాహ్ కుల స్తుల ఓట్లను సాధ్యమైనంతగా రాబట్టగలమని బిజెపి భావి స్తోంది. వీరి జనాభా రాష్ట్రంలో 4.5శాతంవరకూ ఉంది. మరి కొందరు ఆర్జేడి నాయకులు కూడా డిప్యూటీ ముఖ్య మంత్రి తేజస్విప్రసాద్ యాదవ్‌ను సిఎం పోస్టుకు పదోన్నతి కల్పించాలని ఒత్తిడి పెంచుతున్నారు.దీనితో నితీష్ కుమార్ ఇపుడు ఆర్జేడితో తన సాన్నిహిత్యం మరోసారి పరిశీలన చేసుకోవాల్సి వస్తోంది. అలాగే బిజెపి వికాశీల్ ఇన్‌సాన్ పార్టీ చీఫ్ మాజీ మంత్రి ముకేష్‌సాహ్నిని కూడా రాబట్టుకునే యత్నాల్లో ఉంది. తనకు రాష్ట్రంలో మద్దతు బేస్‌ను పెంచే యత్నాల్లోనే ఈ సంప్రదింపులు ప్రారం భించింది. మల్లాహ్ కులానికి చెందిన ముఖేష్ ఎన్నికల్లో కాషాయ పార్టీకి మంచి మద్దతు కూడగట్టగలరన్న విశ్వాసంతోఉంది. వీరి జనాభా రాష్ట్రంలో మూడు శాతం వరకూ ఉంది. యుపిలో ఉన్న మల్లాహ్ లకంటే బీహార్‌లో ఉన్న మల్లాహ్‌లు ఆర్థికంగా ఎంతో బలపడినవారు. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల ఓటుబ్యాంకులో వీరు కీలకంగా పనిచేస్తారు. ఐదుశాతం జనా భాను తమవైపు తీసుకురాగలరని బిజెపి అంచనాలువేస్తోంది. అలాగే హిందూస్థానీ ఆవామి మోర్చాచీఫ్ జితన్‌రామ్‌మాంజిని కూడా తమవైపు నకు లాక్కుంటోంది. ఇటీవలేపూ ర్నియాలో జరిగిన బహిరంగసభలో సిఎంనితీష్‌కుమార్ మాంఝిని బిజెపి వలలో పడవద్దంటూ సూచించారు. అయితే మాంజి నితీష్ నాయకత్వంపైనే ధీమా వ్యక్తంచేసారు.మేం నితీష్‌తోనే కొనసాగుతామని, గయాలో నిర్వ హించిన గరీబ్‌చేతన ర్యాలీలో ప్రకటించారు.మొత్తంగా చూస్తే బీహార్‌లో రానున్న సార్వత్రిక ఎన్నికలకోసం బిజెపి ఇప్పటినుంచే తన వ్యూహాలను సిద్ధంచేస్తున్నట్లు తెలుస్తోంది.

## బోరుబావిలో పడిన మూడేళ్ల చిన్నారి..మూడు గంటల్లోనే సురక్షితంగా బయటకు




**భోపాల్, ఫిబ్రవరి 27:** ఆడుకుంటూ వెళ్లి బోరుబావిలో పడిన మూడేళ్ల చిన్నారిని మూడు గంటల్లోనే సురక్షితంగా బయటకు తీశారు సహాయక సిబ్బంది. యుద్ధప్రాతిపదికన రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టి చిన్నారి ప్రాణాలు కాపాడారు. మధ్యప్రదేశ్ ఛతర్‌పూర్ జిల్లా లాల్‌గౌన్ పాలి గ్రామంలో ఈ ఘటన జరిగింది. మధ్యప్రదేశ్ సిఎం శిరాజ్ సింగ్ చౌహాన్ ఈ విషయాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. నాన్సీ అనే చిన్నారిని బోరుబావి నుంచి సురక్షితంగా బయటకు తీసి చెకప్ నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. కాగా నాన్సీ బోరుబావిలో సుమారు 30 అడుగుల లోతులో చిక్కుకుందని అధికారులు పేర్కొన్నారు. వివిధ రకాల పరికరాలు, జెసిబిలు ఉపయోగించి పాపను కాపాడినట్లు వివరించారు. గతేడాది జూన్‌లో కూడా ఈ జిల్లాలో ఇలాంటి ఘటనే జరిగింది. ఐదేళ్ల బాలుడు పొలంలో ఆడుకుంటూ వెళ్లి బోరుబావిలో పడిపోయాడు. సహాయక సిబ్బంది 8 గంటలు శ్రమించి అతడ్ని సురక్షితంగా కాపాడారు.

## అగ్నిపథ్‌ను సమర్థించిన హైకోర్టు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** కేంద్రం తీసుకువచ్చిన అగ్నిపథ్ స్కీమ్‌పై ఢిల్లీ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అగ్నిపథ్ పథకాన్ని హైకోర్టు సమర్థిం చింది. ఈ క్రమంలో అగ్నిపథ్‌ను సవాల్ చేస్తూ వేసిన అన్ని పిటిషన్లను కోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా అగ్నిపథ్ స్కీమ్‌ను ఆపేందుకు ఎలాంటి కారణాలు లేవని ప్రధాన న్యాయమూర్తి సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సుబ్రమణియం ప్రసాద్‌లతో కూడిన ధర్మసనం స్పష్టం చేసింది. ఈ పథకం జాతీయ భద్రత ప్రాతిపదిక కేంద్రం తీసుకున్న విధానమని హైకోర్టు పేర్కొంది. అయితే 2019 అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్‌ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ధర్మాసనం సోమవారం విచారణ చేపట్టింది.న ఈ క్రమంలో వాదనలఅనంతరం, హైకోర్టు పైవ్యాఖ్యలు చేసింది. ప్రజాప్రయో జనాలను దృష్టిలో పెట్టుకుని పిటిషన్లను కొట్టివేస్తున్నట్లు కోర్టు తెలిపింది.

## ఇటలీ పడవ ప్రమాదంలో 24 మందికిపైగా పాకిస్థానీలు గల్లంతు

**రోమ్, ఫిబ్రవరి 27:** ఇటలీ సముద్ర జలాల్లో వలసదారులు ప్రయాణిస్తున్న పడవ మునిగిపోయిన విషయం విదితమే. అయితే ఈ ప్రమాదంలో 59 మంది గల్లంతవ్వగా, వారిలో 24మంది పాకిస్థానీలు ఉన్నట్లు పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తెలిపారు. ఈ ప్రమాదం నుంచి సుమారు 81 మంది ప్రాణాలతో బయటపడగా, ఇంటెన్సివ్ కేర్‌లో చికిత్స తీసుకుం టున్న వ్యక్తితో సహా 20 మంది ఆసుపత్రి పాలైనట్లు ఇటాలియన్ అధికా రులు తెలిపారు. ఈ ప్రమాదంలో 58 మృతదేహాలను వెలికితీశారని, 61 మంది ప్రాణాలను రక్షించినట్లు వెల్ల డించారు. టర్కీ నుంచి బయలు దేరిన ఈ చెక్క పడవలో ఇరాన్, ఆఫ్ఘనిస్తాన్ ప్రజలు ఉన్నట్లు సమా చారం. ఈ ప్రమాదంలో రెండు డజన్ల మందికిపైగా పాకిస్థానీయులు మునిగిపో యారన్న నివే దికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని ప్రధాని షరీఫ్ ఒకప్రకటనలో తెలిపారు.కాగా మానవస్మగ్లర్లు యూరప్‌లోకి వల సదారు లను అక్రమంగా రవాణాచేయడానికి ఉపయోగించే మార్గాలలో టర్కీ ఒకటి.



## 68 లక్షలకు చేరువగా కరోనా మరణాలు
### 68 కోట్లకు చేరుకున్న వైరస్ బాధితులు

**జెనీవా, ఫిబ్రవరి 27:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరు గుతూ పోతున్నాయి. ఉన్న కేసులకుతోడు కొత్తకేసులు నమోదవుతుండటంతో వ్యాక్సిన్ అంతంతమాత్రంగా ఉన్న దేశాలు మరింత ఆందోళనకు గుర వుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి 67.97 కోట్లమందికి కరోనాసోకి వారిలో 67.98 లక్షలమంది చనిపోయారు. మరో 40,516 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.61 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.16 లక్షలమంది చనిపోయారు. మరో 6463 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.65 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.45 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.10 లక్షలమంది చని పోయారు. మరో 7754 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.07కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.79 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.42 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 15.36 లక్షలమంది చనిపోయారు. మరో 15,500 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.88 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసా గుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 6.79 కోట్లకుపైగా ఉన్నారు. వారిలో 13.50 లక్షలమందిచనిపోయారు. మరో 10,188 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.62 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.06లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తు న్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,577మందిచనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,58,091 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే వారిలో 1.40 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 26,116 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,622మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు తేలింది.

## టర్కీలో మళ్లీ భూకంపం
### రిక్టర్‌స్కేలుపై 5.6తీవ్రత




**అంకారా, ఫిబ్రవరి 27:** టర్కీలో మరోసారి భూకంపం సంభవించింది. సోమ వారం దక్షిణ టర్కీలో వెల్లువెత్తిన ఈప్రకంపనలు మరికొన్ని కట్టడాలను కూల్చి వేసారు. రిక్టర్‌స్కేలుపై 5.6 తీవ్రతతో నమోదయింది. అప్పటికప్పుడు సంభ వించిన ఈప్రకంపనల్లో భవనాల శిథిలాల కింద అనేకమంది చిక్కుకుపోయినట్లు అధికారులు చెపుతున్నారు. మలాత్యా ప్రావిన్స్‌లోని యెసిల్‌యర్ట్ ప్రాంతంలో ఈ భూకంపం సంభవించిందని ఉపద్రవ నివారణ సంస్థ ప్రకటించింది. నగర మేయర్ మెహెట్ సినార్ మాట్లాడుతూ తమ నగరంలో ఈ భూకంపం వల్ల అనేక భవనాలు కూలిపోయాయయని చెప్పారు. నాలుగంతస్తులభవనాలు కూడా ధ్వంసం అయ్యాయని, వీటిలో తమ వస్తువులు తెచ్చుకునేందుకు వెళ్లిన ఒక దంపతుల జంట కూడా మృత్యువాత పడినట్లు తెలిపారు. భూకంపం సంభ వించిన వార్త వెలువడిన వెంటనే రక్షణ బృందాలు అక్కడకు చేరుకున్నాయి. కొన్ని భవనాలు అయితే కింద పార్కుచేసి ఉన్న కార్లపైనుంచి కూలిపోయాయి. మొత్తం 11 టర్కీ ప్రావిన్స్‌ల్లో మలాత్యా కదూఅ ఒకటి. ఈనెల 6వ తేదీ సంభవించిన భూకంపంలో మొత్తం అనేక ప్రాంతాలు శిథిలాలుగా మారి పోయాయి. రిక్టర్‌స్కేలుపై 7.8తీవ్రతతో నమోదయిన ఈ భూకంపం దక్షిణ టర్కీ, ఉత్తర సిరియాలను నేలమట్టంచేసిందనే చెప్పాలి. ఇప్పటివరకూ 48 వేల మంది చనిపోయారు. 1.73 లక్షల భవనాలు టర్కీలో కూలిపోయినట్లు తేలింది. ఈనెల 6వ తేదీనుంచి టర్కీలో సుమారు పదివేలసార్లు ప్రకంపనలు సంభవించినట్లు అధికారులు చెపుతున్నారు.

## పాక్‌లో ఉద్యోగుల వేతనాల నిలిపివేత..

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 27:** పాకిస్థాన్‌లో నెలకొన్న ఆర్థిక సంక్షోభం వల్ల ఆ దేశ ఉద్యోగులు, సిబ్బంది జీత భత్యాలను నిలిపివేస్తూ సమాఖ్య ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఆర్థిక కష్టాల నుంచి దేశాన్ని గట్టెక్కించేందుకు తమ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీసుకున్న కఠిన నిర్ణయాల్లో ఇది ఒకటని అక్కడి మీడియా పేర్కొన్నది. వేతనాల నిలిపివేతకు గురైనవారిలో కేంద్రమంత్రులు కూడా ఉన్నట్లు ఆకథనాలు వెల్లడించాయి. ఇప్పటికే ఆ దేశంలో అత్యవసర ఆపరేషన్లకు అవసరమైన మందులు లేక వైద్యులు వాటిని వాయిదా వేసినట్లు చెబుతున్నారు. విదేశీ మారకం నిల్వలు(డాలర్లు) ఖాళీ అవుతున్న పరిస్థితుల్లో ఐఎంఎఫ్ నుంచి ఉద్దీపన ప్యాకేజీ కింద రుణం పొందేందుకు పాక్ ప్రభుత్వం నానా తంటాలు పడుతోంది. ఐఎంఎఫ్ విధించిన షరతులన్నిటికీ తలొగ్గుతోంది. అందులో భాగంగానే పలు సబ్సిడీలను ఉపసంహరించింది. ఇంధనం, విద్యుత్ ధరల్ని పెంచింది. పన్నులను పెంచింది. తాజాగా రుణాలపై వడ్డీ రేట్‌ను 2 శాతం(17 నుంచి 19 శాతానికి) పెంచడంతో ఐఎంఎఫ్ కొంత మెత్తబడినట్లు తెలుస్తోంది.

## పుతిన్‌ను ఆయన ఆంతరంగికులే
### అంతమొందిస్తారు: ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**కీవ్, ఫిబ్రవరి 27:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఏదో ఒకరోజు తన ఆం తరంగికుల చేతుల్లోనే మరణిస్తారని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఇయర్ అనే ఉక్రెయిన్ డాక్యుమెంటరీలోనివని న్యూస్‌వీక్ తన కథ నంలో పేర్కొంది. ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగి యేడాది పూర్తయిన సంద ర్భంగా శుక్రవారం ఈ డాక్యుమెంటరీని విడుదల చేసినట్లు న్యూస్‌వీక్ తెలిపింది. పుతిన్ నాయకత్వం బలహీనపడిందని జెలెన్‌స్కీ అన్నారు. అతని సన్నిహితులే అతని పట్ల విసిగిపోయారని జెలెన్‌స్కీ అన్నారు. పుతిన్ ఆంతరంగికులే అతణ్ని అంతమొందించేందుకు కారణం కోసం వెతికే పరిస్థితి వచ్చిందన్నారు. పుతిన్‌పట్ల వ్యతిరేకత పెరుగుతున్నట్లుగా వాషిం గ్టన్ పోస్ట్ ఇటీవల ఓ కథనాన్ని ప్రచురించింది. పుతిన్ ఆంతరంగికులు ఆయన పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, యుద్ధరంగంలోని సైనికులు కూడా ఫిర్యా దులు చేస్తూ ఆందోళన వ్యక్తంచేస్తున్నారని ఆ కథనం పేర్కొన్నది. తమ మాతృ భూమిని తమ నియంత్రణలోకి తెచ్చుకున్న తర్వాతే ఈయుద్ధానికి ముగింపు పలు కుతామని జెలెన్‌స్కీ అన్నారు. ఇది మా భూమి,మా ప్రజలు, మాచరిత్ర,ఉక్రెయిన్ లోని ప్రతిమూలలకూ మా దేశజెండాను అందిస్తాం అని జెలెన్‌స్కీ ట్వీట్ చేశారు.



# ఐటి మంత్రి కెటిఆర్‌తో ములుగు ఎంపిపి భేటీ

రూ. 2 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు గండ్రకోట శ్రీదేవి కృతజ్ఞతలు

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** ఐటి, మున్సిపల్ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావును, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్‌రెడ్డిను ములుగు ఎంపిపి గండ్రకోట శ్రీదేవి సుధీర్‌యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి బొకేను అందజేశారు. ఎంపిపి పుట్టినరోజు కావడం, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలోని వేలేరు, ధర్మసాగర్, చిల్పూరు మండలాల్లో ఎగువ ప్రాంతాలకు 3 సాగునీటి లిఫ్ట్‌లు మంజూరుకాగా వాటి శంకుస్థాపన పనులకు హాజరై షోడషపల్లి బహిరంగసభలో పలు అభివృద్ధి పనుల గురించి ప్రసంగించేందుకు వచ్చినప్పుడు ఆమె మంత్రి కెటిఆర్, పల్లా రాజేశ్వర్‌రెడ్డిలను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ములుగు పట్టణంలో సిసిరోడ్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం రూ. 2 కోట్లు మంజూరు చేసినందుకు ఆమె సిఎం కెసిఆర్‌కు, మంత్రి కెటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ములుగు మండ లంలో పకడ్బందీగా అమలవుతుందని, ఇప్పటికే వేలాది మందికి కంటిపరీక్షలు చేసి అద్దాలు అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం ములుగులో సిసి రోడ్లకు మంజూరు చేసిన రూ. 2 కోట్లతో సిసి రోడ్లు పూర్తవుతాయని ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట ఎంపిపి భర్త, బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గండ్రకోట సుధీర్ యాదవ్ ఉన్నారు.

# తునికాకు సేకరణదారులకు బోనస్ చెల్లింపు

- బీడి ఆకుల సేకరణ రేటు రూ.3కు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం, జిఒ విడుదల
- ప్రక్రియను ప్రారంభించిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి



**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** తునికాకు సేకరించే కూలీలకు లబ్ధి చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తునికాకు సేకరణ చార్జీలతో పాటు రెవెన్యూ నెట్ షేర్‌ను కూడా ప్రభుత్వమే చెల్లిస్తుందని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. తునికాకు సేకరణ దారులకు బోసన్ చెల్లింపు ప్రక్రియకు మంత్రి శ్రీకారం చుట్టారు. సిర్పూర్ నియోజకవర్గంలోని కర్జెల్లి అటవీ రేంజ్ చింతలమానేపల్లిలో లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోనేరు కోనప్ప, ఆత్రం సక్కు, పిసిసిఎఫ్ ఆర్ఎం డోబ్రియాల్, సిసిఎఫ్ వినోద్‌కుమార్, కలెక్టర్ హేమంత్ బోర్కడే, జిల్లా అటవీశాఖ అధికారి ఆశీష్ సింగ్, ఎంపిడిఓ విజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ సేకరించిన తునికాకుకు అమ్మగా వచ్చిన ఆదాయాన్ని తిరిగి సేకరణ దారులకే చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఇది ఏజెన్సీ గ్రామాలకు ఇది ఉపాధి వనరు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 2016 నుంచి 2021 వరకు రూ.200కోట్ల రూపాయల బోనస్‌ను చెల్లింపు ప్రక్రియను సోమవారం ప్రారంభించామన్నారు. బీడి ఆకుల సేకరణ రేట్ పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. కట్టకు రూ.2.05 పైసల నుంచి రూ.3లకు పెంచామని, ఈ సీజన్ నుంచి ఈ రేట్లు వర్తింప చేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.277.88కోట్ల బోనస్ చెల్లింపు ప్రక్రియను ప్రారంభించామన్నారు. లబ్ధిదారులకు నేరుగా వారి ఖాతాల్లోనే బోనస్ డబ్బులు జమ చేస్తామన్నారు. ఈ సీజన్‌లో తునికాకు సేకరణకు ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు. ఈ సీజన్‌లో 2.77లక్షల స్టాండర్డ్ బ్యాగుల తునికాకు సేకరించి అమ్మాలని లక్ష్యంగా నిర్ణయించినట్లు, మే నెల చివరి వరకు పూర్తి చేసేలా కసరత్తు చేస్తామన్నారు. సీజన్‌లో దాదాపుగా 75వేల మంది తునికాకు సేకరణ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. 2023 సంవత్సరంలో తునికాకు సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లాలో 225 యూనిట్లలో తునికాకుకు అటవీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విక్రయిస్తుందన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో తునికాకు కూలీలకు రూ.31.58 కోట్ల బోనస్‌ను చెల్లించే ప్రక్రియను ప్రారంభిస్తున్నామన్నారు. అడవులు పచ్చగా ఉంటేనే మనతో పాటు వన్యప్రాణులు మనుగడ సాధించగలవన్నారు. అడవినే నమ్ముకుని ఉన్న వారికి ఉపాధి దొరుకుందని, వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. తునికాకు సేకరణ సమయంలో చెట్లకు నిప్పుపెట్టవద్దన్నారు. మరోవైపు త్వరలో ఆర్ఎఫ్ఆర్ పట్టాలను పట్టాలను పంపిణీ చేస్తామన్నారు.

# సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలి

### గవర్నర్‌కు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఖాళీగా వున్న సమాచార కమిషనర్ల స్థానాలలో కొత్త వారిని వెంటనే నియమించాలని గవర్నర్ తమిళిసైని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కోరింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి సోమవారం లేఖ రాశారు. ఈ నెల 24వ తేదీన రాష్ట్ర సమాచార కమిషనర్లు అందరు తమ పదవీకాలం పూర్తి చేసుకున్నారని ఆయన తెలిపారు. దీనిపై మూడు నెలల కిందటే సమాచార కమిషనర్లు ప్రభుత్వానికి లేఖ రాశారని, తమ గడువు ముగిసేలోగా కొత్త వారిని నియమించాలని వారు కోరారని పద్మనాభ రెడ్డి తెలిపారు. అయితే ఈ విషయంలో సర్కారు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి స్పందన లేకుండా పోయిందని ఆయన తెలిపారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక సమాచార శాఖ కమిషనర్‌తో పాటు కమిషనర్ల నియామకం జరిగి వుండాల్సి వుందని, కానీ ఈ విషయంలో సర్కారు సవ్యంగా వ్యవహరించలేదని ఆయన విమర్శించారు. దీనిపై తమ సంస్థ కూడా సర్కారుకు అనేకమార్లు లేఖలు రాసిన పట్టించుకోలేదని ఆయన వెల్ల డించారు. చివరకు కోర్టు ఆదేశాల మేరకు 2017లో రాష్ట్రంలో సమాచార కమిషన్‌ను ఏర్పాటు చేసిన సర్కారు ముఖ్య సమాచార కమిషనర్‌గా ఒక అధికారిని నియమిం చగా 2020లో ఆయన పదవీ విరమణ చేశారని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ కార్యదర్శి తెలిపారు. అప్పటి నుంచి ఈ కీలక పదవీ ఖాళీగా వుందని, ప్రస్తుతం సమాచా ర కమిషనర్లు కూడా పదవీ విరమణ చేయడంతో అన్ని పోస్టులు ఖాళీ అయ్యాయని ఆయన తెలిపారు. ఈ విషయంలో సర్కారు కొన్ని నెలల ముందుగానే సన్నాహాలు చేయాల్సి వున్నా సరిగ్గా వ్యవహరించలేదని ఆయన పేర్కొన్నారు. సమాచార కమిషన్‌లోని అన్ని పోస్టులను వెంటనే భర్తీ చేసేలా సర్కారుకు సూచించాలని ఆయన గవర్నర్ తమిళిసైని కోరారు.

# ప్రీతి ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్**

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మెడికో కళాశాల విద్యార్థిని ప్రీతి మరణం అత్యంత బాధకరం అని, ఎంతో భవిష్యత్తు ఉన్న ప్రీతి చనిపోవడం మనసును తీవ్రంగా కలిసివేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రీతి హత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని, ఫిర్యాదు చేయగానే ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే ఈ దారుణ చోటు చేసుకుందన్నారు. మీరు ఇచ్చే రూ.10లక్షల సహాయం వారి తల్లిదండ్రుల గుండె కోతను చల్లార్చుతాయా? ప్రీతి చావుకు కారణమైన వ్యక్తికి మద్దతు ఇచ్చేందుకు సిగ్గులేదా అంటూ ప్రశ్నించారు. ఈ దారుణఘటనపై సిఎం కెసిఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు.

గిరిజన విద్యార్థిని కాబట్టే ఫరవాలేదనే సిఎం స్పందించడం లేదా అన్నారు. కెసిఆర్ పాలనలో బిఆర్ఎస్, ఎంఐఎం మద్దతుంటే క్రిమినల్స్ ఏం చేసినా చెల్లుతుందని ప్రీతి ఘటన నిరూపిస్తుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కేవలం ఒక వర్గానికి కొమ్ము కాసే విధంగా వ్యవహరిస్తురనేందుకు ఈఘటన అద్దం పడుతుందన్నారు. ఈ వ్యవహారాన్ని వదిలి పెట్టే ప్రసక్తే లేదని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ప్రీతి మరణానికి కారుకులైనా దుర్మార్గులను శిక్షించే వరకు పోరాటం చేస్తామని, ఈ విషయంలో మేధావులు, విద్యావేత్తలు, సభ్య సమాజం వెంటనే స్పందించాలి.

**రక్షిత ర్యాగింగ్‌కు బలికావడం దిగ్భ్రాంతిని కలిగిస్తోంది**

మెడికో విద్యార్థి ప్రీతి మరణ వార్త నుంచి కోలుకోకముందే నర్సంపేటలో ఇంజనీరింగ్ విద్యార్థిని రక్షిత ర్యాగింగ్ బలికావడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో ఆడపిల్లల భవిష్యత్తుకు గ్యారెంటీ లేదన్నారు. కెసిఆర్ కుటుంబ-అవినీతి-నియంత పాలనలో సామాన్యులు బతకలేదని దుస్థితి నెలకొందన్నారు. ప్రజాస్వామ్య వాదులారా, మీ మౌనం సమాజానికి అరిష్టం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం చేయాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు.

# మాజీ ఎంపి ధర్మపురి శ్రీనివాస్‌కు అస్వస్థత

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** మాజీ ఎంపి ధర్మపురి శ్రీనివాస్ అస్వస్థతకు గురయ్యా రు. దీంతో వెంటనే ఆయనను కుటుంబసభ్యులు బంజారాహిల్స్‌లోని సిటీ న్యూరో ఆస్పత్రిలో చేర్పించారు. ప్రస్తుతం వైద్యులు చికిత్స అందిస్తున్నారు. డిఎస్ అస్వస్థతకు గురయ్యారనే వార్తలతో ఆయన సన్నిహితులు ఆస్పత్రికి చేరుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రెండుసార్లు పిసిసి చీఫ్‌గా పనిచేసిన డిఎస్.. పలుమార్లు ఎమ్మెల్యేగా గెలిచాడు. వైఎస్ కేబినెట్‌లో మంత్రి గా కూడా పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ నుంచి రాజ్యసభ ఎంపిగా పనిచేశారు. అనారోగ్యంతో ఉన్న ఆయన కొంత కాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు. మరోవైపు తండ్రి అనారోగ్యం కారణంగా రెండు రోజుల పాటు అన్ని కార్యక్రమాలు రద్దు చేసుకుంటున్నట్లు ఎంపి అరవింద్ ప్రకటించారు.

# శనగ నూర్పిడి యంత్రంలోపడి యువకుడి మృతి

శరీరం నుంచి వేరైన తల, మొండెం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** నిర్మల్ జిల్లాలోని ముధోల్ సర్కిల్‌లో గత నాలుగు రోజుల వ్యవధిలోనే శనగపట్టే నూర్పిడి యంత్రంలో పడి ఇద్దరు యువకులు మృతి చెందారు. ముధోల్ మండలంలోని విఠోలి గ్రామంలో శనగలు నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి మధ్యప్రదేశ్‌కి చెందిన యువకుడు మృతి చెందిన విషయం మరిచిపోకముందే మరో ఘటన జరిగింది. ముధోల్ సర్కిల్‌లోని తానూర్ మండలం కర్బాల గ్రామంలో ఆదివారంరాత్రి ఇదే తరహా విషాదఘటన జరిగి మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మరో యువకుడు దుర్మరణం పాల య్యాడు. కర్బాల గ్రామానికి చెందిన ఒక రైతు శనగలను చేనులో నూర్పిడి చేస్తుండగా సంబం ధిత యంత్రంపై పనిచేస్తున్న మధ్యప్రదేశ్‌కి చెందిన దినేష్(26) ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. గతకొంతకాలంగా ఉపాధి కోసం మధ్యప్రదేశ్ నుంచి ఇక్కడకు వచ్చిన దినేష్ నూర్పిడి యంత్రంపై పనిచేస్తున్నాడు. ఇందులో భాగంగానే ఆదివారం కర్బాలలో శనగలను నూర్పిడి చేస్తుండగా యంత్రంలో పడి చుట్టుకుపోయాడు. దీంతో అతని శరీరం, తల, మొం డెం వేర్వేరుగా విడిపోయాయి. ఉపాధి కోసం వచ్చిన యువకున్ని నూర్పిడి యంత్రం ఉసురు తీసింది. మృతదేహానికి సంబంధించిన తల, మొండెం భాగాలను పోస్టుమార్టం నిమిత్తం తానూర్ పోలీసులు భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# రాష్ట్రంలో బిసి బంధు పథకం పెట్టండి

### సబ్సిడీ రుణాలకు రూ. 4వేల కోట్లు కేటాయించండి

### ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావుకు ఆర్.కృష్ణయ్య వినతి



మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న ఆర్.కృష్ణయ్య తదితరులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం బిసిబంధు పథకం పెట్టాలని బిసిలబడ్జెట్‌ను రూ.20వేలకోట్లకు పెంచి కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకోసం రూ.4వేలకోట్లు కేటాయించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు సోమవారం వివిధ బిసిసంఘాల ప్రతినిధులబృందంతో కలిసి ఆర్థికశాఖమంత్రి హరీష్‌రావును కలిసి పలుడిమాండ్లపై చర్చించి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ధరల పెరుగుదల నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బిసి కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్‌ఛార్జీలు నెలకు రూ.1500నుంచి రూ.2500, గురుకుల పాఠశాల విద్యార్థుల ఆహారపు ఛార్జీలు 8నుంచి 10వ తరగతి వారికి రూ.1100నుంచి రూ.2వేలు, 3వతరగతి నుంచి 7వ తరగతి వారికి రూ.950 నుంచి రూ.1600లకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. అలాగే బిసి అడ్వకేట్ల స్టయిఫండ్ నెలకు రూ.1000 నుంచి 10వేలకు పెంచాలని కృష్ణయ్య కోరారు. బిసిస్టడీ సర్కిల్‌కు రూ.200కోట్లు కేటాయించాలని, కోచింగ్ పద్ధతులు మార్చాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహాలు చేసుకునే బిసికులానికి చెందిన వారికి ప్రోత్సాహక పారితోషికం రూ.2లక్షల 50వేలకు పెంచాలన్నారు. అలాగే బిసి కాలేజీ విద్యార్థులకు పాకెట్‌మనీ నెలకు రూ.500 మంజూరు చేయాలని కృష్ణయ్య కోరారు. మంత్రిని కలిసినవారిలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నీలం వెంకటేష్, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, మధుసూధన్, నిఃల్ తదితరులు ఉన్నారు.

# కింగ్ ఫిషర్ బీర్ విక్రయించడం లేదు

### ప్రజావాణిలో మద్యంప్రియుడి దరఖాస్తు!

**జగిత్యాల, ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని లిక్కర్ వ్యాపారులు కింగ్ ఫిషర్ బీర్లు విక్రయించడం లేదని ప్రజావాణిలో చేసిన ఫిర్యాదు చర్చనీయాంశంగా మారడంతో పాటు తీవ్ర చర్చకు దారి తీసింది. అన్ని ముఖ్య పట్టణాలతో పాటు చివరికి బెల్ట్ షాపుల్లో కూడా లభ్యమవుతున్న కింగ్ ఫిషర్ బీరును జిల్లా కేంద్రంలో విక్రయించడం లేదని గతంలోనూ కూడా ఫిర్యాదులు చేసిన విషయం అందరికి తెలిసిందే.

ఆ దరఖాస్తు సంబంధించి డిపార్టుమెంట్ అధికారులు చేపట్టిన చర్యలు ఏమి లేకపోగా, చేసిన ఫిర్యాదు మాత్రం నెట్టింటా రకరకాలుగా వైరల్ అయ్యింది. ఈ క్రమంలోనే జగిత్యాలకు చెందిన బీరం రాజేష్ అనే వ్యక్తి కింగ్ ఫిషర్ బీర్ విక్రయించడం లేదని కలెక్టర్‌కు దరఖాస్తు చేశారు. ఇదిలా ఉంటే కింగ్ ఫిషర్ బీరు విక్రయాలకు విపరీతమైన డిమాండ్, క్రేజీ ఉన్న అసలు లిక్కర్ వ్యాపారులు ఎందుకు కింగ్ ఫిషర్ బీర్ తెప్పించడం లేదో తెలియాల్సి ఉంది.

# సంగారెడ్డిలో యువకుడి దారుణ హత్య

కాళ్లు, చేతులు కట్టేసి రిజర్వాయర్‌లో పడేసిన గుర్తుతెలియని వ్యక్తులు



చాకలి మధు (ఫైల్)

**ములుగు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఓ యువకుడిని దారుణంగా హత్యచేసి కాళ్లు, చేతులు కట్టివేసి రిజర్వాయర్‌లో పడవేసిన సంఘటన ములుగు మండల పరిధిలో సోమవారం వెలుగు చూసింది. ఈ సంఘటనకు సంబంధించి ములుగు ఎస్ఐ రంగకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన చాకలి మధు(26) ఐదు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్లాడని కుటుంబసభ్యులు తెలిపారు. కాగా సోమవారం మధు మృతదేహం కొండపోచమ్మ రిజర్వాయర్‌గా తేలడంతో గమనించిన కొందరు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మధు మృతదేహం మెడకు, కాళ్లకు, చేతులకు వైరుతో రాయికట్టి రిజర్వాయర్‌లో పడవేసినట్లు గుర్తించారు. రిజర్వాయర్‌లో గుర్తుతెలియని మృతదేహం లభ్యం కావడంతో ఈ వార్త సోషల్ మీడియాలో వచ్చింది. మృతదేహం చేతిపై ఉన్న టాటూను గుర్తించిన కుటుంబసభ్యులు ఇక్కడికి చేరుకొని వారి కుమారునిగా నిర్ధారించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా సంఘటన విషయం తెలుసుకున్న గజ్వేల్ ఎసిపి రమేష్, గజ్వేల్ రూరల్ సిఐ రాజశేఖర్‌రెడ్డి రిజర్వాయర్ వద్దకు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.

# మెడికో ప్రీతి కేసును సిట్‌తో విచారణ జరిపించాలి

- ర్యాగింగ్ తట్టుకోలేకే ఆత్మహత్యకు పాల్పడింది
- సకాలంతో స్పందిస్తే ఇలా జరిగేది కాదు: ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి



**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పిజి విద్యార్థి ప్రీతి ర్యాగింగ్‌కు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకోవడం దిగ్భ్రాంతి చెందుతున్నానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. ప్రీతి విషయంలో సకాలంలో కళాశాల యాజమాన్యం, పోలీసులు స్పందించి ఉంటే ఈ దారుణం జరిగేది కాదన్నారు. తండ్రి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన తరువాత కూడా పోలీసులు చర్య తీసుకోలేదన్నారు. వేధింపులు చేసిన విద్యార్థిని మందిలించి ఉంటే ఇలా జరిగేది కాదన్నారు. ప్రీతి మరణం విషయంలో మట్టెవాడ పోలీసు అధికారి, కళాశాల ప్రిన్సిపల్, హెచ్ఓడిని నిందితులుగా చేర్చాలన్నారు. ఈ కేసును సిట్‌తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రక్షిత అనే ఇంజనీరింగ్ అమ్మాయి కూడా వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుందన్నారు. ఈకేసులో కూడా భూపాలపల్లి పిఎస్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలన్నారు. రెండు, మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై చర్యలు తీసుకోవాలి, సోనియాగాంధీ రాజకీయం విరామం ప్రకటించలేదన్నారు. భారత్‌జోడో యత్ర సఫలం కావడం సంతృప్తి వ్యక్తం చేశారు. పార్టీలో పదవి హోదా లేకపోయినా గైడ్‌గా ఉంటుందన్నారు. లిక్కర్ స్కాం కేసు, బిఆర్ఎస్ ఏర్పాటుతో దేశ వ్యాప్తంగా లిక్కర్‌ను పరిచయం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్‌కు ఉన్న అవినీతి మరకలను ఆప్‌కు అంటించారన్నారు. ఆప్ నేతలకు అర్థంకాక ఇరుక్కున్నారన్నారు. లిక్కర్ స్కాం మూలాలను వెలికితీయాని, బోయిన్‌పల్లి అభిషేక్‌రావు, బుచ్చిబాబు, శరత్ చంద్రారెడ్డి అందరూ ఎవరూ అంటూ ప్రశ్నించారు. మూలాలన్ని హైదరాబాద్‌లోనే, ప్రగతి భవన్ కేంద్రంగా ఉన్నాయన్నారు. సిపోడియో అరెస్టును బిఆర్ఎస్ నేతలు ఖండించడం చూస్తుంటే రేపటి రోజున తమకు తగులుతుందన్న భయం కనిపిస్తుందన్నారు.

# గాంధీభవన్ ముందు ఉద్రిక్తత

### డిజిపి కార్యాలయం ముట్టడికి మహిళా కాంగ్రెస్ నేతల విఫలయత్నం

### ఆడవాళ్లకు రక్షణ కల్పించడంతో రాష్ట్ర ప్రభుత్వం విఫలం: మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతరావు



**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆడవాళ్లకు రక్షణ కల్పించడంతో ప్రభుత్వం ఫెయిలైందంటూ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతారావు మండిపడ్డారు. డిజిపి కార్యా లయానికి ముట్టడికి కాంగ్రెస్ మహిళానేతల యత్నించడంతో గాంధీభవన్ ముందు ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులకు, మహిళా నేతలకు వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో తోపులాట జరిగింది. పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆడవాళ్లకు రక్షణ లేకుండా పోయిందన్నారు. పోలీసులు, ఇన్వెస్టిగేషన్‌లలో ఆలస్యం వల్లే ప్రీతికి అన్యాయం జరిగిందన్నారు. నిందలు వేయడంలో పోలీసులు ముందు ఉంటారన్నారు. ప్రీతి కేసులో పోలీసులు నిద్రపోతున్నారని, షీ టీమ్సు కు ఎక్కడ ఉన్నాయి, పోలీసులకి కౌన్సిల్ ఇవ్వాలన్నారు. పోలీసులు మంత్రుల చుట్టు తిరగకుండా మహిళలకు రక్షణ ఇవ్వాలన్నారు. కెసిఆర్ ఫ్యామిలీలో ఇలాంటి ఘటనలు జరిగితే, పోలీసులు ఈవిధంగా స్పందిస్తారా అంటూ ప్రశ్నించారు. మెడికల్ కళాశాలలు బిఆర్ఎస్ గుండాల చేతుల్లో ఉందని, ఇందుకేనా తెలంగాణ ఇచ్చిందన్నారు. బండి సంజయ్ లవ్ జీహాద్ అంటూ మత రాజకీయాలు చేస్తున్నారన్నారు. మంత్రి కెటిఆర్ ట్వీట్ చేయడం కాదు, ఇలాంటి వాటి విషయంలో యాక్షన్ తీసుకోవాలన్నారు. ప్రతి కాలేజ్, స్కూల్‌లలో గంజాయి కనిపించడం లేదా అంటూ ప్రశ్నించారు. సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌లు ఏం చేస్తున్నారని, రేసులు మీదు ఉన్న శ్రద్ద పాలన మీద లేదన్నారు.

# ఎసిబి వలలో మార్కెటింగ్ శాఖ అధికారి శారద

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లా కొనుగోలు శాఖ అధికారిణి కే.శారద, హనుమాన్ కాటన్ ఆగ్రో ఏజెన్సీ లైసెన్స్ కోసం విశ్వేశ్వర వద్ద నుంచి సోమవారం రూ.65000 లంచం తీసుకుంటుండగా పట్టుకున్నట్లు అవినీతి నిరోధక శాఖ డిఎస్పి భద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాటన్ ఆగ్రో ఏజెన్సీ లైసెన్స్ రెన్యువల్ కోసం విశ్వేశ్వర అనే స్థానిక వ్యాపారి దరఖస్తు చేసుకోగా సదరు అధికారిణి రూ. ఒక లక్ష లంచం డిమాండ్ చేసింది. ఈ ఒప్పందం ప్రకారం బాధితుడు మొదటి దఫాగా రూ.15వేలు ఆమెకు ఇచ్చాడు ఆమెను బ్రతిమిలాడుకోగా మిగతా 85వేల నుండి 20,000 తగ్గించి 65000 ఇవ్వమని బాధితునితో చెప్పాంది. అనంతరం ఈ విషయమై ఈ నెల 14 న ఏసీబీ వ్యాపారి ఆశ్రయించాడు. ఈ మేరకు వల పన్నిన ఏసీబీ అధికారులు వ్యవసాయ మర్కెట్ కమిటీ ఆఫీస్‌లో వ్యాపారి నుంచి రెండో దఫాగా రూ.65వేల లంచం తీసుకుంటుండగా ఆమెను ఈ రోజు చాఖచక్యంగా పట్టుకున్నారు. సాంకేతిక రిపోర్టు ద్వారా నేరం రుజువైంది. ఈ మేరకు కేసు నమోదుచేసి కరీంనగర్‌లోని అనీషా కోర్టు రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్పి భద్రయ్య తెలిపారు. లక్షల్లో జీతాలు తీసుకునే అధికారులు ఇలాంటి వృహ్యామైన పనులకు పాల్పడడం బాధాకరం. ఇలాంటి సంఘటనలు కొత్తేమి కాకపోయిన, అధిక సంపాదన కోసం ఇలాంటి అక్రమార్జనకు పాల్పడడం, సమాజంలో తలదించుకునేలా ప్రవర్తించడం ఇకముందైనా పునరావృతం కాకుండా మిగతా అధికారులకు కనువిప్పు కలుగుతుందేమో!



# రూ. 150 కోట్లతో స్టేషన్‌ఘన్‌పూర్‌లో అభివృద్ధి పనులు

## పిఎం మోడీ అదానీకే దేవుడు..
## బిజెపికి హిందూ.. ముస్లిం తప్ప మరొకటి తెలియదు
## ఐటి పురపాలక శాఖ మంత్రి కెటిఆర్
## రూ. 25 కోట్లతో నిర్మించిన డబుల్ రోడ్డు ప్రారంభం



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ప్రధాని మోడీ దేవుడంటున్న బండి సంజయ్ ఎవరికి దేవుడో కూడా చెప్పాలని ఐటి పురపాలక శాఖ మంత్రి కేటిఆర్ అన్నారు. ప్రధాని మోడీ ఎవరికి దేవుడు.. ఎందుకు దేవుడని ప్రశ్నించారు. సోమవారం స్టేషన్ ఘన్‌పూర్‌లో రూ.125 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం సోడశపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన రైతు కృతజ్ఞత సభలో పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా అడ్డం పడుతున్న మోడీ దేవుడెలా అవుతారని అన్నారు. ఆదానికి దేవుడు కావొచ్చు కానీ.. తెలంగాణ ప్రజలకు దేవుడు కాదన్నారు. బీజేపీకి హిందూ.. ముస్లిం తప్ప మరొకటి తెల్వదని తెలిపారు. కిషన్‌రెడ్డికి మైండ్ మోకాళ్లలో ఉందో..? అరికాళ్లలో ఉందో అర్థం కాదని విమర్శించారు. బరాబర్ తమది కుటుంబ పాలనే అని మంత్రి కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నపుడు ఒక్క పని కూడా చేయని కాంగ్రెస్‌కు రేవంత్‌రెడ్డి ఒక్క చాన్స్ అడగడం అవివేకమన్నారు. హంతకుడే సంతాపం చెప్పినట్లు రేవంత్‌రెడ్డి మాటలున్నాయని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రెచ్చగొట్టే మాటను ఎవ్వరూ నమ్మరని చెప్పారు. 50 ఏళ్ల కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే గుడ్డి గుర్రం పండ్లు తోమారా అంటూ ఎద్దేవా చేశారు. స్టేషన్ ఘటన్‌పూర్‌లో ఎగిరేది మళ్లీ బీఆర్ఎస్ జెండానే అని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో మరెక్కడ లేని అభివృద్ధి చేస్తూ అభివృద్ధికి పెట్టింది పేరుగా మన ప్రభుత్వం నిలుస్తుందని . సోమవారం మంత్రి కేటిఆర్ హైదరాబాద్ నుండి నేరుగా మధ్యాహ్నం 1.55 గంటలకు సోడాషపల్లిలోని రైతు వేదిక ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల పురపాలక శాఖ మంత్రి జిల్లా కలెదక్టర్ సిక్తా పట్నాయక్‌ద సీపీ రంగనాథ్ ఇతర ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఘన స్వాగతం పలికారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలో 150 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, అనంతరం స్టేషన్‌ఘన్ పూర్ నియోజకవర్గ పరిధిలో ఎత్తైన ప్రాంతాలైన చిల్పూరు, ధర్మసాగర్, వేలేరు మండలాలకు సాగునీరు అందించేందుకు దేవాదుల పైప్‌లైన్ ద్వారా మూడు మిని ఎత్తిపోతల పథకాలను ఏర్పాటు చేసి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపనున్నారు. ఈ మూడు మినీ ఎత్తిపోతల పథకాలను ప్రభుత్వం 104 కోట్లు ఖర్చు చేసి నిర్మించినుంది. మూడు లిఫ్ట్ పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం ధర్మసాగర్ మండల కేంద్రం నుంచి వేలూరు మండలం కేంద్రం వరకు 25 కోట్లతో వేసిన డబుల్ రోడ్డును ప్రారంభించారు. అనంతరం నారాయణగిరి నుంచి పీచురు వరకు పది కోట్లతో వేసే డబుల్ రోడ్డు పనులకు మంత్రి కేటిఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం సోడశపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన రైతు కృతజ్ఞత సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ... దేశంలో, రాష్ట్రంలో మునుపెన్నడు లేని విధంగా అనేక రకాల సంక్షేమ ఫలాలను ప్రవేశపెట్టి ప్రజలకు ఎన్నో సవలను అందిస్తున్న ఘనతన ముఖ్యమంత్రి కేసిఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదే అని గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. విద్య, వైద్యం, ప్రజా సంక్షేమం, వ్యవసాయం, కులవృత్తుల భలోపేతం, ఇలా చెప్పుకుంటు పోతే ప్రతి ప్రతి గడపగడపకు రాష్ట్ర ప్రభుత్వ ఫలాలు అందని ఇల్లు లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌దెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్ ఠాగూర్‌తో సినీహీరోలు చిరంజీవి, నాగార్జున భేటీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** తెలుగు చలన చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్, యువజన వ్యవహారాలు, క్రీడా శాఖల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్‌తో చిత్ర పరిశ్రమకు చెందిన టాలీవుడ్ ప్రముఖులు భేటీ అయ్యారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రిని కాంగ్రెస్‌నేత, పద్మభూషణ్ డాక్టర్ చిరంజీవి తన ఇంటికి అహ్వానించారు. ఈ నేపథ్యంలో మంత్రి ఠాగూర్ సోమవారం చిరంజీవి ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా చిరంజీవితో పాటు, యువసామ్రాట్ అక్కినేని నాగార్జున, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్‌లు కలిసి మంత్రిని సన్మానించారు. అనంతరం సినీ పరిశ్రమలోని సమస్యలు, వాటి పురోగతి గురించి అనురాగ్ సింగ్ ఠాకూర్‌కు వివరించారు. సినీ పరిశ్రమకు సంబంధించిన వివిధ అంశాలను గూర్చి ఆయన దృష్టికి తీసుకెళ్లి వాటిపై చర్చించారు. భారతీయ సినీ పరిశ్రమ గురించి, అది సాధిస్తోన్న పురోగతి గురించి నా సోదరుడు నాగార్జునతో కలిసి మీతో చర్చించడం సంతోషంగా ఉందని చిరంజీవి పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను కూడా చిరజీవి తన ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా మమ్ములను కలవడం చాలా ఆనందంగా ఉందని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## చరిత్రను తెలుసుకుని మాట్లాడాలి
### చంద్రబాబు వ్యాఖ్యలపై మంత్రి నిరంజన్‌రెడ్డి ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** తెలంగాణ ప్రజలకు అన్నం తినడం అటవాటు చేసేంది నేనేనంటూ తెలుగుదేశం పార్టీనే అంటూ ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలపై వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని, అహంకారానికి పరాకాష్ట అంటూ ధ్వజమెత్తారు. ఇప్పటికైనా చంద్రబాబు చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని హితలు పలికారు. ఈ మేరకు సోమవారం ఓ ప్రకటన విడు దల చేశారు. ఆంధ్రులకు జొన్నలే ఆహారమని మహాకవి శ్రీనాథుడు ఆరు శతాబ్దాల క్రితమే ఆంధ్ర ప్రాంత ఆహారం గురించి రాసిన పద్యాన్ని మంత్రి గుర్తు చేశారు. 11వ శతాబ్దం నాటికే కాకతీయుల కాలంలో నిర్మించబడిన గొలుసు కట్టు చెరువుల కింద పంటలు పండిచేవారని, వరి, గోధుమలు, కొర్రలు, జొన్నలు, పెసలు, అల్లం, పసుపు, ఉల్లి, చెరుకు పంటలకు తెలంగాణ ప్రాంతం ఎంతో ప్రసిద్ధి అని గుర్తు చేశారు. ప్రపంచానికి తొలి వాటర్ షెడ్ పరిజ్ఞానాన్ని అందించిన నేల తెలంగాణ అని తెలిపారు.

## చంద్రబాబు వ్యాఖ్యలను సమర్థిస్తున్నా.. బహిరంగ చర్చకు సిద్ధమా?
### మంత్రి నిరంజన్‌రెడ్డికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ సవాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** ఎన్టీఆర్ రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం వల్ల తెలంగాణ ప్రజలు తెల్ల బియ్యం తినడానికి సంబంధించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను తాను సమర్థిస్తున్నానని టిటిడిపి అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ అన్నారు. బియ్యం గురించి చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వక్రీకరించవద్దని చెప్పారు. చంద్రబాబు ఒక్క మీటింగ్ పెడితే బిఆర్ఎస్ ఎందుకు భయపడుతోందని ప్రశ్నించారు. ఎన్టీఆర్ పాలనకు ముందు దొరలకు కూడా తినేందుకు బియ్యం దొరకలేదని ఆయన వ్యాఖ్యానించారు. సోమవారం ఎన్టీఆర్ ట్రస్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దొడ్డు వడ్లు, గటుకు తినే పరిస్థితి ఉన్నప్పుడు ఎన్టీఆర్ పాలన మొదలైందని చెప్పారు. చంద్రబాబును విమర్శించే వాళ్లు దొరలు రాసి ఇచ్చిన స్క్రిప్ట్‌ను చదవుడు మానేస్తే బాగుంటందని మంత్రి నిరంజన్‌రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు.

తెలంగాణ ప్రాంతానికి ఎవరి పాలనలో అన్యాయం జరిగిందో ప్రజలకు తెలుసునని చెప్పారు. కట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు పంపిణీ చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. నిరంజన్‌రెడ్డి ఏరియా నుంచి ఇంకా వలసలు కొనసాగుతున్నాయని విమర్శించారు. ఆహార భద్రత టిడిపి వచ్చాకే వచ్చింది అది వాస్తవం కాదా? చంద్రబాబు వ్యాఖ్యలపై నిరంజన్‌రెడ్డితో తాను డిబేట్‌కు సిద్ధమని, చర్చకు ఎక్కడ రమ్మంటే అక్కడ వస్తానని సవాల్ చేశారు. ఆహార భద్రత అనేది టిడిపి వచ్చిన తరువాతే లభించిందనేని వాస్తవం కాదా అని ప్రశ్నించారు. టిడిపి పార్టీ ప్రభుత్వం ప్రారంభించిన రూ.2 కిలో బియ్యం పథకం ద్వారా 1983లోనే ఎన్టీఆర్ పేద వర్గాలకు ఆహారభద్రత కల్పించారని తమ పార్టీ అధినేత చంద్రబాబునాయుడు చెప్పింది వాస్తవం కాదా అని మంత్రి నిరంజన్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి పనుల గురించి, వాటి వల్ల జీవన ప్రమాణాలు ఏ విధంగా పెరిగాయో తమ పార్టీ అధినేత వివరించడం తప్పేలా అవుతుందని నిలదీశారు. 1983కు ముందు మా టైమ్‌లో పేద, బడుగు వర్గాల ప్రజలకు ఒక్కపూట కూడా అన్నం దొరకక ఆకలి రాజ్యం పరిస్థితి ఉండేదని జ్ఞానేశ్వర్ తెలిపారు. ఆనాడు తెలంగాణ, రాయలసీమలోని కొన్ని ప్రాంతాలలో జొన్న గట్క, సజ్జలు, ఒట్టు వడ్లు, నల్ల వడ్లు, మొక్క జొన్న ఇలాంటి గట్క తిని పేదవారు బ్రతికేవారని చెప్పారు. ఒట్టు వడ్లు అంటే 15 రోజులలో పంట వచ్చేది. ఆ 15 రోజులలోనే కొన్ని వేల మంది ప్రజలు తిండికి అలమటించేవారని గుర్తు చేశారు. అలాంటి గడ్డు పరిస్థితుల్లో అధికారంలోకి వచ్చిన ఎన్టీఆర్ తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట, ఉండటానికి ఇల్లు అనే నినాదంలో భాగంగా రూ.2 కిలో బియ్యం తీసుకొచ్చారని వివరించారు.

ఈ పథకం వల్ల ఆ రోజు ఆకలి రాజ్యం పోయిందని, అప్పుడు మా ఊళ్లలో గట్కనే ఉండేదని, గంజిని తాగేవాళ్లమని, ఎవరో ఎందుకు మేమే తినేవాళ్లమని పేర్కొన్నారు. ఈ విషయం గురించి నిరంజన్‌రెడ్డికి తెలియదేమో ఆనాడు ధమ్ బిర్యానీ ఎక్కడ దొరుకుతుందో చెప్పాలని మహబూబ్‌నగర్‌లో ధమ్ బిర్యానీ దొరికిందా? ఆయన ప్రశ్నించారు.

ఆనాడు ధమ్ బిర్యానీ ఓల్డ్ సిటీలో కొన్ని చోట్ల ఉంటే అది బీదలకు ఎలా అందుబాటులోకి ఉంటుంది? ప్రశ్నించారు. వాస్తవ పరిస్థితులను మర్చిపోవద్దు, కారంతో ముద్ద తిని ఆకలి తీర్చుకున్న రోజులవి, దొరలకు కూడా ఆనాడు సన్న బియ్యం దొరికేది కాదని, రాజహంస బియ్యం అక్కడడక్కడ దొరుకుతుండేదని పేర్కొన్నారు.

## వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు..
## సునీల్‌యాదవ్ బెయిల్ పిటిషన్ కొట్టివేత

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న కడప జిల్లాకు చెందిన సునీల్ యాదవ్ బెయిల్ పిటిషన్‌ను తెల ంగాణ హైకోర్టు సోమవారం నాడు కొట్టివేసింది. ఈ కేసులో తనకు బెయిలు ఇవ్వాలని సునీల్ యాదవ్ హైకోర్టును కోరగా అతని తరపున వాదించిన న్యాయవాది తన క్లయింట్‌కు ఈ నేరంతో సంబంధం లేదని కోర్టుకు తెలిపారు. అయినప్పటికీ సిబిఐ కోరినట్లుగా సహకరిస్తున్నందున బెయిల్ ఇవ్వాలని కోరారు. అయితే దీనిపై సిబిఐ తరపున వాదించిన న్యాయవాది తీవ్రంగా విబేధించారు.

ఈ కేసు విచారణ కీలక దశకు చేరిందని, ఈ తరుణంలో సునీల్ యాదవ్‌కు బెయిలు ఇవ్వడం సరికాదని, దీని వల్ల అనేక ఇబ్బందులు తలెత్తుతాయని న్యాయవాది కోర్టుకు తెలిపారు.

ఒకవేళ బెయిలు ఇస్తే సునీల్ యాదవ్ సాక్షాలు తారుమారు చేయడంతో పాటు సాక్షులను ప్రభా వితం చేసే అవకాశం వుందని సిబిఐ తరపు న్యాయవాది వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు సునీల్ యాదవ్ బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ సందర్భంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిందితుల వ్యక్తిగత స్వేచ్ఛకన్నా సాక్షుల భద్రత ముఖ్యమని పేర్కొంది.



## మార్చి 2 నుంచి లాసెట్ దరఖాస్తుల స్వీకరణ
### రేపు నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని న్యాయ శాస్త్ర కోర్సులోని 3 సంవత్సరాల, 5 సంవత్సరాల లాకోర్సులో చేరడానికి నిర్వహించే లాసెట్-2023కి సంబంధించిన దరఖాస్తులను మార్చి 2 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రేపు(మార్చి1.. బుధవారం) జారీ చేయనున్నారు. అలాగే పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీలా సెట్-2023 నోటిఫికేషన్‌ను కూడా మార్చి1న జారీ చేయనున్నారు. లాసెట్‌తోపాటు.. పీజీ లాసెట్ పరీక్షను మే 25న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి సోమవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, లాసెట్, పీజీలాసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ బి విజయలక్ష్మి పాల్గొన్నారు. లాసెట్, పీజీలాసెట్ దరఖాస్తులను మార్చి 2 నుంచి ఏప్రిల్ 6 వరకు స్వీకరిస్తారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను రేపు(మార్చి1న) జారీ చేస్తారు.

## రేపు ఇసెట్ నోటిఫికేషన్
### మార్చి 2 నుంచి దరఖాస్తుల స్వీకరణ.. మే 20న పరీక్ష

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఆరాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో బీఈ, బీటెక్, బీ ఫార్మసీ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్-2023కి సంబంధించిన నోటిఫికేషన్‌ను మార్చి 1న జారీ చేయనున్నారు. మార్చి 2 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. మే 20న పరీక్షను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్‌ఛైర్మన్ ప్రొఫెసర్ వెంకటరమణ, కార్యదర్శి డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, ఈసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పాల్గొన్నారు. మార్చి 1న ఈసెట్-2023 నోటిఫికేషన్ జారీ కానుంది. మార్చి 2 నుంచి మే 2 వరకు దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తారు. రూ. 500 అపరాధ రుసుంతో మే 8 వరకు, రూ. 2500 అపరాధ రుసుంతో మే 12 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు.

## సహకార, అర్బన్ బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ కొరడా
### సూర్యాపేట అర్బన్ బ్యాంక్‌కు రూ.2 లక్షల జరిమానా

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దేశంలోని సహకార, అర్బన్ బ్యాంక్‌ల ఆర్థిక లావాదేవీలను రిజర్వు బ్యాంక్ చేపట్టిన తనిఖీలో పలు లొసుగులు వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణతో పాటు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు బ్యాంకుల్లో లావాదేవీలు సక్రమంగా లేకుండా ఉన్నట్లు రిజర్వ్ బ్యాంకు తనిఖీలో బయటపడింది. ఈ నేపథ్యంతో తెలంగాణలోని జిల్లా కేంద్రం సూర్యాపేట్‌లో సుధా సహకార అర్బన్ బ్యాంకు కార్యకలాపాలు సక్రమంగా లేవని 2 లక్షల రూపాయల జరిమానా విధించింది. సహకార అర్బన్ బ్యాంకుకు డైరక్టర్లతో పాలకమండలి ఉంటుంది. రిజర్వు బ్యాంక్ నిబంధన ప్రకారం పాలకమండలిలోని డైరక్టర్లు సంబంధిత బ్యాంకులో ఎటువంటి రుణాలు తీసుకోకూడదు. అలాగే రుణ పరిమితికి మించి ఎవరికీ రుణాలు మంజూరు చేయకూడదు. అయితే సుధా సహకార అర్బన్ బ్యాంకులో డైరక్టర్లు రుణాలు తీసుకోవడమే కాకుండా, ఇతర ఖాతాదారుల్లోని కొందరికి పరిమితికి మించి రుణాలు ఇచ్చినట్లు రిజర్వ్ బ్యాంకు తనిఖీలో తేలింది. 2018-19, 2019-20 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన కార్యకలాపాల్లో లొసుగులు ఉండడంతో వాటిపై వివరణ ఇవ్వాలని రిజర్వ్ బ్యాంక్ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. దీనిపై సుధా బ్యాంకు పాలకమండలి ఇచ్చిన వివరవణ సక్రమంగా లేకపోవడంతో 2 లక్షల రూపాయల చొప్పున జరిమానా విధిస్తున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఉత్తర్వులు వెలువరించింది. అదేవిధంగా మహారాష్ట్రలోని జలగామ్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో తనిఖీల సందర్భంగా నిబంధనల ఉల్లంఘన బయటపడటంతో 1.50 లక్షల రూపాయలను, ఇదే రాష్ట్రంలోని వైజాపూర్ మర్చంట్స్ సహకార బ్యాంకులో రుణాలు తీసుకుని ఎగవేసిన ఖాతాదారులపై చర్యలు తీసుకోనందుకు 4 లక్షల రూపాయల చొప్పున జరిమానా విధించింది.

# ఉత్తమ ప్రణాళికలే ప్రగతికి పునాది



## ప్రణాళిక, అర్థ గణాంక శాఖ అధికారులతో వినోద్‌కుమార్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల రూపకల్పనలో, అమలులో, ఫలితాల సాధనలో రూపొందించే ఉత్తమ ప్రణాళికలే ప్రగతికి పునాదులు వేస్తాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయనపల్లి వినోద్‌కుమార్ అన్నారు. సోమవారం ప్రణాళిక, అర్థ గణాంక శాఖ ఉన్నతాధికారులు, సెంటర్ ఫర్ ఎఫెక్టివ్ గవర్నెన్స్ ఆఫ్ ఇండియన్ స్టేట్స్ (సీఈజిఐఎస్), కాకతీయ గవర్నెన్స్ ఫెలో(కేజిఎఫ్)లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వినోద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో ప్రజలకు సమర్థవంతంగా అందే విధంగా ప్రణాళికా బద్దంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుకోసం రాష్ట్రంలో కీలకమైన ప్రణాళిక, అర్థ గణాంక శాఖ అధికారులు, సీజీఎస్, కేజీఎఫ్ బృందాలు ఉత్తమ ప్రణాళికలతో పని చేయాలని, అప్పుడే ప్రగతికి గట్టి పునాదులు పడతాయని వినోద్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ప్రణాళికా శాఖ పట్ల సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా అధికారులు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని వినోద్‌కుమార్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వినోద్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఆర్థిక, ప్రణాళికా శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు జరుగుతున్న తీరు తెన్నులను సూక్ష్మ స్థాయిలో పరిశీలించి పక్కాగా నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆర్థిక, ప్రణాళికా శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావుతో పాటు అమెరికా కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కార్తిక్ మురళీధరన్, అర్థ గణాంక శాఖ డైరెక్టర్ దయానంద్, రాష్ట్ర ప్రణాళికా అభివృద్ధి సొసైటీ పర్యవేక్షణ అధికారి రామకృష్ణ, సలహాదారు రామభద్రం, సిఈజిఐఎస్, కేజిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎస్పీడిసిఎల్‌కు రూఫ్‌టాప్ ఎనర్జీ అవార్డు

**హైదరాబాద్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ఎస్పీడీసీఎల్‌కు సోలార్ రూఫ్ టాప్ ఎనర్జీ సిల్వర్ కేటగిరీలో మొదటి అవార్డు లభించింది. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 3వ గ్రీన్ ఊర్జా అవార్డ్స్ అండ్ కాన్ఫెరెన్స్‌లో ఎస్పీడీసీఎల్‌కు అందచేశారు.

సంప్రదాయ వనరులైన బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి సంస్థలపై భారం పడకుండా, పంపిణీ నష్టాలు తగ్గించడం, సౌర విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా చేసిన కృషికిగాను ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు సంస్థ పౌరసంబంధాల విభాగం అధికారులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సిఎండి రఘుమారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నాటికి 71 మెగావాట్లు ఉన్న సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యం ఇప్పుడు 5748 మెగావాట్లకు చేరిందన్నారు. అలాగే 0.45 మెగావాట్లు మాత్రమే ఉన్న సోలార్ రూఫ్ టాప్ నెట్ మీటరింగ్ స్థాపిత సామర్థ్యం 259 మెగావాట్లకు చేరినట్లు చెప్పారు.

## కేంద్ర మాజీ మంత్రి శివశంకర్ సేవలు చిరస్మరణీయం: ఎంపి రవిచంద్ర

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** న్యాయకోవిదుడిగా, కేంద్ర మంత్రిగా స్వర్గీయ పుంజాల శివశంకర్ దేశానికి, దళిత బహుజన సమాజానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కొనియాడారు. శివశంకర్ 6వ వర్ధంతి సందర్భంగా ఎంపీ రవి చంద్ర, సర్దార్ పుటం పురుషోత్తం పటేల్ తదితరులు ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన కార్య క్రమంలో మాట్లాడుతూ విదేశాంగ, మానవ వనరుల అభివృద్ధి, న్యాయ, పెట్రోలియం శాఖల మంత్రిగా శివశంకర్ చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు.

## మెడికో ప్రీతి ఆత్మహత్యకు కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**హైదరాబాద్ ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** పీజీ వైద్య విద్యార్థిని డాక్టర్ ప్రీతి ఆత్మహత్యకు కారణమైన నిందితుడు సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని పలు విద్యార్థి సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. విద్యార్థిని కుటుంబాన్ని ఆదుకోవాలని కోరాయి. భవిష్యత్‌లో ఇటువంటి ఘటనలు జరగకుండా కఠినమైన ర్యాగింగ్ నిరోధక చట్టాలను తీసుకురావాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేశారు. కెఎంసీ విద్యార్థినీ ప్రీతి మరణం బాధాకరమని.. ఆమె మృతకి భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు సంతాపం తెలిపారు. ర్యాగింగ్ ఘటనలు రాష్ట్రంలో పెరుగుతున్నాయని.. ఘటనల నేపథ్యంలో కఠినమైన చర్యలు తీసుకోకపోవడంతోనే ఇటువంటి సంఘటనలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

**బాధితురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**

**ర్యాగింగ్ నియంత్రణకు కఠిన చట్టాలు తేవాలి**

**ప్రభుత్వాన్ని విద్యార్థి సంఘాలు డిమాండ్**

ప్రీతి ఆత్మహత్యకు కారణమైన నిందితుడిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కెఎంసీ సూపరింటెండెంట్‌తోపాటు ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ర్యాగింగ్ వేధింపులు భరించలేక విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం బాధకరమన్నారు. వరంగల్ కెఎంసీలో చదువుతున్న గిరిజన పీజీ విద్యార్థిని ప్రీతి మరణానికి కారణమైన అసిఫ్ షఫీని.. ఘటనపై ఉదాసీనంగా వ్యవహారించిన అధికారులను కఠినంగా శిక్షించాలని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ డిమాండ్ చేశారు. సీనియర్ వేధింపులను భరించలేక ప్రీతి ఆత్మహత్య చేసుకొని మరణించడం బాధాకరమన్నారు. ప్రీతి కాలేజీ అధికారులకు వేధింపులపై ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోకపోవడంతోనే ఈ ఘటనలు జరిగాయన్నారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 1997 ర్యాగింగ్ నిరోధ చట్టం, 2009 సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్‌ను రాష్ట్రంలోని ఉన్నత విద్యా సంస్థల్లో అమలు చేయడంలో అలసత్వం వ్యవహారించడం వల్లనే ర్యాగింగ్ ఘటనలు జరుగుతున్నాయని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

2022 సంవత్సరంలో రాష్ట్రం నుంచి 32 ర్యాగింగ్ కేసులు యూజీసీకి ఫిర్యాదులు వచ్చినట్టు కేంద్ర మానవ వనరుల శాఖ తెలిపిందని విద్యార్థి సంఘాల నాయకులు గుర్తు చేస్తున్నారు. ఉన్నత విద్యా సంస్థల్లో ర్యాగింగ్ సంస్కృతిని తరిమికొట్టేందుకు యూజీసీ, ర్యాగింగ్ మార్గదర్శకాలను పాటించేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

## బిజెపి రాష్ట్ర ముఖ్యనేతలకు అమిత్‌షా పిలుపు
### ఢిల్లీకి పయనమైన నేతలు, నేడు మధ్యాహ్నం భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 27:** తెలంగాణ రాష్ట్రంపై బిజెపి దృష్టి మరింత పెరిగింది. ఇప్పటికే రాష్ట్రానికి చెందిన నేతలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణపై ఎప్పటికప్పుడు బిజెపి జాతీయ సీనియర్ నేత, కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా దిశానిర్దేశం చేస్తున్నారు. ఇందులో భాగంగా అమిత్ షా రాష్ట్ర నేతలకు ఢిల్లీకి రావాలంటూ సమాచారం ఇచ్చారు. మంగళవారం ఉదయం కల్లా ఢిల్లీకి రావాలని సూచించినట్లు తెలుస్తోంది. ఇక రాష్ట్ర బిజెపి ముఖ్యనేతలు సోమవారం సాయంత్రమే ఢిల్లీకి పయనమయ్యారు.

మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాతో వారు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై అమిత్‌షా వారితో చర్చించనున్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాలపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయనున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా అధికారం సాధించేందుకు పక్కా ప్లాన్ వేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయానికల్లా... ఢిల్లీ నుంచి తెలంగాణలో వరుస పర్యటనలు ఉండనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో రూపొందించిన త్రిముఖ వ్యూహం సక్సెస్ కావడంతో.. ఇక తెలంగాణలోనూ ఈ ప్లాన్‌నే అమలు చేయాలని ఆ పార్టీ వ్యూహాలు రచిస్తోంది.

ఇప్పటికే బండి సంజయ్ పాదయాత్ర గ్రామాల్లోకి వెళ్లగా... తాజాగా ప్రజా గోస.. బిజెపి భరోసా లాంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాలకు మంచి గుర్తింపు వచ్చిందనే బిజెపి నేతలు భావిస్తున్నారు. ఇక తెలంగాణలో ఇప్పటికే కేంద్ర మంత్రులు పర్యటనలు ప్రారంభించారు. త్వరలో తెలంగాణకు ప్రధాని నరేంద్రమోడీ మరోసారి వచ్చే అవకాశం కూడా ఉంది.

# అంతా గర్వపడేలా చేశావ్ చరణ్: నాగబాబు

రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన ఆర్‌ఆర్‌ఆర్ మూవీ ఇంటర్నేషనల్ రేంజ్‌లో క్రేజ్‌ను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.. ఇప్పటికే పలు అంతర్జాతీయ పురస్కారాలను ఈచిత్రం అందుకుంది.. ఇటీవల హాలీవుడ్ క్రిటిక్స్ అసోసియేషన్ అవార్డులను కూడ సొంతం చేసుకున్న సంగతి విదితమే.. ఈచిత్రంతో ఇంటర్నేషనల్ రేంజ్‌కు చేరిన రామ్‌చరణ్‌ను పలువురు ప్రముఖులు, సినీ ప్రముఖులు అభినందించారు.. ఈమేరకు సంతోషం వ్యక్తం చేస్తూ మెసేజ్‌లు పోస్ట్‌చేస్తున్నారు.



తాజాగా ప్రముఖ నటుడు, నిర్మాత, చరణ్ బాబాయి అయిన నాగబాబు స్పందించారు.. రామ్‌చరణ్ ఎదుగుదలపై సంతోషం వ్యక్తం చేశారు. నా ప్రియమైన చరణ్‌బాబు మన కుటుంబ వారసత్వాన్ని అంతర్జాతీయ తీరాలకు నడిపించటం ద్వారా గుర్తింపు తెచ్చుకుని, మా అందరినీ మీరు గర్వపడేలా చేశావ్..లవ్:యూ అంటూ నాగబాబు పేర్కొన్నారు. నాగబాబు చేసిన పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది

# జీవితాంతం గుర్తుంచుకునేలా ట్రిప్


నటనలో ఓవైపు శిఖరాలు దాటు తూనే అభిమానులకు వీలైనంత ప్రేమను అందిస్తున్నారు హీరో విజయ్ దేవరకొండ..ఏటా దేవర సాంటాగా మారి తన అభిమానులకు సంతోషాన్ని పంచే విజయ్ ఈఏడాది 100 మందికి జీవితాంతం గుర్తుంచు కునే జ్ఞాపకాలు అందిం చారు. తన స్నేహితులతో చిన్నపుడు ట్రిప్‌కు వెళ్లిన స్మృతులను గుర్తుచేసుకుంటూ తన దగ్గర సరైన సంపాదన లేనపుడు ఆ ట్రిప్‌కి తన స్నేహితులు తనని తీసుకెళ్లటం ఎంత సంతోషాన్నిచ్చిందో తెలిపారు..



అలాంటి సంతోషాన్ని పంచాలనే ఎంపిక చేసిన 100 మంది సామాన్యులను తన సొంత ఖర్చుతో మనాలి ట్రిప్‌కి తీసుకెళ్లమటే కాకుండా తన తల్లిదం డ్రులతోపాటు వెళ్లివారితోసమయం గడిపారు. తాజాగా ఆ ట్రిప్‌కు సంబంధించిన గ్లింప్స్‌ను విజయ్ తన హ్యాండిల్‌లో పోస్ట్ చేయగా, అందులో ట్రిప్‌లో భాగమైనానందం, విజయ్ మీద తన ప్రేమ, కృతజ్ఞత, తమ జీవితంలో ఈ ట్రిప్ ఎంత ముఖ్యమో తెలియజేశారు. చివర్లో అందరూ ఎమోషనల్ అయి విజయ్‌ను హగ్‌చేసుకోవటం ఆ 100 మంది ఒకరికొకరు ఎమోషనల్‌గా దగ్గరవ్వటం కన్పించింది.

# 'మైఖేల్'కు అనూహ్య స్పందన

యంగ్ టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ హీరోగా దివ్యాన్షా కౌశిక్ హీరోయిన్‌గా నటించిన చిత్ర ం మైఖేల్. ఈచిత్రానికి రంజిత్ జయకోడి దర్శకత్వం వహించారు.. సందీప్ నుంచి ఎన్నో అంచనాల మధ్య వచ్చిన పాన్‌ఇండియా సినిమా ఇది. ఈచిత్రం ఇపుడు ఓటిటిలోకి వచ్చేసింది.. తెలుగు స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ 'ఆహా'లో రిలీజ్ అయిన ఈచిత్రం ఇపుడు మాసివ్ రెస్పాన్స్‌ను



దకి ్కంచుకుంటోంది.. ఈనెల 24న స్ట్రీమింగ్‌కు వచ్చిన ఈసినిమా ఇపుడు 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను నమోదుచేసి ఓటిటిలో తన సత్తా చాటుకుంటోంది.. ఈచిత్రంలో మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి, గౌతమ్ మీనన్ కీలకపాత్రల్లో నటించారు. ఇందులో వరుణ్‌సందేశ్ విలన్‌గా కన్పించారు.

# 'సార్' తెలుగులో సెన్సేషన్ క్రియేట్

తమిళ స్టార్ హీరో ధనుష్ హీరోగా రూపొందిన తాజా చిత్రం సార్.. వెంకీ అట్లూరి ఈచిత్రాన్ని తెరకెక్కించారు. తమిళంలో 'వాది'గా రిలీజ్ అయ్యింది. ఈచిత్రం ధనుష్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్‌హిట్ దిశగా దూసుకుపోతోంది. అంతేకాదు తెలుగులో ఈసినిమా సెన్సే షనల్ రన్‌ను నమోదుచేస్తున్నట్టు



ట్రేడ్‌వర్గాల సమాచారం. తెలుగులో ఈసినిమా ఈ ఏడాది వచ్చిన సినిమాలను క్రాస్ చేసిందని తెలిసింది.. అయితే తమిళరంగంలో ఈఏడాది బిగ్ హిట్‌గా నిలిచింది.. ఈచిత్రానికి జీవి ప్రకాష్ సంగీతం అందించారు. ఈచిత్రంలో ధనుష్‌కు జోడీగా సంయుక్తామీనన్ నటించింది. ప్రముఖ నటులు సముద్రఖని,తనికెళ్ల భరణి కీలకపాత్రల్లో నటించారు. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి.

# ఓటీటీలోకి వచ్చేసింది.

టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ మరో కీలక పాత్రలో నటించిన బ్లాక్‌బస్టర్‌మూవీ 'వాల్తేరు వీరయ్య'.. కొల్లి బాబీ ఈచిత్రాన్ని తెరకెక్కించారు. సంక్రాంతి కానుకగా విడుదలై టాలీవుడ్‌లో మొదటి బ్లాస్టింగ్ హిట్‌గా నిలిచింది.. మెగాస్టార్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్స్, లాభాలు ఇచ్చిన సినిమాగా ఇది నిలిచింది. 50 రోజుల



దిశగా ఈచిత్రం దూసుకెళ్తోంది.. ఈ గ్యాప్‌లో ఓటిటి రిలీజ్ డేట్‌ను కూడ ఫిక్స్ చేశా రు.ఈ చిత్రం స్ట్రీమింగ్ యాప్ నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చింది. కాగా సోమవారం నుంచి అదిరేటి ట్రీట్ ఇవ్వటం ప్రారంభించింది.. దేవిశ్రీ ప్రసాద్ ఈచిత్రానికి సంగీతం అం దించారు. శ్రుతిహాసన్ , కేథరిన్ థ్రెస్సా హీరోయిన్లుగా నటించారు. మైత్రీమూవీ మేకర్స్ ఈచిత్రాన్ని నిర్మించింది.



# నెవర్ బిఫోర్.. ఎవర్ ఆఫ్టర్!

కర్ణాటక సుందరాంగి రష్మిక మందన్న కన్నడ మూవీతో హీరోయిన్‌గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది కానీ .ఆమెకు పూర్తిస్థాయిస్టార్ హీరోయిన్ హోదాను తెచ్చి ఇచ్చింది తెలుగు పరిశ్రమే .. తెలుగులో వరుసగా సూపర్‌హిట్లు అందుకున్న ఈ వయ్యారి వెంటనే బాలీవుడ్ కు పయన మైంది.. బాలీవుడ్ లోనూ వరుస ప్రాజెక్టులు అందిపుచ్చు కుం టోంది..ఇదిలా ఉంటే తాజాగా జీ సినిమా అవార్డులు -2023 ఈవెంట్‌లో ఈ అమ్మడు తళుక్కుమని మెరిసింది.. ఈ ఈవెంట్‌లో ఒక ఆఫ్ షోల్డర్‌లెస్ మినీడ్రెస్‌తో ఒక రాణి గెటప్‌లో రెడ్ కార్పెట్‌పై వాక్ చేసింది.. ఆమె డ్రెస్సు దెబ్బకి నెటిజన్లతో పాటు ఈవెంట్ హాజరైన అందరూ ఒక్కసారిగా ఆశ్చర్య పోయారు. రషిమక గతంలో ఫ్యాషన్‌డ్రెస్‌లు ధరించినప్పటికీ ఇపుడు 'నెవర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్ ' అన్న రీతిలో ఉందని అంటున్నారు.. బ్లాక్ కలర్ డ్రెస్‌లో కన్పిస్తూ ఈ భామ సొగసును వడ్డించింది.. ఇకఅభిమానులైతే ఆమె లుక్‌కు ఫిదా అవుతున్నారు. అసలే వేసవికాలంలో .. అందులో ఎండలు ముదిరి ఉక్కబోస్తుంటే.. ఈ ఈవెంట్‌కు వచ్చిన ఈ భామ మరింత వేడి పెంచేస్తోందనే కామెంట్లు విన్పిస్తున్నాయి

# 'ఆర్‌ఆర్‌ఆర్' రీరిలీజ్ ట్రైలర్



యంగ్‌టైగర్ ఎన్టీఆర్, మెగాపవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోలుగా నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ ఆర్‌ఆర్‌ఆర్. రాజమౌళి తెరకెక్కించిన తీరుతో ఈచిత్రం ఇంటరే ్నషనల్‌స్థాయిలో పలు ప్రతిష్టాత్మక అవార్డులను దక్కించుకున్న సంగతి తెలిసిందే.. గత ఏడాది మార్చి 24న ఈచిత్రం విడుదలై ప్రపంచ వ్యాప్తంగా పెద్ద సంచలన విజయం సాధించింది.. ఈమూవీ దాదాపు రూ. 1200 కోట్ల పైచిలుకు కలెక్షన్లను దక్కి ంచు కుంది.. కాగా ఈమూవీని మరోసారి ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.. ఈమేరకు మేకర్స్ అన్నిఏర్పాట్లు సిద్ధం చేశారు. మార్చి 3న దాదాపుగా 200పైగా థియేటర్లలో ఈమూవీ రీరిలీజ్‌కానుంది.. రీ రిలీజ్‌ట్రైలర్‌ను సోమవారం సాయంత్రం మేకర్స్ విడుదలచేశారు.

# 'కబ్జా' టీంకు పవర్‌స్టార్ విషెస్

కన్నడ నుంచి వస్తున్న సినిమాలు ప్రస్తుతం పాన్‌ఇండియా స్థాయిలో ఒకింత అదరగొడుతున్నాయి. కేజీఎఫ్, కాంతారా, తర్వాత ఇపుడు పాన్‌ఇండియా స్థాయిలో మంచి అంచనాలు సెట్ చేసుకున్న మరో చిత్రం కబ్జా సిద్ధంగా ఉంది.. మరి స్టార్ అండ్ వెర్సటైల్ హీరో ఉపేంద్ర మెయిన్ లీడ్‌లో కిచ్చా సుదీప్ కూడ మరోకీలకపాత్రలో దర్శకుడు ఆర్.చంద్రు ఈచిత్రాన్ని తెరకెక్కించారు.. టీజర్, సాంగ్స్‌కు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. కన్నడ నుంచి నెక్ట్స్ వచ్చి సెన్సే షన్‌ను రేపిన సినిమాగా



ఇది నిలిచింది. తాజాగా కర్ణాటకలో సినిమా నుంచి మరోసాంగ్‌ను లాంచ్ చేశారు. ఈ ఈవెంట్‌లో దర్శకుడు ఓ సర్‌ప్రైజింగ్‌ను అభిమానులతపంచుకున్నారు. ఈసినిమా కోసం మొత్తం యూనిట్‌కు పవర్‌స్టార్‌పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారని అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియ జేస్తున్నామని పేర్కొన్నారు.

# కేంద్ర మంత్రికి మెగాస్టార్, 'కింగ్' సత్కారం

టాలీవుడ్ సీనియర్ నటులు మెగాస్టార్ చిరంజీవి,. 'కింగ్' నాగార్జున ఆసక్తికరమైన సినిమాలు చేస్తూ తాజాగా ఆసక్తికరమైన ఫొటోతోపంచుకున్నారు. కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్‌ను చిరంజీవి, నాగార్జున కలిశారు. ఈసందర ్భంగా కేంద్రమంత్రిని శాలువా కప్పి సత్కరించారు.



ఇండియన్ మూవీస్‌తోపాటు ఇతర అంశాలపై నా సోదరుడు నాగార్జునతోకలిసి మాట్లాడటం ఆనందంగా ఉందని చిరంజీవి పేర్కొన్నారు. ఈ సందర్భానికి సంబంధించిన ఫొటోలు కొన్ని వైరల్ అవుతున్నాయి.

# ఇళయరాజాను కలిసిన 'కస్టడీ' టీం

అక్కినేని నాగచైతన్య, వెంకట్ ప్రభు క్రేజీకాంబినేషన్‌లోరూపొందుతున్న ప్రతిష్టాత్మక తెలుగు, తమిళ ద్విభాషా చిత్రం కస్టడీ... శ్రీనివాస సిల్వర్‌స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస చిట్టూరి ప్రతి ష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఇటీవలే షూటింగ్ పూర్తిచేసుకుంది. రపస్తుతం యూనిట్ పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది.. కాగా, లెజెండరీ కంపోజర్ ఇళయరాజా రాజా లైవ్ ఇన్ కాన్సర్ట్ కోసం హైదరాబాద్ వచ్చారు. కస్టడీ యూనిట్ ఆయన్ని కలుసుకుని అభినందించింది..



నాగచైతన్య ఫొటోలను షేర్ చేస్తూ బాయ్ మూమెంట్‌ను పంచుకున్నారు.. మాస్ట్రోఇళయరాజా సర్‌ని కలవటం గొప్ప సంతోషాన్నిచ్చింది. ఆయన పాటలు వింటూ జీవితంలోచాలా ప్రయాణాలు చేశాను. ఇపుడు రాజాసర్ కస్టరీ చిత్రం కోసం కంపోజ్ చేయటం చాలా ఆనందంగా ఉందని అని అన్నారు. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది.. అరవింద్‌స్వామి విలన్‌పాత్రలోనటిస్తున్నారు. ప్రియమణి పవర్‌ఫుల్‌పాత్రలో కని ్పంచనున్నారు. శరత్‌కుమార్, సంపత్‌రాజ్, ప్రేమ్‌జీ, వెన్నెల కిశోర్, ప్రేమి విశ్వనాథ్ తదితరులు నటిస్తున్నారు. నాగచైతన్య కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రాల్లో కస్టడీ ఒకటి.. అత్యుత్తమ నిర్మాణవిలువలు , సాంకేతిక ప్రమాణాలతో ఈసినిమా రూపొందుతోంది.. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును పవన్‌కుమార్ సమర్పిస్తున్నారు. అబ్బూరి రవి డైలాగులు అందిస్తు న్నారు.ఈచిత్రం మే12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలకానుందని మేకర్స్ తెలిపారు.

# ఎదురాయే గురువైన దైవం..



టాలీవుడ్‌లో టాలెంటెడ్ డైరెక్టర్లలో హరీశ్ శంకర్ కూడ ఉన్నారు. సినిమాల విషయంపక్కన పెడితే సోషల్‌మీడియాలో ఆయన చాలా యాక్టివ్‌గా ఉంటారనే సంగతి తెలి సిందే..తాజాగా ఆయన సరికొత్త పోస్ట్‌ను షేర్ చేశారు. సంగీత దిగ్గజం, ఇళయ రాజాతోఉన్నఫొటో అది.. రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ కూడ ఈ ఫొటోలో కన్పిస్తున్నారు. 'ఎదురాయే గురువైన దైవం.. ఎదలాయే మంజీర నాదం' అంటూ ఈ ఫొటోకి క్యాప్షన్ పెట్టారు. అంతేకాదు ఈ అవకాశం కల్పించిన రాక్‌స్టార్ దేవిశ్రీకి థాంక్స్ తెలిపారు. 'వే వేల కృతజ్ఞతలు, జన్మంతా గుర్తుండిపోయే జ్ఞాపకాన్ని ఇచ్చారు..అంటూ పేర్కొన్నారు. దేవిశ్రీ, హరీశ్ శంకర్ కాంబోలు పలు సినిమాలు వచ్చాయి. కాగా హరీశ్ శంకర్ తదుపరి మూవీ పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌తో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చేస్తున్నారు. ఈచిత్రానికి దేవిశ్రీ సంగీతం అందిస్తున్నారు.

# రిలీజ్ డేట్ వాయిదా

స్వాతిముత్యం సినిమాతో డీసెండ్ డెబ్యూ అందు కున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్.. నటుడిగా మంచి మార్కులు అందుకు న్నారు. ఇక నెక్ట్స్ హీరోగా ఆయన చేసిన తాజా చిత్రం' నేను స్టూడెంట్ సార్'.. దర్శకుడు రాఖీ ఉప్పలపాటి తెరకెక్కించారు.. ఈసినిమా మంచి థ్రిల్లర్‌గా తెరకెక్కగా ఆ మధ్య వచ్చిన టీజర్‌తో సాలిడ్ రెస్పాన్స్ అందుకుంది.. దీంతో మేకర్స్ మార్చి10న ఈచిత్రాన్ని విడుదలచేయాలని భావించారు. కానీ ఇపుడు మేకర్స్ సినిమా రిలీజ్ డేట్‌ను వాయిదా వేసినట్టు కన్ఫర్మ్‌చేశారు. కొత్త తేదీని ఇంకా అనౌనన్స్ చేయలేదు.. కానీ సినిమాను వేసవి శెలవుల కానుకగా రిలీజ్‌కు సిద్ధం చేస్తున్నట్టు పేర్కొన్నారు.. అయితే త్వరలో తాజా రిలీజ్ డేట్‌పై క్లారిటీ రానుంది.. ఈ చిత్రంలో అవంతిక హీరోయిన్‌గానటిస్తోంది. మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.



# క్యారెట్ నూనెతో చర్మ సౌందర్యం

**ఈ కాలంలో చర్మసౌందర్య పరిరక్షణకు క్యారెట్‌తో ఇంట్లోనే నూనె, క్రీములు తయారుచేసుకోవచ్చు. ముఖచర్మాన్ని ఆరోగ్యంగా మెరిసేలా చేయొచ్చు.**

ఒక క్యారెట్ దుంపను శుభ్రపరిచి చిన్నగా తురుముకోవాలి. 50 గ్రాముల వర్జిన్ కొబ్బరి నూనెను పొయ్యిపై ఉంచి రెండు చెంచాల బాదంనూనె కలిపి గోరువెచ్చగా అయిన తర్వాత క్యారెట్ తురుమును వేసి కాసేపు మరగనిచ్చి దించాలి. చల్లార్చి వడకట్టి,



రెండు ఈ విటమిన్ క్యాప్సూల్స్ ఆయిల్, రెండు చుక్కల లావెండర్ ఆయిల్ కలిపి పొడి గాజు సీసాలో నింపి ఫ్రిజ్‌లో భద్రపరిస్తే నెలరోజులు నిల్వ ఉంటుంది. రాత్రి నిద్రపోయే ముందు రెండు చుక్కల నూనెను ముఖానికి మృదువుగా రాసి ఇంకనివ్వాలి. ఉదయాన్నే ముఖాన్ని శుభ్రపరిస్తే చాలు. ఇలా రెండు వారాలు చేస్తే చర్మం కాంతిమతమవుతుంది. ఇందులోని బీటా కెరోటిన్, ఎ,సి విటమిన్లు చర్మానికి కావాల్సిన పోషకాలను అందిస్తాయి. కొల్లాజెన్ ఉత్పత్తిలో తోడ్పడి మృదుత్వాన్ని అందిస్తాయి. కంటి కింద నలుపుచారలు, పెదవుల చుట్టూ ఏర్పడే నల్లని మచ్చలు, గీతలు, ముడతలను పోగొడతాయి. కొబ్బరి నూనె ముఖచర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. ముంజేతులకు, మెడకు కూడా ఈ నూనె రాస్తే, ముఖచర్మ వర్ణంతో సమానంగా కనిపిస్తాయి.

**బంగాళాదుంపను కలిపి..** ఒక క్యారెట్, బంగాళాదుంపలను శుభ్రపరిచి తురుముకోవాలి. అలాగే ఒక నిమ్మకాయపై తొక్కను చిన్నగా తురమాలి. ఈ మూడు తురుములను మెత్తని వస్త్రంలో వేసి రసం తీయాలి. నాలుగు చిన్నచెంచాల ఈ మిశ్రమంలో నాలుగు టేబుల్‌స్పూన్ల కలబంద గుజ్జు, మూడు చిన్న చెంచాల వర్జిన్ కొబ్బరి నూనె వేసి బాగా కలపాలి. చివరగా ఒక ఈ విటమిన్ క్యాప్సుల్, మూడు చుక్కల టీ ట్రీ ఎసెన్షియల్ నూనెలు వేసి మరోసారి కలిపి పొడి గాజుసీసాలో నింపి ఫిజ్‌లో ఉంచితే రెండు వారాలుంటుంది. ఉదయం సాయంత్రం ముఖాన్ని శుభ్రపరిచి ఈ క్రీంను మృదువుగా రాయాలి. నిమ్మకాయ తొక్క చర్మసంబంధిత సమస్యలతో పోరాడుతుంది. మొటిమల మచ్చలు, ముడతలు, పిగ్మెంటేషన్ వంటివాటిని దూరం చేస్తుంది. బంగాళా దుంపలో ఉండే కాటికలేజ్ ఎంజైం నల్ల మచ్చలను మాయం చేసి ముఖాన్ని మెరిపిస్తుంది.

**క్రీంగా...** రెండు క్యారెట్ దుంపలను శుభ్రపరచి తురిమి, రెండు రోజులు ఫ్యాను గాలి ఆరనివ్వాలి. దీన్ని పొడి గాజు సీసాలో వేసి తురుము మునిగేలా వంటకు వినియోగించే వర్జిన్ కొబ్బరినూనె నింపాలి. ఈ మిశ్రమాన్ని 24 గంటల పాటు గది వాతావరణంలో ఉంచి వడకట్టి సమాన పాళ్లలో కలబందగుజ్జును కలిపి బాగా గిలకొట్టి పొడిసీసాలో నింపి ఫ్రిజ్‌లో భద్రపరచుకుంటే చాలు. ఈ క్యారెట్ క్రీంను రాత్రి నిద్రపోయే ముందు ముఖానికి, మెడకు రాసి ఇంకనిస్తే చాలు. ఉదయానికల్లా ముఖం తాజాగా మారుతుంది. వృద్ధాప్య ఛాలను ముందుగానే రాకుండా నిరోధిస్తుంది.

# ఒక్క క్లిక్‌తో మీ అవసరాలను గుర్తించి ..

**ఒకప్పుడు ఉద్యోగం కోసం ఎన్నో ప్రయత్నాలు చేసిన ఆమె నేడు 300 మందికి ఉపాధినిస్తోంది. ఇంటింటి అవసరాలను గుర్తించి తన వ్యాపార చిట్కాతో కోటిన్నర టర్నోవర్ సాధిస్తోంది 'గోఎక్స్‌పర్ట్' సంస్థ నిర్వాహకురాలు చిగురుపాటి స్నేహ సంతోషి. ఒక క్లిక్‌తో మీ అవసరాలను గుర్తిస్తాంటోన్న ఆమె గూర్చి తెలుసుకుందాం.**

జీవనశైలి మార్పులూ, గ్యాడ్జెట్స్ వినియోగం వంటి వాటితో.. ఎప్పటికప్పుడు కొత్త సమస్యలు వస్తున్నాయి. వాటికి పరిష్కారాలను అందించగలిగితే కచ్చితంగా ఆదరణ లభిస్తుందన్న ఆలోచనే వ్యాపారానికి ఊతం ఇచ్చింది. మాది కాకినాడ బిటెక్ చదివి హైదరాబాద్‌లోని ఓ బ్యాంకులో ఉద్యోగంలో చేరా. తర్వాత అజయ్ బాబుతో పెళ్లయ్యింది. ఆయనది విజయవాడ. తను ప్రైవేటు ఉద్యోగి. ఆయన ఉద్యోగరీత్యా నేనూ ఇక్కడికే వచ్చేశా. ఖాళీగా ఉండలేక ఏవో ప్రయత్నాలు చేసిన.. నచ్చిన ఉద్యోగం దొరకలేదు. కానీ ఏదోటి చేయాలి. కుటుంబానికి ఆర్థికంగా ఆసరాగా ఉండాలనే ఆలోచన నిలవనిచ్చేది కాదు. తన సలహాతో కొన్ని వ్యాపార ఆలోచనలు చేశా. ఈలోగా ఉరుములేని పిడుగులా.. కొవిడ్, వేలమంది ఉద్యోగాలు లేక రోడ్డున పడ్డారు. మరోపక్క అత్యవసర సేవలూ అందక ప్రజలూ అవస్థల పాలయ్యారు. అవన్నీ చూసి.. అసంఘటిత రంగాల వారికి ఉపాధి కల్పించేలా, వినియోగదారుల అవసరాలను త్వరితగతిన తీర్చేలా 'గో ఎక్స్‌పర్ట్' అంకుర సంస్థను ప్రారంభించా. వ్యాపారం అంటే మాటలు కాదు.. అందుకే మొదటి నుంచీ ప్రతి అడుగూ ఆచితూచి వేశాం. మా మొదటి పెట్టుబడి 15 లక్షలు. ఇందులో మావారు, నేనూ దాచుకున్న మొత్తం కొంత, మరికొంత రుణం.

**18 విభాగాల్లో....** ప్రతి ఇంట్లో ప్లంబర్, ఎసి టెక్నీషియన్, టైలర్, పెయింటర్ ఇలా ఎవరో ఒక నిపుణుని అవసరం ఉంటుంది. నగరాల్లో వీరిని సంప్రదించడం కష్టం. ఏదో విధంగా సేవలు పొందినా నాణ్యత గురించి బోలెడన్ని సందేహాలు. వ్యక్తిగతంగా ఇలాంటి అనుభవాలు మాకూ చాలా ఉన్నాయి. అవన్నీ దృష్టిలో పెట్టుకుని 18 విభాగాల్లో సేవలు అందిస్తున్నాం. సుమారు 300 మందికి ఉపాధి కల్పిస్తున్నాం. కరోనా రెండో వేవ్ నాటికి.. ఉద్యోగుల ఆరోగ్య రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూనే మా సేవల్ని విస్కృతృతం చేయగలిగాం. ఏ వ్యాపారానికైనా వినియోగదారుల సంతృప్తే ప్రధాన పెట్టుబడి. అందుకే.. వారి సమస్యకి పరిష్కారం చూపేవరకూ మే వెంటే ఉంటాం. ఇలా నాణ్యమైన సేవల వల్లే.. మాపై నమ్మకం ఏర్పడింది. నోటిమాటతోనే వ్యాపారం పెరిగింది. ఇప్పటివరకూ పదివేలకు పైగా కుటుంబాలకు సేవల్ని ఒదించగలిగాం. యాప్, వెబ్‌సైట్‌తో పాటూ సోషల్ మీడియాలోనూ అందుబాటులో ఉంటు న్నాం. మా మొదటి సర్వీస్ ఎసి మరమ్మతు. ఇప్పుడు రోజూ 150 నుంచి 200 వరకూ కాల్స్ అందుకుం టున్నాం.



**ఆరు నగరాల్లో...** విజయవాడతో పాటు హైదరాబాద్, గుంటూరు, కాకినాడ, విశాఖపట్నం, రాజమహేంద్రవరంలో సేవల్ని అందిస్తున్నాం. దేశవ్యాప్తంగా శాఖల్ని విస్తరించే ఏర్పాట్లలో ఉన్నాం. ఆడపిల్లలు వ్యాపారం చేయడం, అందునా అనుభవంలేని రంగంలో అడుగు పెట్టడం కష్టమైన విషయాలే. ముఖ్యంగా ఆయా విభాగాల్లో నైపుణ్యం ఉన్నవారిని గుర్తించి పనిలో పెట్టుకోవడం, వారిని సంస్థతో ఉండేలా చూసుకోవడమే అతి పెద్ద సవాల్. దీనికోసం మార్కెట్లూ, స్థానిక కాలనీల చుట్టూ ఎన్ని సార్లు తిరిగానో లెక్కేలేదు. అన్ని ఇబ్బందులనీ అధిగమించి ఏటా రూ.1.5 కోట్ల టర్నోవర్‌ని అందుకోగలుగుతున్నా. రెండూ, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు పిల్లలున్నారు నాకు. వారి ఆలనా పాలనా చూసుకుంటూనే వ్యాపార లావాదేవిలూ నిర్వహిస్తుంటా. బాధ్యత గల సిబ్బంది, చూయూత నిచ్చే భర్త తోడుగా ఉండటం వల్లే త్వరగా నిలదొక్కుకోగలిగా. ఆడపిల్లలు ఎవరి మీదా ఆధారపడకుండా పనులు చేసుకోవడం, సొంతంగా ఆలోచించడం మొదలు పెడితే చాలు.. వ్యాపారాన్ని కూడా సులువుగా చేసేయొచ్చు. ❑



# కొడితే మొండికేస్తారు..

**పిల్లల అల్లరిని నియంత్రించలేక కొట్టడ తిట్టడం చేస్తారు కొందరు తల్లిదండ్రులు. లేదంటే దేన్నో ఒకదాన్ని బూచిగా చూఇపస్తుంటారు. ఇలాంటి పద్ధతులతో మార్పు రాకపోగా మొండిగా తయారయ్యే ప్రమాదం ఉందంటున్నారు పిల్లల నిపుణులు. అలాకాకూదంటే..**

❖ ఎదుగుతోన్న పిల్లలు.. అన్నీ తెలుసుకోవాలనుకుంటారు గారంగా అడిగినప్పుడు ఇవ్వలేదని ఊరుకోరు. ఏడుపుతోనో, బెదిరింపులతోనో.. బొమ్మలనో, వస్తువులనో సాధించాలనుకుంటారు. ఈ తీరు కొనసాగితే ఇతరుల దగ్గరా ఇలానే ప్రవర్తిస్తారు. అలాకాకూడదంటే.. వారు పేచీ పెట్టినప్పుడు మనసు మళ్లించడానికి ప్రయత్నించండి. అయినా తగ్గకపోతే



ఓపికతో నచ్చ చెప్పండి. లేదంటే.. ఫలానా పని చేస్తేనే ఇస్తా అంటూ.. లక్ష్యాన్ని నిర్దేశించండి. అది పూర్తి చేసే వరకూ కాస్త కఠినంగానే ఉండండి. క్రమంగా వారిలో మార్పు కనిపిస్తుంది.

❖. చిన్నారులపై మీ అభిప్రాయాల్నీ, ఇష్టాయిష్టాల్నీ బలవంతంగా రుద్దొద్దు. స్వేచ్ఛగా అభిప్రయాల్ని చెప్పే అవకాశం కలి ్పంచండి. మనసులో ఉన్న బాధ కోపాన్ని ఏదోరకంగా చెప్పగలిగే పిల్లల్లో మొండి తనం, కోపం తక్కువగా ఉంటాయంటు న్నాయి పరిశోధనలు.

❖ ఎప్పుడైనా పిల్లలు మొండికేస్తుంటే బలవం తంగా వారిని దారిలోకి తెచ్చుకోవాలని చూడకండి. ప్రేమను పంచుతూనే వారి సమస్యను అర్థం చేసుకోండి మీ ఇంట్లో ఎవరైనా తనలానే ప్రవర్తించే వారుంటే ముందు వారిలో మార్పు రావాలి. వారిని చూసి.. చిన్నారులూ అనుసరిస్తారు.

❖. పిల్లల్లో భావోద్వేగాల నియంత్రణతో పాటూ.. కష్టసుఖాలు అర్థం చేసుకునే తీరునీ చిన్నప్పుడే అలవాటు చేయాలి. ఇందుకోసం తమ పనులు తామే చేసుకోవడం అలవాటయ్యేలా చూడండి. తొటివారితో పంచుకోవడం, స్థాయి భేదాలు లేకుండా కలిసిపోవడం వంటివన్నీ తెలియాలి. అప్పుడే మొండి తనం పోయి తోటి వారితో ఎలా మెలగాలో తెలుస్తుంది. ❑

# చెవి రింగుల ఎంపిక ..



**అందంగా కనిపించడానికి దుస్తుల ఎంపిక ఒక్కటే సరిపోదు. వాటి మీదకు నప్పే చెవిపోగులూ ముఖ్యమే అంటారు స్టైలిస్టులు. అప్పుడే తళుకులీనొచ్చని చెబుతారు. చెవులకు ఎలాంటి నగలు ఎంచుకోవాలో చెబుతున్నారిలా..**

◆ చెవి పోగులు ఎన్నున్నా ఇయర్ కఫ్‌ల ప్రత్యేకతే వేరు.. వీటిలో అటు సంప్రదాయ, ఇటు ఆధునిక ఆహార్యాల మీదకు అమరిపోయే డిజైన్లెన్నో ఉన్నాయి. కాస్త చిన్న చెవులు ఉన్న వారు వీటిని పెట్టుకుంటే నిండుగా కనిపించేలా చేస్తాయి.



◆ ఒకప్పుడు అమ్మ, అమ్మమ్మలు మాత్రమే పెట్టుకునే దిద్దులను ఇప్పుడు అమ్మాయిలూ ఇష్టపడుతున్నారు. సింపుల్‌గా, స్టైలిస్ లుక్‌తో ఉండే రకాలని ఎంచుకుని హుందాగా కనిపిస్తున్నారు.






ఆఫీసులకు ఇవి బాగా నప్పుతాయి. ముఖ్యంగా ముత్యం, స్టోన్ వంటివి పొదిగిన దిద్దులు.. కఫ్తాన్‌లూ, కాలర్ లేని టాప్‌లూ, ట్యాంక్‌టీలకు జతగా మెప్పిస్తాయి. అదే సంప్రదాయ రకాల మీదకైతే స్టేట్‌మెంట్ స్టోన్ స్టడ్స్ అదిరిపోతాయి.



◆. మోనో క్రొమాటిక్ (ఏకరంగు) దుస్తుల మీదకు స్టోన్ హూప్స్, షోల్డర్‌డస్టర్ ఇయర్ రింగ్స్ బాగుంటాయి. అచ్చంగా స్టడ్స్‌ని ఎంచుకోవాల్సి వస్తే కాస్త పెద్ద పరిమాణంలో ఉండేవి తీసుకోండి. ఇవి కాక్‌టెయిల్ పార్టీల వేళ చూపు తిప్పుకోనివ్వకుండా చేస్తాయి. సంప్రదాయ దుస్తుల మీదకు చిన్న రింగులు, దిద్దులు, జుంకాలు బాగుంటాయి. రాత్రిపూట జరిగే వేడుకలకు క్రిస్టల్స్, రాళ్లతో చేసినవి పెట్టుకుంటే ఆ అందమే వేరు. ❑





# ఖస్తా కచోరీ



**కావాల్సినవి :** మైదా-రెండు కప్పులు, నెయ్యి-రెండు పెద్ద చెంచాలు. నూనె-పెద్ద చెంచా, ఉప్పు-తగినంత, నీళ్లు- సరిపడా

ఫిల్లింగ్ కోసం : పెసరపప్పు- అరకప్పు, కారం -రెండు చెంచాలు, ఆమ్‌చూర్ పొడి, చాట్ మసాలా, ధనియాల పొడి-చెంచా చొప్పున, నల్లుప్పు-కొద్దిగా, నీళ్లు- తగినన్ని.

**తయారీ :** వెడల్పాటి గిన్నెలో మైదా, ఉప్పు, నెయ్యి, నూనె వేసి కలపాలి. కొన్ని కొన్ని నీళ్లు పోస్తూ చపాతీ పిండిలా కలపాలి. ఈ ముద్దను అరగంట పక్కన పెట్టాలి. గిన్నెలో పెసరపప్పు వేసి నీళ్లు పోసి రెండు గంటలు నానబెట్టాలి. ఆ తర్వాత నీళ్లు వంపేసి పప్పును బరకగా మిక్సీ పట్టుకోవాలి. పొయ్యి వెలిగించి పాన్ పెట్టి నెయ్యి వేయాలి. అది వేడయ్యాక పప్పు మిశ్రమాన్ని వేసి వేయించాలి. ఇందులో ఉప్పు, కారం, ధనియాల పొడి, నల్లుప్పు, చాట్ మసాలా, ఆమ్ చూర్ పొడి వేసి చిన్నమంటపై మరికాసేపు తడి అంతా ఇగిరిపోయే వరకు వేయిస్తూనే ఉండాలి. కాస్తంత నూనె చేరిస్తే అడుగు అంటదు. ఇలా తయారుచేసిన మిశ్రమాన్ని పక్కన పెట్టి చల్లార్చాలి. చిన్న చపాతీలా చేసి వాటి మధ్యలో పెసరపప్పు మిశ్రమాన్ని వేసి అన్ని వైపులా మూసేసి వడి తపి ్ర అదనపు పిండిని తీసేయాలి. ఇప్పుడు ఈ ముద్దను కాస్తంత వెడల్పుగా కచోరీలా చేసి కాగే నూనెలో వేసి చిన్నమంటపై రెండు వైపులా గోల్డెన్ బ్రౌన్ రంగు వచ్చేవరకు డీప్ ఫ్రై చేసుకోవాలి.

# చెలి చిట్కా



వారంలో ఒక రోజు ఆహారంలో భాగంగా ఘన పదార్థా లను మానేసి, కేవలం ద్రవపదా ర్థాలను మాత్రమే తీసుకోవాలి. ఇలా చేస్తే, శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. ఇందుకు నిమ్మరసం, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, తాజా పండ్ల రసాలు తాగాలి. అలాగే పండ్లు మాత్రమే తినడం వల్ల కూడా శరీరంలో మలినాలు వెలుపలికి పోతాయి. ❑

# ఆ బాధలకు చెల్లు !

చలికి వణుకుతూ.. వేడి వేడి టీ తాగితే భలే హాయిగా ఉంటుంది కదూ. అయితే మామూలు చాయ్‌కి బదులు.. ఈ రోజ్ మసాలా టీ తాగి చూడండి రుచితో పాటూ చక్కటి ఆరోగ్యమూ మీ సొంతం..



1. చిక్కటి పాలల్లో తేయాకు పొడితో పాటు కాసిని ఎండు గులాబీ రేకలూ, చెంచా తులసి పొడి, చిటికెడు దాల్చిన చెక్క పొడి, రెండు యాలకుల్ని వేసి మరిగించాలి. బాగా మరిగిన ఈ వడకట్టిన టీల్లో వేసిన పదార్థాల్లో యాంటీ వైరల్, యాంటీఫంగల్, యాంటీమైక్రోబియల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉండటమే కారణం.

2. నెలసరి నొప్పులతో బాధపడేవారు ఓ కప్పు రోజ్ మసాలా చాయ్‌ని తాగి చూడండి. ఉపశమనం కలుగుతుంది. జీర్ణ ప్రక్రియ వేగంగా సాగుతుంది. ఇందులో వాడే గులాబీల్లో ఉండే విటమిన్ ఎ, సిలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. యాలకుల్లోని యాంటీ ఆక్సిడెంట్లు అధిక రక్తపోటుకు కారణమయ్యే ఫ్రీరాడికల్స్‌ను నియంత్రిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారికి చక్కటి పానీయం ఇది. శరీరంలో కొలెస్ట్రాల్ పెరగనీయదు. ❑

# కృష్ణ ప్రేమ

లోక కల్యాణార్థం శ్రీ మహా విష్ణువు కృష్ణుడి రూపంలో శ్రావణమాసం, అష్టమి, రోహిణి నక్షత్రంలో జన్మిం చాడు. ఈ రోజున శ్రీ కృష్ణుడిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే అష్టైశ్వర్యాలు చేకూర తాయని భక్తుల విశ్వాసం. శ్రీ కృష్ణుని ముగ్ధమనోహా రం తలచినంతనే దివ్యానుభూతి ని కల్గించే ఆయన తలపై నెమలి పింఛం, చేతిలో వేణువు, మేడలో చెంగల్వ పూదండ, కళ్లకు గజ్జలు ధరించిన చిన్న కృష్ణుని ప్రతి చర్య ఆనందదాయకం. అయిన స్మరణం సంతో షాన్ని కలిగిస్తోంది. ఆయన కీర్తన అమృతాన్ని కరిపి స్తుంది. చిన్న కృష్ణుని చిలికి చేష్టని చిలికి చేష్టలు విన్నా, చదివినా అనందభాష్పాలతో తనువు, మనసు పులకిస్తుంది. ఆయనకు పాలు, పెరుగు, వెన్న, పాయసం, అటుకులంటే ఏంతో ఇష్టం . చిన్ని కృష్ణుని లీలలు అన్ని, ఇన్నీ కావు. నోటి నిండా వెన్నతో ముగ్ధమనోహారంగా ముద్దులొలికే ఆ చిన్న కృష్ణుని లీలులు అన్ని, ఇన్నీ కావు. నోటి నిండా వెన్నతో ముగ్ధ మనోహారంగా ముద్దులొలికే ఆ చిన్న కృష్ణుణ్ణి చూస్తే కోపమంతా మరచి తన్మయత్వంతో అప్యాయంగా అక్కున చేర్చుకుంటారు. యశోదను తన తుంటరి అల్లరి చిలిపి పనులతో తిప్పించి మెప్పించినా, గోపికలను ముప్పుతిప్పలు పెట్టినా అది ఆయనకే చెల్లింది. కృష్ణుడి చెలిపి చేష్టలకు హద్దు ఉండేది కాదు. ఆవు దూడల తోకలు పట్టుకుని చెలగాటమాడేవాడు. గోపికల ఇళ్లలో దాచుకున్న పాలు, పెరుగు, వెన్న తిన్నంత తిని మిగిలింది స్నేహితులకు పంచి పెట్టేవాడు. ఆడపిల్లల చీరలెత్తుకెళ్లి చెట్ల కొమ్మల్లో దాచేవాడు. ఇలా అల్లరే అల్లరి చేసేవాడు. అయినా అందరి మనసులను దోచుకున్నాడు. ఆయన ముగ్ధ మోహన రూపం అందర్నీ ఆకట్టుకునేది. ఆయన లీలలు, అల్లరి తెలిసిన ప్రతి కన్నెపిల్ల కృష్ణుడినే మొగుడు కావాలని కోరుకునేది. ఆయన మురళి మాధ్యు ర్యంలో తరించి పులకించి పోయేవారు. ఇందుగలడందు లేదని సందేహం లేక సర్వాంత ర్యామి అయిన చిన్న కృష్ణుని లీలలను తెలుసుకోవటం మానవ మాత్రులకు అసాధ్యం. ఆ ముద్ర మనోహర రూపాన్ని తనివితీరా దర్శిద్దాం!పూజిద్దాం !! ❑

ఆధ్యాత్మికం

# సవాళ్లను స్వాగతించండి..

**ఈ తరం అమ్మాయిలు ర్యాంకులు సాధించడంలో, ఉద్యోగాలను అందుకోవడంలో ముందుంటున్నారు. కానీ పదోన్నతులనూ, నాయకత్వ బాధ్యతలనూ తీసుకోవడంలో మాత్రం వెనకే ఉంటున్నారు. అలా కాకుండా ఉండాలంటే.. సవాళ్లను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉండాలి.**

**స్పష్టత అవసరం...** ఆలోచనల్లో స్పష్టత ఉంటే.. సగం సమస్యలు తీరినట్లే. కానీ అమ్మాయిలకు ఇల్లు, కుటుంబం, సమాజం.. ఇలా ఎన్నో విషయాలు ముందర కాళ్లకు బంధం వేస్తాయి. ముందు మీ పరిస్థితుల్ని అంచనా వేసుకోండి. ఉద్యోగం అవసరాన్నీ, మీ ప్యాషన్‌ని కూడా పరిగణనలోకి తీసుకోండి. తరవాతే ఉద్యోగ బాధ్యతల్నీ, ఇతర విషయాలనూ ఎంత వరకూ సమన్వయం చేసుకోగలరో అర్థమవుతుంది. ప్రతి పనికీ ప్లాన్ 'బి' ఉంటే దూసుకెళ్లొచ్చు.

**గ్లాస్ సీలింగ్ దాటేయండి...** కెరియర్‌ని ఎంచుకునేటప్పుడే లక్ష్యాన్ని పెట్టుకోవాలి. అది కచ్చితంగా, వాస్తవికంగా ఉండాలి. మీరు వేసే ప్రతి అడుగూ మీకు అనుకూలంగా ఉండక పోవచ్చు. ఇంటా, బయటా, ఉద్యోగంలోనూ మహిళ అనే వివక్ష ఎదురవుతూనే ఉంటుంది. ఇలాంటప్పుడు ఆత్మస్థైర్యం, చొరవ, పోరాట పటిమ, కష్టపడేతత్వం ఉంటే గుర్తింపు అదే వస్తుంది. పదోన్నతులూ వెంటపడతాయి. గ్లాస్ సీలింగ్‌ని బద్దలుకొట్టి ఉన్నతస్థానాలు అధిరోహించిన మహిళలు ఎందరో.. వారి జీవితాల్ని ఆ కథల్నీ తరచి చూడండి. స్ఫూర్తి రగులుతుంది.

**అంగీకరించండి...** కాలంతో పాటు మన చుట్టూ మార్పులు జరిగిపోతూ ఉంటాయి. వాటిని గమనించుకోవాలి. అంగీకరించాలి. అలా కాకుండా ఒకే కోణం లో ఆలోచిస్తూ.. పరిస్థితులు మనకు తగ్గట్లు లేవని బాధపడటం ఎందుకు? పదే పదే పరాజయం పలకరించినా.. మీ నాయకత్వ లక్షణాలను పక్కన పెట్టేయకండి. అదే మిమ్మల్ని ఉన్నతంగా నిలబెడుతుంది. ❑






# ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్ మ్యాచ్‌కు బుమ్రా డౌటే!

**న్యూఢిల్లీ:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ తొలిరెండు టెస్టుల్లో విజయం సాధించిన భారత్ మూడో టెస్టువైపు దృష్టిపెట్టింది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌చేరడం దాదాపుగా ఖాయమయింది. మిగిలిన రెండు టెస్టుల్లో ఒక్కటి గెలిచినా ఎలాంటి తేడాలేకుండా డబ్ల్యుటిసి ఫైనల్‌కు వెళుతుంది. చివరి రెండుటెస్టులు డ్రాగా ముగించినా ఫైనల్‌కు చేరుతుంది. జూన్ ఏడో తేదీ ఓవల్‌వేదికగా డబ్ల్యుటిసి ఫైనల్‌ప్రారంభం అవుతుంది. కీలకమైన ఈపోరులోనూ స్టార్‌పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా బరిలోకి వచ్చే ఛాన్స్‌లేదు. ఐపిఎల్‌నాటికి బుమ్రా ఫిట్‌నెస్ సాధిస్తాడని భావించగా సాధ్యంకాదనిపిస్తోంది. ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌వరకూ బుమ్రా కోలుకోవడం కష్టమే. ఇది టీమిండియాతోపాటు ముంబయి ఇండియన్స్‌కు కచ్చితంగా బ్యాడ్‌న్యూస్ అనే చెప్పాలి. గాయం కారణంగా బుమ్రా 2022 సెప్టెంబరునుంచి భారత జట్టుకు దూరం అయ్యాడు. ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌లో ఆడినప్పటికీ గత ఏడాదిజరిగిన టి20 ప్రపంచకప్‌నాటికి ఫిట్‌నెస్ సాధించలేకపోయాడు. భారతప్రధాన బౌలింగ్‌ఆప్షన్ అయిన బుమ్రా డబ్ల్యుటిసి ఫైనల్‌కు దూరం కావడం ఆందోళన కలిగించే అంశమే. బుమ్రాను నేషనల్‌క్రికెట్ అకాడమీ జాగ్రత్తగా పర్యవేక్షిస్తోంది. ఆతడి విషయంలో తొందర వద్దని భావిస్తోంది. వెస్టిండీస్‌ర్యటన లేదా ఆసియాకప్‌నాటికి ఆతడు జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. ఏడాదిచివరిలోజరిగే వన్డేవరల్డ్‌కప్‌నాటికి బుమ్రా ఫిట్‌నెస్‌సాధించాలని టీమ్‌మేనేజ్‌మెంట్‌కోరుతోంది.

# ఐసిసి టీమ్‌ప్రభావిత క్రికెటర్లలో రిచాఘోష్



**దుబాయి:** ఐసిసి మహిళా టి20 ప్రపంచకప్ 2023 ఈవెంట్‌కు సంబంధించి అంతర్జాతీయ యక్రికెట్ మండలి మోస్ట్ వాల్యూబుల్‌టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్‌ను ప్రకటించింది. ఈ జట్టులో భారత్‌నుంచి ఒకే ఒక్క బ్యాటర్‌కు చోటుదక్కింది. అండర్19 ప్రపంచకప్ గెలిచిన జట్టులోసభ్యురాలైన వికెట్‌కీపర్ రిచాఘోష్ ఐసిసి జట్టులో స్థానం సంపాదించింది. ఈమెగా టోర్నాలో రిచా 130కిపైగా స్ట్రైక్‌రేటుతో 136 పరుగులుచేసింది.
పాకిస్థాన్‌పై 31నాటౌట్, వెస్టిండీస్‌పై 44 నాటౌట్, ఇంగ్లండ్‌పై 47 నాటౌట్ సూపర్‌ఇన్నింగ్స్‌తో చెలరేగింది. ఐదు క్యాచ్‌లు, రెండు స్టంపింగ్స్‌లోరిచాఘోష్ భాగస్వామిగా నిలిచింది. మోస్టు వాల్యూబుల్ టీమ్ ఆఫ్‌ది టోర్నమెంట్ జట్టుకు ఇంగ్లండ్‌క్రికెటర్ నాట్‌సీవర్‌బ్రంట్ కెప్టెన్‌గా ఎన్నికయింది.
ఇక జట్టులో అత్యధికంగా విజేత ఆస్ట్రేలియాకు చెందిన నలుగురు ప్లేయర్లు స్థానం సంపాదించారు. బ్యాటింగ్ ఆర్డర్‌ప్రకారం తజ్మీన్ బిట్స్ సౌతాఫ్రికా 186 పరుగులు, ఆస్ట్రేలియా వికెట్‌కీపర్ ఆలిసా హేలీ 189 పరుగులు, దక్షిణాఫ్రికా లారా వాల్వర్ట్ 230 పరుగులు, నాట్‌సీవర్‌బ్రంట్ ఇంగ్లండ్‌కెప్టెన్ 216, ఆష్లే గర్డ్‌నర్ ఆసీస్‌జట్టునుంచి 110పరుగులతోను, ఇండియా నుంచి రిచాఘోష్ 136 పరుగులతోను ఎంపికయ్యారు.
ఇక ఇంగ్లండ్‌జట్టులో సోఫి ఎక్లిస్టోన్ 11 వికెట్లు, కరిష్మ రామ్‌హరక్ వెస్టిండీస్‌నుంచి ఐదు వికెట్లు, షబ్నిమ్ ఇస్మాయిల్ దక్షిణాఫ్రికా జట్టునుంచి ఎనిమిది వికెట్లు ఆస్ట్రేలియాజట్టులోని డార్సీబ్రౌన్ ఏడు వికెట్లు, అదేజట్టులో మేగన్‌షట్ పది వికెట్లు, ఐర్లాండ్‌జట్టులోని ఓర్లా ప్రెండర్‌గాస్ట్ 109పరుగులు తీయడంతో వారిని ఐసిసి జట్టులోకి ఎంపికచేసారు. ఇక భారత మహిళాక్రికెట్‌కు తొలి ఐసిసి ట్రోఫీ అందించిన అండర్19 కెప్టెన్ ఓపెనర్ షఫాలీ వర్మ సీనియర్‌టీమ్ వరల్డ్‌కప్‌లో ఆకట్టుకోలేకపోయింది. స్మృతి మంధాన, హర్మన్‌ప్రీత్‌కౌర్‌లు సైతం అంచనాలమేర రాణించలేకపోయారు. ఇక ఈ ఈ వెంట్‌లో హర్మన్‌సేన సెమీస్‌లో ఆసీస్‌చేతిలో ఓడి ఇంటిబాట పట్టిన సంగతి తెలిసిందే.

## సెంచరీతో కివీస్‌ను ఆదుకున్న కేన్‌విలియమ్సన్



**వెల్లింగ్టన్:** ఇంగ్లండ్‌తోజరుగుతున్నరెండోటెస్టులో న్యూజిలాండ్ స్టార్‌క్రికెటర్ కేన్ విలియమ్సన్ సెంచరీ సాధించాడు. ఫాలో ఆన్ ఆడుతూ కివీస్ పీకల్లోతు కష్టాల్లో ఉన్న సమయంలో విలియమ్సన్ అసాధారణ ప్రతిభనుచూపించాడు. 282 బంతుల్లో 132 పరుగులు చేసాడు. ఓపెనర్లు టామ్ లాథమ్ 83, కాన్వే 61 పరుగులతో తొలివికెట్‌కు 149 పరుగులుజోడించారు. కానీ 167 పరుగులకే కివీస్‌మూడు వికెట్లునష్టపోయి కష్టాల్లోపడింది. హెన్రీ నికొలస్‌తోకలిసి నాలుగో వికెట్‌కు 55 పరుగులజోడించిన కేన్ డారెల్‌మిచెల్‌తో 54 పరుగులుచేసి ఐదోవికెట్టుకు 75 పరుగులు తెచ్చాడు. ఆ తర్వాత టామ్ బ్లండెల్ 90పరుగులుచేసి ఆరో వికెట్‌కు 158 పరుగులు జోడించాక ఇంగ్లండ్ యువసంచలన హ్యారీబ్రూక్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. బ్రూక్‌కు ఇదే తొలివికెట్‌కావడం విశేషం. దీనితోన్యూజిలాండ్ రెండో ఇన్నింగ్స్‌లో 483 పరుగులరచేసింది. 2021 ఆరంభంనుంచి కేన్‌విలియమ్సన్‌కు టెస్టుల్లో ఇది రెండో శతకం కావడం విశేషం. గతఏడాది చివరిలో కేన్‌పాకిస్థాన్‌పై డబుల్‌సెంచరీ నమోదుచేసాడు. తొలి ఇన్నింగ్స్‌లో 226 పరుగుల ఆధిక్యంతో ఉన్న ఇంగ్లండ్ నాలుగోరోజు ఆటముగిసే సమయానికి ఒక వికెట్‌నష్టానికి 48 పరుగులుచేసింది. చివరిరోజు ఇంగ్లీష్‌జట్టు విజయానికి 210 పరుగులు అవసరం కాగా కివీస్ విజయానికి తొమ్మిది వికెట్లదూరంలో ఉంది.

## చాహల్ ధనశ్రీ బంధంపై మళ్లీ పుకార్ల షికారు



**న్యూఢిల్లీ:** టీమిండియా స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ సతీమణి యూట్యూబర్ ధనశ్రీవర్మకు సోషల్‌మీడియాలో ఉన్న క్రేజ్‌గురించి ప్రత్యేకించి చెప్పనక్కర్లేదు. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత వృత్తిగత అప్‌డేట్లను అభిమానులతో పంచుకుంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ధనశ్రీకి 50 లక్షల ఫాలోవర్లు ఉన్నారు. దీనితో ఆమె పోస్టులకు లక్షల్లో లైకులు రావడంసహా ఇదే స్థాయిలో కొన్నిసార్లుట్రోలింగ్ బారిన పడుతున్నది. గతంలో టీమిండియా స్టార్ ఎస్కేవై దేవిషాశెట్టి దంపతులతోపాటు మరోక్రికెటర్ శ్రేయస్ అయ్యర్‌తో ఆమెదిగిన ఫోటోలు పలు అనుమానాలను పెంచింది. అప్పటికే తన ఇన్‌స్టా ఖాతాలో దనశ్రీ భర్త ఇంటిపేరును తొలగించడం ఆపై ఇలా ఇతరక్రికెటర్‌తోకలిసి కనిపించడంతో విడాకుల వార్తలు వినిపించాయి. తాజాగా టీమిండియా క్రికెటర్ శార్దూల్‌ఠాకూర్ సంగీత్‌లోపాల్గొన్న ధనశ్రీ షేర్‌చేసిన ఫోటోలు మరోసారి నెట్టింట చర్చకు దారితీసాయి. పెళ్లికొడుకు శార్దూల్‌తోకలిసి టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ రితికా సజ్దే దంపతులు ధనశ్రీ, శ్రేయస్ అయ్యర్‌తోఫోటోలు దిగారు. వీటిని ఇన్‌స్టాలో పంచుకున్న ధనశ్రీ ఫైవ్ ఎక్స్‌పవర్‌టు ఫైర్ ఎమోజీని జతచేసింది. ఛాహల్‌కూడా వస్తే బాగండేది అంటూ నెటిజన్లు ధనశ్రీ వ్యవహారశైలిపై సందేహాలు వెల్లువెత్తిస్తూ పోస్టులు పెంచారు.

## భారీ కసరత్తులతో మూడోటెస్టుకు ఆసీస్ జట్టు సిద్ధం



**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో వరుస పరాజయాలతోచతికిలపడిన ఆసీస్ మరో కీలకపోరుకు సిద్ధం అవుతోంది. ఇండోర్ వేదికగా బుధవారంనుంచి ప్రారంభం అవుతున్న మూడో టెస్టులు భారత్‌తో తలపడనుంది. ఇప్పటికే ఇండోర్‌చేరి ప్రాక్టీస్ మొదలుపెట్టిన ఆసీస్ విజయమే లక్ష్యంగా సిద్ధం అవుతోంది. వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ పాయింట్స్ టేబుల్‌తోపాటు టెస్ట్‌ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం పదిలంగా ఉండాలంటే ఆసీస్ ఈమ్యాచ్ గెలిచి తీరాలి. ఈ క్రమంలో ఆసీస్ తన బలహీనతలపై ఫోకస్‌పెట్టింది. సోమవారం రోలర్లు,రేకు డబ్బాసాయంతో వినూత్నంగా ఫీల్డింగ్‌ప్రాక్టీస్‌చేసింది. క్యాచ్‌డ్రాప్స్‌లో తొలిరెండు మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన ఆసీస్ ఆబలహీనతలు అధిగమించే కసరత్తులుచేస్తోంది. ఇప్పటివే డేవిడ్ వార్నర్, జోష్ హేజిల్‌వుడ్, కెప్టెన్ పాట్‌కమిన్స్ జట్టుకు దూరం కాగా మిచెల్‌స్టార్క్, కామెరూన్‌గ్రీన్‌లు గాయాలనుంచి కోలుకుని జట్టులోకి వచ్చారు. ఇక ఆసీస్ తుది జట్టులో ఉస్మాన్ ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, కామెరూన్‌గ్రీన్, పీటర్‌హ్యాండ్‌స్కోంబ్, అలెక్స్ క్యారీ, మిచెల్‌స్టార్క్, నాథన్ లయన్, టాడ్‌మర్ఫీ మాత్యూ కుహ్నెమన్/లాన్స్ మొర్రీస్‌లుంటారని అంచనా.

## పిఎస్‌ఎల్‌లో బాబర్‌ను వణికించిన షాహీన్‌ఆఫ్రిది



**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లోపాక్‌ప్రధానపేసర్ షాహీన్ ఆఫ్రిది అదరగొట్టేప్రదర్శన చేసాడు. లాహోర్ ఖాలండర్స్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న షాహీన్ పెషావర్ జాల్మీతో జరిగిన మ్యాచ్‌లో ఐదు వికెట్లుతో చెలరేగాడు. దీనితో లాహోర్‌జట్టు 40 పరుగుల తేడాతో బాబర్‌ఆజమ్ టీమ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన లాహోర్‌జట్టు ఫకర్‌జమాన్ 45 బంతుల్లో 96 పరుగులుచేసాడు. అబ్దుల్లా షఫీక్ 41 బంతుల్లో 75, సామ్ బిల్లింగ్స్ 23 బంతుల్లో 47 నాటౌట్‌గా రాణించారు. 20 ఓవర్లలో మూడువికెట్లనష్టానికి 241 పరుగులుచేసింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పెషావర్‌ను షాహీన్ ఆఫ్రిదీ ఆరంభంలోనే వణికించాడు. షాహీన్ సంధించిన ఇన్నిగింగ్స్ తొలి బంతికి మహ్మద్ హ్యారీస్ బ్యాట్ విరిగి రెండు ముక్కలైంది. చరెండోబంతికే హ్యారిస్ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. స్టంప్స్ ఎగిరిపడ్డాయి. తన తర్వాత ఓవర్‌లో పెషావర్ కెప్టెన్ బాబర్ ఆజమ్‌ను సైతం షాహీన్ బౌల్డ్‌చేసాడు. దీనితో ప్రపంచంలోనే అత్యుత్తమ బ్యాటర్లలో ఒకడైన బాబర్‌పై ఆధిపత్యం చెలాయించాడు. బౌలర్‌గా షాహీన్ ముగ్గురు బ్యాటర్లను బౌల్డ్‌చేసాడు. 28పరుగులకే వికెట్లు కోల్పోయినా మిడిలార్డర్‌బ్యాటర్లు సాయిామ్ ఆయూబ్ 34 బంతుల్లో 51, టామ్ కోహ్లెర్ క్యాడ్‌మోర్ 23 బంతుల్లో 55 పరుగులతోరాణించారు. దీనితో పెషావర్‌జట్టు 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లనష్టానికి 200 పరుగులుచేసింది. విజయానికి 41 పరుగులదూరంలోనిలిచింది. మోకాలి సర్జరీతో దూరంగా ఉన్న షాహీన్ టి20 ప్రపంచకప్ ఆడటంకోసం నేరుగా ఇంగ్లండ్‌నుంచి ఆస్ట్రేలియా బయలుదేరి వెళ్లాడు. టి20 ఫైనల్‌లో బౌలింగ్‌చేసునండగా గాయం తిరగదోడింది. బౌలింగ్‌నుంచి తప్పుకున్నాడు. తర్వాత రెండునెలలపాటు ఆటకు దూరం అయిన షాహీన్ పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో సత్తా చాటిచెప్పాడు.

# అందరి కంటే అంబానీకే ఎక్కువ నష్టం !

**ముంబై, ఫిబ్రవరి 27:** కొత్త యేడాది ప్రారంభమైనప్పటి నుంచి దేశీయ పారిశ్రామికవేత్తలు తమ సంపదను భారీగా కోల్పోతూనే ఉన్నారు. జనవరి చివరిలో గౌతమ్ అదానీ సామ్రాజ్యంపై సంచలన నివేదిక రావడంతో కుప్పకూలడం ప్రారంభమైంది. దీంతో గౌతమ్ అదానీ వేల కోట్ల సంపదను కోల్పోయారు. ఆసియా నుంచి కుబేరుల జాబితాలో అగ్రస్థానంలో నిలిచిన అదానీ సంపద ఆవిరి కాగా, ఆయన తర్వాత అత్యధికంగా నికర ఆస్తుల విలువ క్షీణించిన రెండవభారతీయుడిగా ముఖేష్ అంబానీ నిలిచారు. ప్రపంచంలోని ధనవంతులందరితో పోలిస్తే 2003లో అదానీ-అంబానీలు అత్యధిక సంపదను కోల్పోయారు. అయితే ఈ జాబితాలో మూడో భారతీయుడి పేరు కూడాచేరింది. దేశీయ రిటైల్ చైన్ దిగ్గజం డీ-మార్ట్ వ్యవస్థాపకుడు రాధాకిషన్ దమానీ కూడా భారీగా నష్టాన్ని చవిచూశారు. ప్రముఖ స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్‌గా ఉన్న రాధాకిషన్ దమానీ నికర విలువ కూడా ఈ యేడాది ఇప్పటివరకు రూ.22,143 కోట్లను కోల్పోయారు. ఈ కారణంగా ఆయన టాప్ వెల్త్ లూజర్ల జాబితాలో నిలిచారు. దీంతో 2023లో అత్యధిక సంపదను కోల్పోయిన భారతీయ బిలియనీర్ల జాబితాలో రాధాకిషన్ దమానీ పేరు మూడోస్థానంలో ఉంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్



ఇండెక్స్ ప్రకారం రాధాకిషన్ దమానీ భారీ మొత్తాన్ని కోల్పోయిన తర్వాత 16.7 బిలియన్ డాలర్ల సంపదను కలిగి ఉన్నారు. దీంతో కుబేరుల జాబితాలో ఆయన 97వ స్థానంలో నిలిచారు. కొత్త యేడాది దమానీ తన నికర విలువలో దాదాపు 14శాతాన్ని కోల్పోయారు. ముంబై, బెస్ట్ బిలియనీర్ రాధాకిషన్ దమానీకి దేశవ్యాప్తంగా మొత్తం 238 ప్రదేశాల్లో డీమార్ట్ చైన్ కింద రిటైల్ స్టోర్లను కలిగి ఉన్నారు. 2023లో రిలయన్స్ చైర్మన్, ఆసియాలో అత్యంత సంపన్నుడైన ముఖేష్ అంబానీ సంపద నష్టంలో రెండవ స్థానంలో ఉన్నారు. రెండు నెలల్లోపే 5.38 బిలియన్ డాలర్లు నష్టం వాటిల్లింది. బ్లూమ్‌బెర్గ్ ప్రకారం అంబానీ 81.7 బిలియన్ డాలర్ల నికర సంపదతో టాప్-10 బిలియనీర్ల జాబితాలో 10వ స్థానంలో కొనసాగుతున్నారు.

# వంట నూనె ధరలు పైపైకి


**ముంబై, ఫిబ్రవరి 27:** సామాన్యులకు బిగ్ షాక్ తగిలింది. మరోసారి వంటనూనె ధరలు పెరిగాయి. ఉక్రెయిన్-రష్యా మధ్య యుద్ధం సమయంలో వంటనూనె ధరలు చుక్కలు చూపించగా, ఇటీవలే కాస్త శాంతించాయి. దీంతో సామాన్యులు కాస్త ఊరిపి పీల్చుకునేలోపే మరోసారి ధరల పెరుగుదల వారిని ఇబ్బందుల్లోకి నెట్టేస్తుంది.



వేరుశెనగ నూనె ధర నెల వ్యవధిలోనే లీటరుకు రూ.15 నుంచి రూ.20 వరకు పెరిగింది. పామాయిల్ లీటరుకు రూ.3 నుంచి రూ.5 వరకు పెరిగింది. విదేశాల్లో వేరుశేనగకు డిమాండ్ పెరగడమే ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. మరోవైపు సన్‌ఫ్లవర్ ఆయిల్ లీటరు రూ.135 చేరువలో ఉంది. దేశీయంగా నూనె గింజల పంటల ఉత్పత్తి తగ్గడం, విదేశాల్లో వేరుశెనగ నూనెకు అధిక డిమాండ్ పెరగడం వంటి కారణాల వల్ల ధరలు పెరుగుతున్నాయని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా ఈ యేడాది 104 లక్షల టన్నుల వేరుశెనగ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకోగా, 100 లక్షల టన్నులే వస్తుందని ఈ నెల 14న విడుదలైన రెండో ముందస్తు అంచనాల్లో వెల్లడైంది. దేశంలో 9 రకాల నూనెగింజల పంటలు కలిపి 423 లక్షల టన్నులను లక్ష్యంగా నిర్ణయించగా, రెండో ముందస్తుగా అంచనాల ప్రకారం 400 లక్షల టన్నుల మేర వస్తుందని గుర్తించారు. దేశంలో వేరుశెనగ సాగు, ఉత్పత్తిలో గుజరాత్ అగ్రస్థానంలో నిలుస్తుంది. మొత్తం ఉత్పత్తిలో 45శాతం పంట ఆ రాష్ట్రంలోనే పండిస్తున్నారు. తర్వాత రాజస్థాన్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉన్నాయి. గుజారాత్‌లోని గోండల్ ప్రాంతంలో వందకుపైగా నూనెతయారీ పరిశ్రమలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ఆయిల్‌ఫెడ్ కూడా అక్కడి నుంచే నూనెను దిగుమతి చేసుకుని విజయ బ్రాండ్ పేరుతో విక్రయిస్తోంది. అయితే ఈ యేడాది గుజరాత్‌లో వేరుశెనగ పంట ఉత్పత్తి తగ్గినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో క్వింటాల్‌కు రూ.7,400 నుంచి రూ.8,400లుగా ధర పలుకుతోంది. పొద్దుతిరుగుడు నూనె లీటరు ధర రూ.135 వద్ద ఉంది. దిగుమతులు తగ్గిపోవడం, ఎగుమతులపై ఇండోనేషియా ఆంక్షలు విధించడం కారణంగా దేశీయంగా వంట నూనెల ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

# డాక్టర్ రెడ్డీస్ చేతికి 'మేనే' ఫార్మా

**హైదరాబాద్, ఫిబ్రవరి 27:** దేశీయ ఫార్మా దిగ్గజం డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్ ఆస్ట్రేలియాకు చెందిన 'మేనే' ఫార్మా గ్రూప్ అమెరికా జెనరిక్ ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోను కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా కంపెనీ 15 మిలియన్ డాలర్ల ఆకస్మిక చెల్లింపులు, 90 మిలియన్ డాలర్ల మేర నగదు చెల్లింపులు చేయనుంది. మేనే ఫార్మా అమెరికా జెనరిక్స్ ప్రిస్క్రిప్షన్ ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియోలో సుమారు 85 జెనరిక్ ఉత్పత్తులు ఉన్నాయి. ఇందులో 45 వాణిజ్య ఉత్పత్తులు కాగా, మిగిలిన 40 ఆమోదించబడిన నాన్-మార్కెటెడ్ ఉత్పత్తులు. కంపెనీ ఉత్పత్తులలో మహిళల ఆరోగ్యంపై దృష్టిసారించే ఔషధాలు ఉన్నాయి. ఇప్పటికే ఆమోదం పొందిందని ఈ ఉత్పత్తుల్లో హార్మోనల్ వెజినల్ రింగ్, బర్త్ కంట్రోల్ పిల్, కార్డియో ప్రొడక్ట్ వంటి అధిక విలువలు కలిగిన ఉత్పత్తులు ఉన్నాయి. వీటితో పాటు ఫెంటోరా, నటాజియా, ప్రోలెన్సా వంటి కీలక ఔషధాలు కూడా ఉన్నాయి. డాక్టర్ రెడ్డీస్ చేతికి మేనే ఫార్మా దక్కడంతో రోగులకు తక్కువ ధరలకే మందులను అందించడానికి, అంతేకాకుండా అవసరమైన మందులు వేగవంతంగా అందించడానకి సహాయపడుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ రెడ్డీస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎరెజ్ ఇజ్రాయెలీ మాట్లాడుతూ బలమైన బ్యాలెన్స్ షీట్ బేస్ వ్యాపారాన్ని బలోపేతం చేయడానికి, దీర్ఘకాలిక వృద్ధి ప్రాముఖ్యత కలిగిన ఉత్పత్తులను పొందేందుకు వీలు కల్పిస్తుందన్నారు.




# ట్విట్టర్ ఉద్యోగులకు మళ్లీ ఝలక్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 27:** ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ తన సంస్థ ఉద్యోగులకు మరోసారి ఝలక్ ఇచ్చింది. ఇప్పటికే భారీగా ఉద్యోగులను తొలగించిన సంస్థ తాజాగా సుమారు 200 మందికి లేఆఫ్స్ ప్రకటించింది. ఇది ట్విట్టర్ మొత్తం వర్క్‌ఫోర్స్‌లో 10శాతం. ఈ సారి ప్రొడక్ట్ మేనేజర్లు, డేటా సైంటిస్టులు, మెషీన్ లెర్నింగ్‌పై పనిచేసే ఇంజినీర్లను ఉద్యోగాల నుంచి తొలగించినట్లు తెలుస్తోంది. ఉద్యోగం నుంచి తమను తొలగించినట్లు ఇ-మెయిల్స్ వచ్చాయని కొందరు తెలి పారు. ఇంటర్నల్ సిస్టమ్‌లోని లాగిన్ కాలేక పోయామని, దీంతో తమను తొలగించారనే విషయాన్ని అర్థం చేసుకున్నామని మరికొందరు ఉద్యోగులు తెలిపారు.



తాజా లేఆఫ్స్ లో కొన్ని డజన్ల మందిని తొలగించినట్లు తెలుస్తోంది. ఈ లేఆఫ్స్‌పై స్పందించాలన్న బ్లూంబర్గ్ కామెంట్‌కు ట్విట్టర్ స్పందించలేదు. తాజా లేఆఫ్‌లో కంపెనీ ఎగ్జిక్యూటివ్ హోదాలో పని చేస్తున్న ఎస్తర్ క్రాఫోర్డ్ కూడా ఉన్నారు. ఆయన సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ బ్లూటిక్ ఇన్‌ఛార్జ్‌గా వ్యవహరిస్తున్నారు. మరోవైపు ట్విట్టర్ యాజమాన్యం తీసుకుంటున్న చర్యలతో ఆ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారు. కాగా గతేడాది టెస్లా అధినేత ఎలాన్‌మస్క్ ట్విట్టర్‌ను టేకోవర్ చేసిన వెంటనే ఉన్నతాధికారులపై వేటు వేసి పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించిన విషయం విదితమే.

## ఐపిఒకు టాటా మహీంద్రా కంపెనీలు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లో ఐపిఒల సందడి కనిపించి చాలా కాలం గడిచింది. 2023 ప్రారంభం నుంచి ఆర్థిక వ్యవస్థలోని ప్రతికూల పరిస్థితుల వల్ల స్టాక్ మార్కెట్లు తీవ్రంగా ప్రభావితం అవుతున్నాయి. ఈ క్రమంలో చాలా కంపెనీలు తమ ఐపిఒలను తాత్కాలికంగా వాయిదా వేసుకుంటున్నాయి. తాజాగా జాయలూక్కాస్, ఫ్యాబ్ ఇండియా తమ ఐపిఒలను రద్దు చేసుకున్నాయి. ఇలాంటి మార్కెట్ ప్రతికూలతల్లోనూ ఆటో కాంపోనెంట్ మేకర్ తన ఐపిఒతో మార్కెట్‌లోకి అడుగుపెడుతోంది. మార్చి 1న ఈ ఐపిఒ ఇన్వెస్టర్ల సబ్‌స్క్రిప్షన్ కోసం అందుబాటులోకి రానుంది. మార్చి 3 వరకు తెరచి ఉండనుంది. అయితే యాంకర్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ ఫిబ్రవరి 28న తెరవబడుతుంది. దీని కోసం కంపెనీ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.560-590గా నిర్ణయించింది. స్టాక్ మార్కెట్ నిపుణుల ప్రకారం గ్రే మార్కెట్లో ఐపిఒ ధర రూ.60 ప్రీమియంతో అందుబాటులో ఉంది.



అంటే ఇష్యూ ధరకు ఇది అదనపు లాభంగా చెప్పుకోవాలి. ఎవరైనా ఇన్వెస్టర్లు కంపెనీలో షేర్లను కొనుగోలు చేయాలంటే కనీసం 25 షేర్లు ఉంటే లాట్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కంపెనీ షేర్లు మార్చి 14న స్టాక్ ఎక్ఛేంజీల్లో లిస్ట్ చేయవచ్చని తెలుస్తోంది. డివిజి టార్క్‌ట్రాన్స్‌ఫర్ సిస్టమ్స్‌లో ఒమన్ ఇండియాకు 21.71 శాతం వాటా ఉండగా, ఎన్ఆర్‌జెఎన్‌కి 8.71 శాతం వాటా ఉంది.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు రోజంతా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. దీనికి మెటల్, ఐటి, ఆటో రంగాల షేర్లలో అమ్మకాలు తోడై సూచీలు నీరసించాయి. ఐరోపా మార్కెట్లు, యూఎస్ ఫ్యూచర్స్ సానుకూలంగా ఉన్నప్పటికీ మన సూచీలు మాత్రం నష్టాల్లోనే ముగిసాయి. చివరికిసెన్సెక్స్ 175.58 పాయింట్లు క్షీణించి 59,288.35 పాయింట్ల వద్ద నిలిచింది. అదే విధంగా నిఫ్టీ కూడా 73.10 పాయింట్లు క్షీణించి 17,392.70 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐసిఐసిఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎన్‌టిపిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఏసియన్‌పెయింట్స్ వంటిషేర్లు లాభాల్లో ముగిసాయి. టాటాస్టీల్, ఇన్ఫోసిస్,టిసిఎస్, టాటామోటార్స్, ఎంఅండ్ఎం, హెచ్‌సిఎల్, ఎల్అండ్‌టి, భారతీఎయిర్‌టెల్, విప్రో, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.

## ఈక్విటీ మార్కెట్ల నుంచి విదేశీ నిధులు వెనక్కి

**ముంబై, ఫిబ్రవరి 27:** భారత ఈక్విటీ మార్కెట్ నుంచి విదేశీ పెట్టుబడిదారులు క్రమంగా నిధులను వెనక్కి తీసుకెళ్తున్నారు. ఈ నెలలో ఇప్పటి వరకు విదేశీ ఇన్వెస్టర్లు మన మార్కెట్ల నుంచి రూ.2,313 కోట్ల వరకు నిధులను ఉపసంహరించుకున్నారు. అయితే ఈ యేడాది జనవరి నెలలో జరిగిన రూ.28,852 కోట్లతో పోలిస్తే ఈ నెల అమ్మకాలు తగ్గినప్పటికీ, ప్రతికూల పరిస్థితుల ప్రభావం ఇంకా ఉందని మార్కెట్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా అమెరికాలో పెరుగుతున్న కీలక వడ్డీ రేట్ల కారణంగా భారత్‌తో పాటు ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాల నుంచి విదేశీ ఇన్వెస్టర్లు నిధులను వెనక్కి తీసుకెళ్తున్నారని మార్కెట్ నిపుణులు వెల్లడించారు. గత నెలలో జరిగిన విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) అమ్మకాలు గత ఏడు నెలల్లోనే అత్యధికమని ఆయన తెలిపారు. డిపాజిటరీ గణాంకాల ప్రకారం, ఈ నెల 1-24వ తేదీల మధ్య ఎఫ్‌పిఐలు భారత ఈక్విటీల నుంచి రూ.2,313 కోట్లను ఉపసంహరించుకున్నారు. భారత స్టాక్ మార్కెట్లు ప్రీమియం ట్రేడింగ్‌ని కలిగి ఉన్నాయని, ఆ కారణంగానే లాభాల స్వీకరణ అవకాశాన్ని కల్పిస్తున్నాయని కూడా నిపుణులు తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.